ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
2-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 121 పేజీలు: 10+4 వెల: 6.50

**100 మంది మహిళల కిడ్నాప్, ఎగుమతి!**

**గాజాపై అర నిముషంలో 50 బాంబులు**

5లో

## పోలవరం-బనకచర్లతో రాయలసీమ సస్యశ్యామలం

### శరవేగంగా అమరావతి నిర్మాణం

### 2027కు పోలవరం ప్రాజెక్టు పూర్తి

### గృహనిర్మాణ మంత్రి పార్థసారథి



ఆదివారం నెల్లూరులో మీడియాతో మంత్రి పార్థసారథి

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త :** విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్ర పథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆదివారం యాదవ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి నెల్లూరుకు విచ్చేసిన మంత్రి పార్థసారథి పాత్రికేయులతో మాట్లాడారు. అన్నిరకాలుగా విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ సరికొత్త విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని, విజన్ 2047 ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచంలో ఉన్నతస్థానాల్లో నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయన్నారు. విద్యార్థులు, యువత అందరూ 2047 విజన్ లక్ష్యాలను అందుకునేందుకు భాగస్వాములు కావాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7లక్షల కోట్లతో పెట్టుబడులు వచ్చాయని, పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతున్నట్లు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో సుమారు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రధాన లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి చెప్పారు. టెక్నాలజీపరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న సిఎం, ఐటి, సాఫ్ట్‌వేర్ కంటే కూడా మెరుగైన ఫలితాలు అందిస్తున్న క్వాంటమ్‌వ్యాలీ టెక్నాలజీనికూడా దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ అడ్వాన్స్ టెక్నాలజీతో లక్షలాదిగా ఉద్యోగాలు వస్తాయని, ఆధునిక టెక్నాలజీ

>>2

# భారీగా 'ఆరోగ్య' బదిలీలు

### వైద్యులు, పారామెడికల్, ఇతర విభాగాల ఉద్యోగుల బదిలీలపై ఉత్తర్వులు

### 19లోగా ప్రక్రియ పూర్తికి ఆదేశాలు

### ఒకేచోట ఐదేళ్లు పనిచేస్తే బదిలీ ఖాయం

### పరిపాలనా సిబ్బందికి మూడేళ్లు



**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్య శాఖలో వివిధ కేడర్లలో వైద్యులు, పారా మెడికల్, ఇతర విభాగాల ఉద్యోగుల బదిలీలపై ఉత్త ర్వులు వెలువడ్డాయి. బదిలీలు కోరుకునే వారు సంబంధిత పోస్టులో మే25నాటికి రెండేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. ఐదేళ్ళ నుండి పనిచేస్తున్న వైద్యులకు బదిలీ తప్పనిసరి. ఎసిబి, విజిలెన్స్ కేసులు ఉంటే అప్రాధాన్య స్థానాల్లో పోస్టింగ్ ఇస్తారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పరిపాలనా కార్యాలయాల్లో పనిచేసే మినిస్టీరియల్ ఉద్యోగులకూ బదిలీలు జరుగుతాయి. ఒకే చోట మూడేళ్ల నుండి ఐదేళ్ళ లోపు పనిచేస్తున్నట్లయితే వారిని స్థానికంగా ఉన్న మరో ఆఫీసుకు బదిలీ చేస్తారు. ఐదేళ్లు దాటితే పోస్టు స్థాయిని అనుసరించి వేరే ప్రాంతానికి బదిలీ కావచ్చు. బదిలీలు కోరుకునే వారు ఐదుఐచ్ఛికాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. బదిలీ ప్రక్రియ మే 31తో పూర్తి కావాల్సి ఉండగా ఉత్తర్వులు ఆలస్యమయ్యాయి. అందుకనుగుణంగా జూన్ 19 వరకు ఈ ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చింది. ఆ తర్వాతి రోజు నుండి బదిలీలపై నిషేధ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయి. ఆదివారం నుంచి బదిలీ ప్రక్రియను ప్రారంభించారు. ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పలువురు అధికారులుతో కీలక చర్చలు తరువాత బదిలీ మార్గదర్శకాలు జారీ అయ్యాయి, మొదలైన వైద్య సిబ్బంది బదిలీల ప్రక్రియ వైద్య, ఆరోగ్యశాఖలో 15,000 మందికి పైగా వైద్య సిబ్బంది బదిలీ అయ్యే అవకాశం రెండేళ్ల తర్వాత జరుగుతున్న సాధారణ బదిలీలతో సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ నెలకుంది.

జిల్లా స్థాయి అధికారులు తీసుకునే బదిలీ నిర్ణయాలపై శాఖాధిపతులను మంత్రి బాధ్యులుగా చేసారు. వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ సాధారణ బదిలీల ప్రక్రియను ఆదివారం ప్రారంభించింది. బదిలీలవిషయంలో ఈశాఖకు సంబంధించి అనుసరించాల్సిన ప్రత్యేక విధివిధానాల్ని శనివారం(మే 31న) ప్రకటించడంతో ఈ ప్రక్రియ మొదలైంది. నేటినుంచి 20రోజుల్లో బదిలీలను పూర్తి చేయాల్సి ఉంటుంది. లక్షకు పైగా సిబ్బందికలిగిన ఈ మంత్రిత్వశాఖలో15,000 మందికి పైగా రెగ్యులర్ సిబ్బంది బదిలీ అయ్యేఅవకాశముందని ఉన్నతాధికారుల అంచనా. రెండేళ్ల తర్వాత వైద్యారోగ్య శాఖలో సాధారణ బదిలీలు చేపడుతున్నందున అన్నివర్గాల ఉద్యోగుల్లో ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది.

**విస్తృత చర్చల అనంతరం ప్రత్యేక నిబంధనలు**

మే 15న ఆర్థిక శాఖ జారీ చేసిన సాధారణ బదిలీల మార్గదర్శకాలలో ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఆయా మంత్రిత్వ శాఖలు కొన్ని ప్రత్యేక నియమాల్ని రూపొందించుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించి కొన్ని ప్రతిపాదనల్ని ముఖ్యమంత్రి ఆమోదం కోసం ప్రతిపాదించారు. తదనంతరం క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలపై గత నెలాఖరులో చర్చించిన తరువాత నిన్న దాదాపు అర్ధరాత్రి సమయంలో బదిలీ ఉత్తర్వులు విడుదల చేశారు.

>>2



ఆదివారం పిఠాపురంలో రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

## ఎక్కడి నుంచైనా ఇక రేషన్

### దుకాణాల ద్వారా 1.46 కోట్ల కుటుంబాలకు అందజేత

### వృద్ధులకు, దివ్యాంగులకు ఇళ్లవద్దకే పంపిణీ

### రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 1, ప్రభాత వార్త:** ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో 1.46 కోట్ల కుటుంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. లబ్ధిదారులు రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే కాకుండా... తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఇంటింటికీ రేషన్ పేరిట గత ప్రభుత్వం దాదాపు రూ.17 వందల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేస్తే... రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీతో దాదాపు రూ.385 కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పని చేయాలని ఆయన సూచించారు. ఆదివారం ఉదయం పిఠాపురం పట్టణంలోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నూకాలమ్మ గుడి వీధిలో చౌకధరల దుకాణం వద్ద రేషన్ సరకుల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో రేషన్ షాపులను పునః ప్రారంభించడం ఆనందంగా ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా 29,761 రేషన్ షాపులకు గానూ 24,795 షాపులు ఈ రోజు ఉదయం నుంచి సరుకుల పంపిణీని ప్రారంభించాయన్నారు.

**ఆదివారం కూడా సరుకుల పంపిణీ**

ప్రతి నెలా 1 నుంచి 15 తేదీ లోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటుందన్నారు. గతంలో మాదిరి వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదు. వీలున్న సమయంలో రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్లి సరకులు తెచ్చుకోవచ్చన్నారు. దివ్యాంగులకు, 65 ఏళ్ల నిండిన వృద్ధులకి ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15.6 లక్షల మంది ఉన్నట్లు గుర్తించామని, వారికి రేషన్ అందించే బాధ్యత రేషన్ దుకాణదారులపై ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశామని, రేషన్ డెలివరీ అయిన వెంటనే అందులో ఫోటో అప్ లోడ్ చేసేలా డీలర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తూనికలో వ్యత్యాసం ఉన్నా, సరుకులు లేవని తిప్పి పంపినా డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు ఈపోస్, వేయింగ్ మెషీన్ల పని తీరును ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయ మార్గాల్లో సరుకుల పంపిణీ చేయాలన్నారు. సరుకుల పంపిణీ సమాచార కోసం కొత్తగా ఒక యాప్‌ను డిజైన్ చేశామని, ఏరోజు ఎంత రేషన్ పంపిణీ చేశాం?, ఎంతమందికి అందించాం?, వంటి విషయాలు

>>2



డిజిపిగా పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించిన హరీష్‌కుమార్ గుప్తా

## పూర్తిస్థాయి డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టాన్ని అతిక్రమించి విధులను నిర్వహించే దిశలో పోలీసు వ్యవస్థ ఉండదనే విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేసారు. ఒక నేరానికి ఎవ్వరు బాధ్యులైనా వారిని చట్ట ప్రకారం శిక్షించడానికి పోలీసులు వెనుకంజ వేయరన్నారు. పోలీసులను ఎవ్వరుప్రభావితం చేయరన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన చట్ట నిబంధనలు పోలీసు త్రికరణశుద్ధిగా అమలు చేస్తోందన్నారు. మానవ హక్కులకు ఎన్నడు భంగం కలిగించదన్నారు. రాజధాని ప్రాంతంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు దళాధిపతి(డిజిపి)గా హరీష్ కుమార్ గుప్తా పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు అభినందించారు. 1992

>>2



రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందజేస్తున్న మంత్రి దుర్గేష్ తదితరులు


## తెలుగు జాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్

### నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందజేసిన మంత్రి

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త:** భారతీయ చిత్ర పరిశ్రమకు విశిష్ట సేవలు అందించిన మహా నటులు, తెలుగు జాతి స్ఫూర్తి, కీర్తి కీ.శే ఎన్టీఆర్ అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సామాజిక స్పృహతో ఆయన నిర్మించిన అనేక చిత్రాలు ప్రజల్లో జాగృతాన్ని నింపాయన్నారు. శ్రమ విలువ తెలిసినందునే ఆయన నటుడిగా. ప్రజానాయకుడిగా ఎదిగారన్నారు. దేశం అంతా ఎపి వైపు దృష్టి సారించే విధంగా ఆయన సంస్కరణలు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసారన్నారు. విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో గత రాత్రి బాగా పొద్దుపోయే వరకు ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన "పద్మశ్రీ డా.ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ప్రఖ్యాత రచయిత, ఎక్స్‌రే వ్యవస్థాపకుడు కొల్లూరి అధ్యక్షతన జరిగిన సభలో ఈ సందర్భంగా విలక్షణ నటుడు రాజేంద్ర ప్రసాద్‌తో సహా ప్రతిభావంతులైన 35 మంది కళాకారులకు ఎన్టీఆర్ స్మారక పురస్కారాలు ప్రదానం చేశారు. సినిమా రంగంలో ఆల్ రౌండర్‌గా పేరొంది నటకిరీటిగా ప్రేక్షకులచే మన్ననలు పొంది 48 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకున్న రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అవార్డు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా పురస్కారాలు పొందిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీ.శే ఎన్టీఆర్ కేవలం సినిమా రంగానికే పరిమితం అవకుండా ప్రజా జీవితం కోసం పాటుపడ్డ

>>2



## రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులు

### 40 విమానాలను ధ్వసంచేసిన ఉక్రెయిన్

### మాస్కో దాడులను విజయవంతంగా తిప్పికొట్టామన్న జెలెన్‌స్కీ

### నేడు ఇస్తాంబుల్‌లో శాంతిచర్చలు

**మాస్కో, జూన్ 1:** రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్‌దాడినిర్వహించింది. తూర్పు సైబీరియాలో ఆదివారం కేవలం మిలిటరీ బేస్‌పైనే ఫోకస్‌పెట్టి ఈ డ్రోన్‌దాడులుచేసింది. రష్యాలోని ఇర్కుట్స్క్ ప్రాంత గవర్నర్ ఈ దాడులను ధృవీకరించారు. శ్రీద్ని గ్రామంలో ఉన్న మిలిటరీ యూనిట్ లక్ష్యంగా దాడులుచేసిందని సైబీరియాలో ఈ తరహా దాడి మొదటిసారి జరిగిందన్నారు. సెక్యూరిటీసర్వీస్ ఆఫ్ ఉక్రెయిన్ భారీ ఎత్తున స్పెషల్ ఆపరేషన్‌చేపట్టిందని, 40 రష్యా విమానాలను ధ్వంసంచేసినట్లు ప్రకటించింది. రష్యా భూభాగంలోకి చొచ్చుకువెళ్లి మరీదాడులు చేసామని, ఏకకాలంలో ఎస్‌బియు రష్యా మిలిటరీ ఎయిర్ ఫీల్డ్‌లన్నింటిపైనా దాడులుచేసినట్లుతెలిపింది. వాటిలో

>>2

## జెన్‌కోకు రూ.1973 కోట్లు నష్టం!

### సీలేరు పిఎస్‌పికి అటవీ అనుమతుల జాప్యం ఫలితం

### విద్యుత్ ఉత్పత్తికి నష్టం, ఐడిసి భారం

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి జెన్‌కోకు రూ.1973 కోట్లు నష్టం వచ్చినట్లు సంబంధిత శాఖా వర్గాల కీలక సమాచారం. ఎగువ సీలేరు పంప్ స్టోరేజి ప్రాజెక్ట్ (పిఎస్‌పి) పనులకు అటవీశాఖ అనుమతులు ఇబ్బందిగా మారుతున్నందున ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. దీంతో ప్రాజెక్ట్ పనుల్లో జాప్యం చేసుకోనుంది. ఫలితంగా నిర్మాణ సమయంలో వడ్డీ (ఇంట్రస్ట్ డ్యూరింగ్ కన్‌స్ట్రక్షన్-ఐడీసి), విద్యుత్ ఉత్పత్తి నష్టంకలిపి ఏడాదికి సుమారు రూ.1619 కోట్ల చొప్పున, ఇప్పటికే జాప్యం జరిగిన 15 నెలలకు రూ.1,973.75 కోట్లను జెన్‌కో నష్టపోవాల్సి వస్తుందని అధికారుల అంచనా. ఇంకా ఆలస్యమయ్యే కొద్దీ నష్టం పెరుగనుంది. రూ.12,264 కోట్లతో సీలేరులో 1350 మెగావాట్ల పిఎస్‌పి ప్రాజెక్ట్ ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం నిర్ణయించింది. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి...నిరుడు ఫిబ్రవరిలో గుత్తేదారు సంస్థకు లెటర్ ఆఫ్ అవార్డ్(ఎల్‌వోఏ) ఇచ్చారు.

అప్పటి నుంచి 60 నెలల్లో ప్రాజెక్ట్ పనుల పూర్తి చేయాలి. అనుమతుల జాప్యంతో ఇప్పటికీ పనులు మొదలుపెట్టలేదు. దీంతో 2028 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చెయ్యడం సాధ్యమయ్యేలా లేదు. పిఎస్‌పి ప్రాజెక్ట్ ఏర్పాటుకు అనుమతులు రాకుండానే వైఎస్సార్సీ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. సాధారణ ఎన్నికలకు ముందుకు హడావుడిగా గుత్తేదారును ఎంపిక చేసి, ఎల్‌వోఏ ఇచ్చింది. ఆ తర్వాత కేంద్రం కీలకమైన పర్యావరణ అనుమతులు మంజూరు చేసింది. అయితే స్టేజ్-1 అటవీ శాఖ అనమతులు వచ్చిన తర్వాతే పనులు మొదలుపెట్టాలని నిబంధన విధించింది. కేంద్ర అటవీశాఖతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నా ఆ అనుమతులు రాక ప్రాజెక్ట్ పనుల్లో ముందడుగు వేయలేదు.'1350 మెగావాట్ల ప్రాజెక్టు నుండి రోజుకు సుమారు కోటి (10 మిలియన్) యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి వస్తుందని అంచనా. ఆ విద్యుత్ యూనిట్ సగటు ధర రూ.4.30 చొప్పున భావిస్తే...రోజుకు రూ.43 కోట్లు ఉత్పత్తి నష్టాన్ని జెన్‌కో భరించాల్సి వస్తుంది.

ప్రాజెక్ట్ నుండి ఏడాదిలో 330 రోజుల పాటు ఉత్పత్తి వస్తుందని భావిస్తున్నారు. ప్రాజెక్ట్ నిర్మాణ వ్యవధి(ఐదేళ్ళ)లో రూ.వెయ్యి కోట్లు ఐడిసి భారం పడుతుందని అంచనా. అంటే ఏడాదికి సగటున రూ.200 కోట్ల అదనపు భారం. ఎల్‌వోఏ ఇచ్చి 15 నెలలు గడిచినా ప్రాజెక్ట్ పనులు మొదలే కాలేదు. ఆ మేరకు గుత్తేదారుకు గడువు పొడిగించాల్సి వస్తుంది. ఈ వ్యవధిలో ఉత్పత్తి, ఐడీసీ కలిపి రూ.1,973.75 కోట్లు జెన్‌కో నష్టపోక తప్పని పరిస్థితి. ఇప్పటికప్పుడు అటవీశాఖ అనుమతులు వచ్చినా...వర్షాకాలంలో ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ప్రతికూల పరిస్థితుల వల్ల పనులు ప్రారంభించడం కష్టమేనని అధికారులు చెబుతున్నారు.

## ఎసిబి వలలో పోలీసు ఇన్‌స్పెక్టర్

### పాత కేసులో రూ 80వేలు లంచం డిమాండ్

### సహకరించిన హెడ్ కానిస్టేబుల్ కూడా అరెస్ట్

**కర్నూలు జూన్ 1 ప్రభాతవార్త :** బ్లాక్ మెయిలర్లను పట్టుకోవాల్సిన పోలీసులే... బ్లాక్ మెయిలర్లుగా మారి.. పాత విషయాలను అడ్డుపెట్టుకొని లంచం ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో గత సంవత్సరంలో దాదాపుగా క్లోజ్ అయిన ఒక కేసును రీ ఓపన్ చేస్తానంటూ బెదిరించి లంచం అడిగారు. ఆ వ్యవహారంలో ఎసిబి అధికారులు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మధుసూదనగౌడ్, అతనికి సహకరించిన హెడ్ కానిస్టేబుల్ రవిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి అధికారులు చెప్పిన వివరాలు... బాధితుని కథనం మేరకు... వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు నగరంలోని షరీఫ్ నగర్ ప్రాంతానికి చెందిన బెస్త రఘు అతని సోదరుడు రవికుమార్‌లు 2024 సంవత్సరంలో ఇతరులతో గొడవపడ్డారు. ఆ గొడవలో ఇరు వర్గాలకు గాయాలయ్యాయి. దీంతో అప్పటి ఫోర్త్ టౌన్ ఇన్స్పెక్టర్ శంక రయ్య ఇరువురిపై కేసు కట్టారు. దీంతో ఆ కేసులో ఇద్దరు ఒక

>>2



ఆదివారం చిత్తూరులో ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజా దండయాత్ర కార్యక్రమంలో సంతకాలు చేస్తున్న ప్రజలు

## ఆసుపత్రిపై ప్రజా దండయాత్ర

**చిత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రారంభమైన ప్రజా దండయాత్ర కొనసాగుతున్నది. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో సంస్థకు ఇచ్చిన లీజు అగ్రిమెంట్‌ను సత్వరం రద్దు చేసి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని మళ్లీ ప్రభుత్వ నిర్వహణలో వుండేలా చేయాలనే డిమాండ్‌తో పోరాట కమిటీ కన్వీనర్ శోభారాణి, కో-ఆర్డినేటర్, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ పి.షణ్ముగం ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరు జానకారపల్లిలో ప్రజా దండయాత్ర కార్యక్రమంను నిర్వహించి ప్రజల నుండి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మందికి పైగా ప్రజలు హాజరై యాజమాన్యంకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు.

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపేలా చర్యలు తీసుకుని నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా వ్యతిరేక కమిటీ కో-ఆర్డినేటర్, టౌన్‌బ్యాంకు మాజీచైర్మన్ పి.షణ్ముగం, కన్వీనర్ శోభారాణిలు మాట్లాడుతూ చిత్తూరు నగర పరిధిలో ఇప్పటి వరకు

>>2




ఆదివారం జమ్ము శివార్లలోని నగ్రోటాలో కాశ్మీరి పండిట్లకు భద్రతకోసం ఏర్పాటైన దళాలు

# బాధ్యతల స్వీకరణ

>> బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన హరీష్‌కుమార్ గుప్తా విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ పోస్టులో కొనసాగుతూ ఇన్‌ఛార్జి డిజిపిగా అదనపు భాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఆయనను ఇటీవల డిజిపిగా పూర్తి స్దాయి పదోన్నతి ప్రభుత్వం కల్పించింది. డిజిపి పదవీ భాధ్యతలు స్వీకరించిన హరీష్‌కుమార్ గుప్తా పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా ఈ పదవిలో రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. గత నాలుగు నెలలుగా ఇన్‌ఛార్జ్ డిజిపిగా భాధ్యతలను నిర్వహిస్తున్న ఆయన పోలీసు శాఖలో తనదైన ముద్ర వేశారు.

ఈ ఏడాది జనవరిలో ద్వారకా తిరుమలరావు డిజిపిగా పదవీ విరమణ చేసిన తర్వాత మళ్లీ హరీష్‌కుమార్ గుప్తాకే ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇన్‌ఛార్జ్‌గా ప్రభుత్వం భాధ్యతలు అప్పగించింది. ఇప్పటి నుండి హరీష్‌కుమార్ గుప్తా పూర్తి స్థాయి డిజిపిగా వ్యవహరించనున్నారు డిజిపిగా భాధ్యతలు స్వీకరించిన హరీష్‌కుమార్ గుప్తాను పలువురు సీనియర్ పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టపరిధిలోనే తాము బాధ్యతలను స్వీకరిస్తామన్నారు.రాష్ట్రంలో నేరాలను అరికట్టడంతో పాటు,ఆయా నేరాల్లో నిందితులకు కచ్చితంగా శిక్షపడే విధంగా చేస్తామన్నారు.



అగర్తలాలో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు యేరుల్లా మారిన రహదారులు

# భారీగా 'ఆరోగ్య' బదలీలు

>> **ఈ విడత బదలీల్లో ప్రత్యేకాంశాలు**

దీర్ఘ కాలంగా ఒకే చోట పనిచేస్తున్న పరిపాలనా సిబ్బంది పలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకే చోట మూడేళ్ల కంటే ఎక్కువకాలం పనిచేస్తున్న పాలనా సిబ్బందిని వేరే ప్రదేశాలకు బదిలీ చేయడం ఈవిడత నిబంధనల్లో ప్రధానాంశం. ఇలా చేయడం ఇదే మొదటిసారి. అదే విధంగా...ఒకే చోట మూడు నుండి తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధుల్ని అదేస్టేషన్లో వేరే కార్యాలయాలకుబదలీ చేస్తారు. ఖాళీలు లేనిపక్షంలో ఇతర ప్రదేశాలకు మారుస్తారు. ఈబదలీల్లో వివిధ కారణాలతో వేరే పోస్టుల్లో(మిస్‌మ్యాచ్) పనిచేస్తున్న వారిని సరైన పదవుల్లో నియమించడానికి ప్రాధాన్యతనిస్తారు. ఒకే చోట ఐదేళ్లకుపైగా పనిచేస్తున్న ఇతర సిబ్బందిని తప్పనిసరిగా బదలీచేస్తారు. అడిషన్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ స్థాయి వైద్యుల్ని పరిపాలనా అవసరాలకనుగుణంగా మారుస్తారు.

**స్పష్టత కోసంస్పెషల్ మెమో**

స్పష్టత కోసం స్పెషల్ మెమో విడుదల చేసిన మార్గదర్శకాల్లో జిల్లా కేంద్రాల్లోని అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లలో పనిచేస్తున్న పాలనా సిబ్బందిని బదలీ చేయాలనే సాధారణ ప్రస్తావన ఉంది. ఈ ప్రతిపాదన దురుపయోగమయ్యే అవకాశముందని మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికొచ్చింది. ఈ నేపథ్యంలో పాలనా సిబ్బంది బదిలీ కోసం పరిగణలోకి తీసుకోవాల్సిన కార్యాలయాలు (అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లు), మరియు బదిలే చేయవలసిన పాలనా సిబ్బంది స్థాయి వివరాలపై స్పష్టతనివ్వాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ వివరణాత్మక మొమోని విడుదల చేస్తుంది.

**ఇటీవల జరిగిన బదలీలు**

2023 నుండి సాధారణ బదలీలపై నిషేధం అమలులో ఉంది. ఈ కారణంగా జూన్ 2024 నుండి వివిధ చోట్ల పనిచేస్తున్న దంపతుల్ని ఒక చోటకు చేర్చడం, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూసిబ్బంది పనిచేసే చోట సరైన చికిత్స అందుబాటులో లేనిపక్షంలో తగిన చికిత్స లభించే చోటకు మార్చేందుకు మాత్రమే వీలుగా ముఖ్యమంత్రి ఆమోదంతో బదిలీలు జరిగాయి. అదే స్ఫూర్తితో సాధారణ బదిలీలపై మే15న ఆర్థిక శాఖ నిషేధాన్ని ఎత్తివేసినప్పటి నుండి ఆరోగ్య మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ దాదాపు 30 బదిలీ అభ్యర్థనల్ని ఆమోదించారు. ఇవి మొత్తం చేపట్టనున్న బదిలీల్లో కేవలం 0.20 శాతం.

**ఆరోగ్య మంత్రి ఆమోదించిన కొన్ని బదలీల వివరాలు**

కడప జిల్లాలోని ఒక ప్రాథమిక చికిత్సా కేంద్రంలో పనిచేస్తూ మార్చ్ నెలలో వివాహమైన 12 రోజుల్లోనే భర్తను కోల్పోయిన ఒక డాక్టర్ ఈ క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబానికి దగ్గరగా ఉండేలా బదిలిచేయాలని చేసుకున్న విన్నపం, రాయచోటిలో పనిచేస్తూ తీవ్ర కిడ్నీవ్యాధితో బాధపడుతూ డయాలసిస్ సదుపాయమున్న చోటకు బదలీచేయాలన్న ఒక సీనియర్ అసిస్టెంట్ అభ్యర్థన, ముదిరిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బదలీ కోసం చేసిన మరో డాక్టర్ విన్నపం, శ్రీకాకుళం జిల్లాలోని ఒక ప్రాథమిక చికిత్సా కేంద్రంలో డాక్టర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న భర్తకు దగ్గరగా ఉండేందుకు నెల్లూరు జిల్లాకు బదిలీ చేయాలన్న ఒక మహిళా డాక్టర్ వేడుకోలు.

# దండయాత్ర

>>నిర్వహించిన ప్రజా దండయాత్ర కార్యక్రమంలో 26 వేల మందికి పైగా ప్రజలు హాజరై అపోలో యాజమాన్యంకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లీజును రద్దు చేయాలని మద్దతు పలికి సంతకాలు చేశారన్నారు. సంతకాలు చేయడానికి వచ్చిన ప్రజల్లో తాము వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పడిన కష్టాలను కమిటీ సభ్యులకు వివరించారు. ప్రజా దండయాత్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛంధంగా హాజరై అపోలో సంస్థకు ఇచ్చినలీజును రద్దుచేయాలని స్పష్టంగా పేర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సైతం ముందుకు వచ్చి ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

# నైజీరియాలో ఘోరప్రమాదం

## 21 మంది క్రీడాకారులు మృతి, 15 మందికి గాయాలు

**బగోటా, జూన్ 1:** నైజీరియాలో జరిగిన ఘోర ప్రమాదంలో 21 మంది క్రీడాకారులు, అధికారులు ప్రాణాలు కోల్పోయారు. ఓగున్ రాష్ట్రంలోని జాతీయ క్రీడలను ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కానో పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉనన దకాసోయే పట్టణంలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఓగున్ రాష్ట్రరాజధాని అబే ఒకుటా నుంచి ప్రయాణిస్తున్న కోస్టల్‌బస్సు రాత్రంతా ప్రయాణించి ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఒక వంతెనపైనుంచి అదుపు తప్పి కిందపడిపోయింది. ఈ ఘటన సమయంలో బస్సులో మొత్తం 36 మంది ప్రయాణీకులు ఉన్నారు. వీరిలో 21 మంది ప్రాణాలుకోల్పోయారు. మిగిలిన 15 మంది తీవ్రగాయాల పాలయ్యారు. వారిని కురా జనరల్ ఆసుపత్రి, ముర్తాలా మహ్మద్ స్పెషలిస్ట్ ఆసుపత్రి, కానోలకు తరలించారు. మరణించినవారిలోయువ క్రీడాకారులు,సీనియర్ జర్నలిస్టులు, వైద్యసిబ్బంది, ప్రజాసంబంధాల అదికారి, క్రీడా నిర్వాహకులు ఉన్నారు.

# ఎక్కడి నుంచైనా ఇక రేషన్

>> ఎప్పటికప్పుడు నమోదయ్యేలా చూస్తున్నామన్నారు.లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేలా రేషన్ షాపుల్లో వద్ద భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకొస్తామని , సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. లబ్ధిదారులకు ఏదైనా సమస్య తలెత్తితే సులువుగా ఫిర్యాదు చేసేలా షాపు వద్దే క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ మాఫియాకు చెక్ పెట్టామని,ఎక్కడికక్కడ మాఫియా కోరలు పీకేశామన్నారు.కాకినాడ, విశాఖ పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి కాకుండా పటిష్టభద్రత ఏర్పాటు చేశామన్నారు.రైస్ స్మగ్లింగ్ చేసిన వారిపై పిడి యాక్ట్ తీసుకొచ్చామని,కాకినాడ పోర్టు దగ్గర ఏర్పాటు చేసినట్లే, నెల్లూరు జిల్లా తడ వద్ద, కృష్ణపట్నం పోర్టు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడా పక్కదారిపట్టకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**శ్రీ సకిలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన**

అంతకుముందు పిఠాపురం పట్టణంలో సకిలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేశారు.వేదపండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, సివిల్ సప్లైస్ శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో లైంగిక దాడులపట్ల హోంమంత్రి సీరియస్

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో లైంగిక దాడుల ఘటనలపట్ల హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో బాలికపై లైంగిక వేధింపుల ఘటనపై ఆమె స్పందించారు. ఎస్పితో శనివారం మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రిటైర్డు టీచర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీఇచ్చారు. చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, చెంగారెడ్డిలో జరిగిన దారుణంపై హోంమంత్రి సీరియస్‌అయ్యారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ ప్రసన్నకుమార్ అనే యువకుడిని వెంటనే పట్టుకుని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు హోంమంత్రికి పోలీసులు వివరించారు. ఆడపిల్లల జోలికివస్తే వారికి అదే చివరిరోజు అవుతుందన్నారు. స్త్రీశక్తి యాప్‌ను ఆడపిల్లలు వినియోగించుకోవాలన్నారు.ఈ సేవలు వాట్సప్‌లోను ఉంటాయన్నారు.

# తెలుగు జాతి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్

>> మనిషి అని కీర్తించారు. తెలుగు చిత్రసీమలో కామెడీ హీరో అనే పదాన్ని తీసుకొచ్చిన వ్యక్తి రాజేంద్ర ప్రసాద్ అని, అతను సంపూర్ణనటుడని ప్రశంసించారు. ముత్యమంతా ముగ్గు, ఆ నలుగురు, ఆహానా పెళ్లంట, రాంబంటు, చెట్టుకింద ప్లీడర్ తదితర చిత్రాల్లో రాజేంద్రప్రసాద్ అద్భుతమైన పాత్రను పోషించారని గుర్తుచేశారు. మాజీ ప్రధాని పివి నర్సింహారావు సైతం తనకు ఇష్టమైన నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారంటే ఆయన నటనను ఎంత పొగిడినాతక్కువే అవుతుందన్నారు. ఎన్టీఆర్ స్మారక అవార్డును రాజేంద్ర ప్రసాద్‌కు ఇవ్వడం కళామతల్లికి అందిస్తున్న గౌరవంగా భావిస్తున్నామన్నారు. నిడదవోలు నియోజకవర్గానికి చెందిన సూర్యకాంతంకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం లభించడంపై మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు. నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇంట్లో జన్మించి,ఆయన మార్గదర్శనంలో ఆయన స్ఫూర్తితో తాను నటుడిగా ఎదిగానన్నారు. ఎపిలో ఎటువంటి హాస్యనటుడైన తనతో సరిపోరని.తన కన్నా ఏ మాత్రం గొప్పకాదని సంచలన వ్యాఖ్యలు చేసారు.

# గ్రామీణ రహదారుల ప్రాజెక్టుకు ఎఐఐబి నిధులు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ రహదారుల ప్రాజెక్ట్ ఏషియన్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఎఐఐబి) వాటా నిధులు ముందుగా (అడ్వాన్స్ సిస్టం) ఇచ్చేలా ఒప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించింది. ఢిల్లీలో రెండు రోజుల క్రితం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో బ్యాంకు వాటా నిధులు గతంలోలా అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ఏఐఐబీ అంగీకరించింది. దీంతో వైఎస్సార్సీ ప్రభుత్వంలో పూర్తిగా పడకేసిన రహదారుల పనులు తిరిగి ప్రారంభించి పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రహదారుల నిర్మాణం కోసం 2019లో ఎఐఐబి,అప్పటి టిడిపి ప్రభుత్వం సంయుక్తంగా రూ.4,500 కోట్ల అంచనాలతో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాయి. ఇందులో బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం 70-30 నిష్పత్తిలో నిధులు సమకూర్చాలన్నది ఒప్పందం. తర్వాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకుండా ప్రాజెక్ట్‌ను భ్రష్టుపట్టించింది. బ్యాంకు అడ్వాన్స్‌గా ఇచ్చిన నిధులనూ ఇతర అవసరాలకు వాడేసుకుంది. దీంతో అడ్వాన్స్ విధానానికి బ్యాంకు స్వస్థి పలికింది. మొత్తంనిధులు ప్రభుత్వమే ఖర్చు చేసి లెక్క చూపాకే బ్యాంకు వాటా విడుదల చేయాలని నిర్ణయించింది. దీంతో రహదారుల పనులు పూర్తిగా పడకేశాయి. ఈలోగా ప్రాజెక్ట్ గడువు కూడ ముగిసింది.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏఐఐబీ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిపై ఇప్పటికే ముగిసిన ప్రాజెక్ట్ గడువును 2028 ఫిబ్రవరి వరకు కేంద్రం పొడిగించింది. పెండింగ్ రహదారుల పనుల పూర్తికి ఈ ఏడాది రూ.700 కోట్లు అడ్వాన్స్‌గా ఇవ్వాలని బ్యాంకును రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.300 కోట్లు సమకూర్చాలి. మొత్తం రూ.1000 కోట్లతో పెండింగ్ బిల్లులు చెల్లించి అసంపూర్తిగా నిల్చిపోయిన 600 రహదారులపనులు 2026 మార్చి లోగా పూర్తిచేయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వచ్చే ఏడాది మరో 600 పనులు చేపట్టాలని యోచిస్తోంది. దీనివల్ల గడువులోగా రోడ్లపనులు పూర్తి చేయచ్చని అధికారుల అంచనా.మొదలవ్వని 1,300పనులు 'ఉపాధి'లో పూర్తి చేయాలనుకుంటున్నారు. గడువు లోగా పనులు పూర్తి చేసే ఉద్దేశ్యంతో ప్రాజెక్ట్ అంచనాలను కూటమి ప్రభుత్వం రూ.4,500 కోట్ల నుంచి రూ.3,500 కోట్లకు తగ్గించింది.ప్రాజెక్ట్‌లో ఇప్పటికీ మొదలవ్వని 1,200 రహదారుల పనులు తాత్కాలికంగా పక్కన పెట్టి అసంపూర్తిగా నిల్చినవి మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఏఐఐబీ ప్రతినిధులు సమ్మతించారు. పక్కన పెట్టిన పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో దశల వారీగా పూర్తి చేస్తామని ఎఐఐబికి రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చింది.

# భారీగా పెరుగుతున్న కరోనా కేసులు

**న్యూఢిల్లీ, జూన్ 1 :** దేశంలో కొవిడ్ కేసులు క్రమంగా పుంజుకున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం దేశంలో 3,758 యాక్టివ్ కోవిడ్ కేసులు నమోదయ్యాయి. గత వారంతో పోలిస్తే ఇవి దాదాపు 1,200 శాతం పెరగడం విశేషం. మే 22న 257 యాక్టివ్ కేసులు ఉండగా, మే 26 నాటికి అవి 1,010కి చేరాయి. కానీ ఇవి శనివారం అమాంతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఎక్కువగా ప్రభావితమైన రాష్ట్రాల్లో కేరళ ఉంది. ఇక్కడ కొవిడ్ కేసులు అత్యధికంగా ఉన్నాయి. రెండురోజులక్రితం 189 కొత్త కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 1400 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మహారాష్ట్రలో 485, ఢిల్లీలో 436, గుజరాత్‌లో 320, కర్ణాటకలో 238, పశ్చిమ బెంగాల్‌లో 287, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్‌లో 117 కేసులు ఉన్నాయి. రాజస్థాన్ (60), పుదుచ్చేరి (41), హర్యానా (26), ఆంధ్రప్రదేశ్ (17), మధ్యప్రదేశ్ (16) కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం దేశంలో 26 మరణాలు నమోదయ్యాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) ప్రకారం పశ్చిమ, దక్షిణ భారత దేశంలో నమూనాల జన్యు విశ్లేషణలో కొత్త వేరియంట్లైన ఒమిక్రాన్ ఉప వేరియంట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ వేరియంట్లు 2022లో భారతదేశంలో పెద్ద కరోనా వేవ్‌కు కారణమైన ఒమిక్రాన్ రకానికి చెందినవి. ఈ కొత్త వేరియంట్లలో ఎల్ఎఫ్.7,ఎక్స్ఎఫ్‌జి, జెఎన్.1,ఎన్‌బి.1.8.1 ఉన్నాయని ఐసిఎంఆర్ చీఫ్ డాక్టర్ రాజీవ్ బెహల్ తెలిపారు. వీటిలో మొదటి మూడు వేరియంట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దక్షిణ భారతదేశం నుంచి మొదలై, పశ్చిమ భారతదేశం ద్వారా ఇప్పుడు ఉత్తర భారతదేశంలో కూడా కేసులు క్రమంగా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కేసులన్నీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడిఎస్‌పి) ద్వారా పర్యవేక్షించబడుతున్నాయి. డాక్టర్ బెహ్ల్ ప్రకారం, ప్రస్తుతం కరోనా సోకినవారిలో లక్షణాలు స్వల్పంగా ఉన్నాయన్నారు. కొత్త వేరియంట్లు వచ్చినప్పుడు అవి సహజంగా లేదా వ్యాక్సిన్ ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తిని దాటుతాయని, అయినప్పటికీ, ప్రస్తుతం ఆందోళన అవసరం లేదని డాక్టర్ బెహ్ల్ అంటున్నారు.

# ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులు

>>ఒలేన్యా, బెలాయా ఎయిర్‌ఫీల్డ్‌బేస్‌లు కూడా ఉన్నాయి. ఈ దాడిలో టియు 95, టియు 22ఎం3 బాంబర్లు ఎ-50 ఎయిర్‌క్రాఫ్ట్‌లను ధ్వంసంచేసినట్లు ప్రకటించింది. శతృదేశం బాంబర్లను ధ్వంసంచేసేందుకు మరిన్ని దాడులు తప్పవని ప్రకటించింది. ప్రస్తుత దాడిలో 40కిపైగా రష్యా యుద్ధవిమానాలు ధ్వంసం అయినట్లు ఎస్‌బియు వెల్లడించింది.ఒలెన్యా ఎయిర్‌బేస్‌నుంచి అణ్వాయుధాలు మోసుకెళ్లేవ ఇమానాలుకూడా ఉన్నాయి. అయితే పూర్తిస్పష్టత ధృవీకరణ రష్యావైపునుంచి రాలేదు. అదే నిజమైతే రష్యాపై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇది కూడా ఒకటి అని రుజువవుతుంది. ఉక్రెయిన్‌డ్రోన్‌దాడులకు ముందు రష్యా ఎయిర్‌ఫోర్స్ అధిపతి మాట్లాడుతూ రష్యా ఏకకాలంలో 109 డ్రోన్లు, ఐదు క్షిపణులను ఉక్రెయిన్‌లోకి ప్రయోగించిందన్నారు. ఉక్రెయిన్‌రాజధాని క్యీవ్‌తోసహా పలు నగరాలపై ఈ డ్రోన్లదాడులుజరిగాయి. ఈ దాడిలోజైటోమిర్‌లో ముగ్గురుపిల్లలుసహా 13 మంది చనిపో యారు. డజన్లకొద్దీగాయపడ్డారు. క్యీవ్, ఖర్కివ్, మైకోలైవ్, టెర్నోపిల్, ఖ్మెల్నిట్కీలపై దాడులుజరిగాయి. సరకు రవాణా ట్రక్కులపై అమర్చిన మొబైల్ చెక్క షెడ్లలో డ్రోన్‌లను దాచిపెట్టి, నిర్ణీత సమయాల్లో ట్రక్కుల పైకప్పులను రిమోట్‌గా తెరిచి, డ్రోన్‌లను ప్రయోగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, రేపు ఇస్తాంబుల్‌లో ఇరు దేశాల మధ్య కీలక చర్చలు జరగాల్సి ఉంది.

# రాయలసీమ సస్యశ్యామలం

>> కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. అమరావతి రాజధానిని అత్యద్భుతంగా తీర్చిదిద్దే పనులు మొదలయ్యాయని, ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నుంచి 2027 డిసెంబరులోగా పూర్తిచేసేలా పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించారని, 80వేల కోట్లతో పోలవరంబనకచర్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలవకుండా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరుజిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు జాతీయరహదారులతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎక్కడా లేనివిధంగా సమాజంలో పేదల అభివృద్ధికి సిఎం చంద్రబాబు చేపట్టిన పి 4 కార్యక్రమం ఒక విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలుకుతుందని మంత్రి చెప్పారు. సంపన్నవర్గాల వారు అట్టడుగున్న వున్న నిరుపేదలకు చేయూతనిచ్చి ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేసే గొప్ప కార్యక్రమం పి 4 అని మంత్రి చెప్పారు. ఈ వినూత్న కార్యక్రమాలతో రాష్ట్ర జిడిపి కూడా బాగా పెరిగి అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని మంత్రి ఆకాంక్షించారు. ప్రతిపక్షాలు కూడా తాము చేసిన తప్పులను సరిదిద్దుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

**త్వరలోనే అర్హులైన జర్నలిస్టుందరికీ అక్రిడిటేషన్ కార్డులు**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందిస్తామని మంత్రి పార్థసారధి చెప్పారు. 2014లో సిఎం చంద్రబాబు హయంలో 21వేల అక్రిడిటేషన్ కార్డులు అందిస్తే, గత ప్రభుత్వం కేవలం 12 వేలు మాత్రమే ఇచ్చిందని మంత్రి చెప్పారు. అర్హులైన అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ప్రభుత్వం నియమించిందని, పూర్తిగా అధ్యాయనం చేసిన తరువాత ఈ క్యాబినేట్‌లో గానీ, వచ్చే క్యాబినేట్‌లోని చర్చించి వీలైనంత త్వరగా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వారం - వర్జ్యం

తేది : 02-06-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
సప్తమి రా.8.40
మఖ రా.10.59
వర్జ్యం ఉ.7.40-9.24, 2) 3.09-4.41
దు.ము.12.33-1.25, 2)మ.3.09-4.41
రాహుకాలం - ఉ.7.30-9.00

# వార్తాఫలం

**మేషం :** అన్ని విషయాలలో మౌనంగా వుండటం అన్నివిధాల శ్రేయస్కరం. ప్రయాణాలు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** తొందరపాటు మాటలతో సన్నిహితులను దూరం చేసుకుంటారు. వివాహ ప్రయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం:**కుటుంబ సమస్యలుతీరి ఊరటచెందుతారు. వృత్తి- వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** ఉద్యోగ సమస్యలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కన్య :** అనుకున్న పనులు నిదానంగా పూర్తిచేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కొంతవరకు పరిష్కరించుకుంటారు

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి..

**మకరం:** రుణబాధలు ఎక్కువై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం తగదు.

**కుంభం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన

– శ్రీమతి [illegible] శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నామినేటెడ్ సభ్యులను ప్రభుత్వం తొలగించలేదు: హైకోర్టు

## వివిధ జిల్లాల డిఎల్‌డిఎ సభ్యుల తొలగింపు ఉత్తర్వుల కొట్టివేత

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టం,సొసైటీ బైలా నిబంధనలు అనుమతిస్తున్న సందర్భంలో మాత్రమే నామినేటెడ్ సభ్యులను పదవుల నుండి తొలగించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. వారిని రాజీనామా చేయాలని కోరడం లేదా తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉండదని పేర్కొంది. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం (డిఎల్‌డిఎ) పాలకవర్గంలో నామినేటెడ్ సభ్యుల పదవీకాలం ముగియకముందే రాజీనామా చేయాలని కోరడం,పదవుల నుండి తొలగించడాన్ని ఆక్షేపించింది. సభ్యులను తొలగిస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్,విజయనగరం,చిత్తూరు,పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసింది. రాజకీయ కారణాలతో నామినేటెడ్ సభ్యులుగా నియమితులైన వారిని పదవుల నుంచి తొలగించే విచక్షణాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ప్రకాశం జిల్లా పశుగణాభివృద్ధి సంఘ (డిఎల్‌డిఎ) పాలకవర్గంలో ఉన్న తనను తొలగిస్తూ జిల్లా కలెక్టర్ గత ఏడాది జూన్ 15న ఉత్తర్వులిచ్చారని కోసూరి రాధ అనే మహిళ వ్యాజ్యం వేశారు. తన పదవీ కాలం 2028 సెప్టెంబరు వరకు ఉందన్నారు. ఇదే తరహాలో తమనూ రాజీనామా చేయాలంటూ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయనగరం జిల్లాకు చెందిన బంగారునాయుడు,చిత్తూరు జిల్లాకు చెందిన సంతోష్‌కుమార్, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన సుందరరావు వేర్వేరుగా వ్యాజ్యాలు వేశారు. భాధ్యతలు చేపట్టినప్పటి నునండి ఐదేళ్ళ వరకు తమకు సభ్యులుగా/ఛైర్మన్‌గా కొనసాగే హక్కుందన్నారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి,నామినేటెడ్ సభ్యులను నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కాబట్టి తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని తేల్చిచెబుతూ వ్యాజ్యాలను కొట్టేశారు.

# ఎసిబి వలలో పోలీసు ఇన్‌స్పెక్టర్

>> నిర్ణయానికి వచ్చారు. దీంతో కేసు దాదాపుగా ముగిసిపోయిందని అప్పటి ఇన్స్పెక్టర్ శంకరయ్య రఘుకు తెలిపాడు. ఆ మేరకు వారు కేసు వ్యవహారం తెగిపోయిందని ప్రశాంతంగా ఉన్నారు. అయితే తాజాగా నెల రోజుల క్రితం కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రఘుకు ఫోన్ చేశారు. 2024లో మీ పై ఉన్న కేసు ఇంకా పూర్తికాలేదు... ఆ కేసు విషయమై మాట్లాడాలని స్టేషన్‌కు రమ్మన్నారు. స్టేషన్‌కు వెళ్లిన రఘు అతని సోదరుడు రవిలను ఇన్స్పెక్టర్ మధుసూదన గౌడ్ బెదిరించారు. ఆ కేసు ఇంకా క్లోజ్ కాలేదు.. నేను అనుకుంటే ఆ కేసులో మీకు 20 ఏళ్ల శిక్ష వేస్తానని బెదిరించారు. అలా జరగకూడదు అంటే లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బెస్త రవి తెలిపారు. అయితే మొదట్లో రూ.10,000 లంచంగా ఇచ్చి తర్వాత చూస్తామంటూ బయటకు వచ్చారు. అయితే ఒప్పుకున్న మొత్తం కట్టాల్సిందేనట్టు పోలీసులు బాధితులను వేధించసాగారు. దీంతో వారు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. అనంతరం సాక్ష్యాల కోసం లంచం మొత్తంపై ఫోర్త్ టౌన్ పోలీసులతో బేరసారాలు జరిపించారు. ఆ బేరసారాలలో పోలీసులు దయతలచి పదివేలు తగ్గించారు. దీంతో 80 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ మేరకు ఆదివారం లంచం ఇస్తానని బాధితుడు పోలీసులకు చెప్పారు. ఆ విషయాలను ఎసిబి అధికారులు సాక్ష్యాలుగా రికార్డు చేసుకున్నారు. అదే క్రమంలో ఎసిబి అధికారులు నిఘా పెట్టి లంచం ఇచ్చేందుకు రంగంలోకి దిగారు. ఆ మేరకు హెడ్ కానిస్టేబుల్ రవి లంచం సొమ్ము తీసుకునేందుకు స్థానికంగా ఉన్న హోటల్‌కు రమ్మన్నాడు. అక్కడకు రాగానే బాధితుని నుంచి లంచంమొత్తం రూ. 80వేలు తీసుకున్నాడు. అప్పటికే కాపుగాసి ఉన్న ఎసిబి అధికారులు అతనిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అతని చేతులకు కెమికల్‌టెస్ట్ చేసి, నగదు సీజ్‌చేశారు. ఆమేరకు ఆకేసులో ఏ1 ముద్దాయిగా ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్‌ను, ఏ2 ముద్దాయిగా హెడ్ కానిస్టేబుల్ రవినుచేర్చి లంచం తీసుకున్నట్లు కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.

# రేషన్ దుకాణాల్లో సరకు పంపిణీ

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన మంత్రులు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీ ప్రారంభమైంది. 29,796 రేషన్ దుకాణాల్లో సరుకులు పంపిణీ చేస్తున్నారు.కూటమి ప్రభుత్వ నిర్ణయం మేరకు చౌకధరల దుకాణాల్లో వీటిని అందచేస్తున్నారు. దివ్యాంగులు,65 ఏళ్ల పైబడిన వృధ్దులకు ఇంటి వద్దే పంపిణీ చేస్తున్నారు. పిఠాపురంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పంపిణీని ప్రారంభించారు. సత్యసాయి జిల్లా పెనకొండలో మంత్రి సవిత ప్రారంభించారు. వృద్దులు,దివ్యాంగుల ఇంటివద్దకే వెళ్లి ఆమె సరుకులు అంద చేశారు. కర్నూలులో మంత్రి టిజి భరత్,పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో మంత్రి సంధ్యారాణి రేషన్ పంపిణీని ప్రారంభించారు.దాదపు ప్రతి జిల్లాలో ఆయా ఇన్‌చార్జిమంత్రులు,నియోజకవర్గాల కేంద్రాల్లో, మండలాల్లో ఎంఎల్‌ఏలు రేషన్ పంపిణీ కేంద్రాలను పంపిణీ చేసారు.

# శ్రీవారి అన్నప్రసాదం మెనూలో 'మామిడిజ్యూస్'

## సిఎం చంద్రబాబు ఆలోచన కార్యరూపం దిశగా అడుగులు





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు రుచిగాశుచిగా అన్నప్రసాదం వడ్డిస్తున్న మెనూలో అదనంగా మరో ద్రవపదార్థం చేర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తారా?ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా సానుకూలంగా స్పందిస్తారా!అనేది ఇప్పుడు ఆయన సొంతజిల్లాలో భారీ సంఖ్యలో మామిడిపండ్ల రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే భక్తులకు తిరుమలలోని అన్నదానభవనంలో అన్నప్రసాదాల తోబాటు ఉల్లి,వెల్లుల్లిలేని మసాలవడ వడ్డిస్తున్న విషయం విదితమే. మరొకటి అదనంగా భక్తులకు మామిడిపండ్ల రసం కూడా అందించాలనేది చిత్తూరు,తిరుపతిజిల్లాలోని రైతుల కోరిక. మరీ ఇదీ నెరవేరేందుకు చిత్తూరుజిల్లాలోని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ కూడా గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో విజ్ఞప్తి చేశారు. తాజాగా సిఎం చంద్రబాబు ఇదే అంశంపై టిటిడి బోర్డు కూడా సానుకూలంగా ఆలోచన చేయాలని సూచించారు. ఇప్పటికే ఉమ్మడి చిత్తూరుజిల్లాలో మామిడిరైతులు పండించిన మామిడిపండ్లను ప్రాసెసింగ్‌చేసి రసం(జ్యూస్)గా ,గుజ్జుగా తయారు చేస్తున్నారు. అమెరికా దేశానికి కూడా గత ఏడాది వరకు మామిడిపండ్లను భారీగా ఎగుమతిచేశారు. దీంతో కొంతవరకు లాభాలు ఆర్జించిన రైతులకు ఈ ఏడాది అమెరికా దేశంలో ఎదురైన పన్నులభారంతో మన దేశంనుండి ముఖ్యంగా చిత్తూరుజిల్లాల రైతులు ఎగుమతి చేసిన మామిడిపండ్లను తిప్పిపంపారనే ఆవేదన రైతులు వ్యక్తం చేస్తున్నారు. అసలే గిట్టుబాటు దరలేక మామిడిపండించిన రైతులు అసహనంతో ఉంటే ఇప్పుడు వారిని ఆదుకుంటే తప్ప కొంతవరకు పండించిన పంటకు ఆదాయం లేదనేది సిఎం వరకు తీసుకెళ్ళారు. దీంతో చంద్రబాబుకూడా రైతుల కష్టాలు తెలిసిన నేతకావడంతో టిటిడిపైనే ఆధారపడటం తప్పని సరిగా మారింది. కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో సరాసరి 80వేలమంది వరకు భక్తులు దేవదేవుని దర్శనం చేసుకుంటున్నారు.కాగా సాధారణ రోజుల్లోనే తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలను 1.20లక్షల మంది భక్తులు స్వీకరిస్తున్నారనేది టిటిడి సమాచారం. వారాంతం, రద్దీపెరిగిన రోజుల్లో సరాసరి 1.50లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఇలా వీరందరికీ టిటిడి మెనూలో మామిడిపండ్ల రసం అదనంగా చేర్చితే భక్తులు కూడా సంతోషం చెందుతారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చిత్తూరుజిల్లాలోనే మామిడి మార్కెట్లు, వ్యవసాయ మార్కెట్‌లు, మండీలు .ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీల్లో ప్రతి ఏడాది మార్చినెలనుండి మామిడికాయలను భారీగా రైతులు తరలిస్తారు. ఇక్కడ అన్ని రకాల మామిడికాయలు తోతాపురి,బేనీసా, మల్లిక, ఆల్ఫాన్సా, ధరకూడా అంతంతమాత్రంగానే ఉంది. కిలో 12రూపాయల నుండి 25రూపాయల వరకు ఉంటుంది.

ఉమ్మడిచిత్తూరుజిల్లాలో చిత్తూరు రూరల్, పూతలపట్లు, పాకాల, చంద్ర గిరి, జిడినెల్లూరు, పాలసముద్రం, పెనుమూరు. పుత్తూరు, నగరి, వడమాలపేట, పలమనేరు, కుప్పం ప్రాంతాల్లో విరివిగా మామిడితోటలు హెక్టార్లకొద్దీ విస్తరించాయి. ప్రతి ఏడాది ఐదు లక్షల మెట్రిక్ టన్నుల మామిడి దిగుబడి ఉం టుంది. రైతులుపండించిన పంటకు గిట్టుబాటు ధర ఉండటం లేదు. ఉద్యానవనశాఖ కూడా మామిడిరైతులను ప్రోత్సహించి పంటలను వేసేలా చూసింది. జిల్లాలో 31వరకు మామిడి ఫ్యాక్టరీలు ఉన్నాయి. మామిడిరైతులను ఆదుకునేందుకు టిటిడి సానుకూలంగా స్పందిస్తే తప్ప నష్టాలతో ఉన్న రైతులకు ఉపశమనం కలగదని జిల్లాలోని ప్రజాప్రతినిదులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరీ సిఎం ఆలోచనలో పూతలపట్టు ఎమ్మెల్యే విజ్ఞప్తి ఎంత వరకు సఫలీకృతమవుతుందనేది చూడాల్సిందే.

# నేటి నుంచి కదిరిదేవరపల్లి పాసింజర్ పునఃపారంభం

**గుంతకల్లు రైల్వే,జూన్ 1,ప్రభాతవార్త:** రైల్వే భద్రతా పనుల కారణంగా గుంతకల్లు-కదిరి దేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57405/06పాసింజర్ రైలు సర్వీసు లను ఈ నెల 2(నేటి) నుంచి పునఃప్రారం భిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి- కదిరిదేవంపల్లి వెళ్లే నెంబర్ 57405 పాసింజర్ నేటి నుండి ప్రతిరోజు ఉదయం గుంతకల్లు నుంచి 7.55/8.00గంటలకు బయలుదేరి బళ్లారి 9.48/50,రాయదుర్గం 11.03/05, కళ్యాణదుర్గం 11-45/46,కదిరిదేవరపల్లికి మధ్యాహ్నం 12-35గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 057406 పాసింజర్ నేటి నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 2..45గంటలకు కదిరిదేవరపల్లి నుంచి బయలుదేరి కళ్యాణదుర్గం 3.05/06,రాయదుర్గం 3.45/50, బళ్లారి సాయంత్రం 5.13/15,గుంతకల్లు 6.20/30కి బయలుదేరి తిరుపతి వెళుతుంది. ఇదిలా ఉండగా తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య రాకపోకలలో ఎలాంటి మార్పు లేదు. ఈరైళ్లు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య బంటనహాళ్లు,శంకర గుమ్మనూరు,బేవినహాళ్లు, సాకిబండ,వీరాపూర్, హగరి,బళ్లారి, ఓబుళాపురం, సోమలాపురం,ఆవులదట్ల స్టేషన్లలో నిర్ణీత వేళల్లో నిలుస్తుంది.

# మేలో రూ.వందకోట్లు దాటిన శ్రీవారి హుండీ ఆదాయం



**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వేసవిసెలవుల్లో దేశవిదేశాల నుండి భారీగా భక్తులు తరలివస్తున్నారు. గత మేనెలకు సంబంధించి 31రోజులకు గాను 23,77,076మంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు. కానుకల రూపంలో హుండీకి 106.20కోట్లు రూపాయలు ఆదాయం రాబడిలభించింది.ప్రతినెలా 110కోట్లు రూపాయల నుండి 120కోట్లు రూపాయల మధ్య ఉండే ఆదాయం మేనెలలో 106కోట్ల రూపాయలకే పరిమితమైంది. అయితే వరుసగా ఐదవనెలకూడా గత 31రోజుల హుండీ ఆదాయం వందకోట్లుదాటడం విశేషం. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకొన్న తరువాత కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం పరిపాటి. ఇందుకు నిదర్శనంగా గతనెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే మేనెల 26వతేదీ సోమవారం హుండీ ద్వారా 5.09కోట్లు రూపాయలు, 21వతేదీ 4.24కోట్లు రూపాయలు, 20న 4.07కోట్లు, మేనెల 3వతేదీన 4.12కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 3కోట్ల రూపాయల పైగానే రోజువారీగాఆదాయం చేకూరడంతో 31రోజులకు సంబంధించి 106.20కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. రానున్న రెండునెలలు కూడా కీలకమే. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. ఇక మేనెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 23.77లక్షల మంది వరకు చేరింది. మే 31న అనూహ్యంగా 95,080 మంది భక్తులకు రికార్డుస్థాయిలో వెంకన్న దర్శనం చేయించారు. 25న 91,538మందికి, 24న 90,211మందికి, మేనెల 17న 87,347మంది, 18వతేదీ 84,571మంది,3న 84,113మంది, 4న 83,380మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు.

# వైఎస్సార్సీ వైఖరి మారే అవకాశం కన్పించడం లేదు: మంత్రి లోకేష్ ఆగ్రహం



**విజయవాడ,జూన్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎప్పటికి వైకాంగ్రెస్‌పార్టీ వైఖరి మారే అవకాశం కన్పించడం లేదని మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యాఖ్యానించారు.ప్రజల మధ్య సామరస్య వాతావరణాన్ని భంగపరిచి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో జగన్ వ్యవహరిస్తున్నారు.ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తల పైశాచికత్వంపైవ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ళ తీరు మారట్లేదన్నారు. మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి..వాళ్ళు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట శుభకార్యానికి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు వీరంగం సృషి ంచారు. ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిలు లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి,నేలకేసి కొట్టి కాళ్ళతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు. ఓ పక్క ఆ పిల్లాడు ఏడుస్తున్నా పట్టించుకోకుండా దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు. 'అబ్బే...వాళ్ళేమీ మారలేదు.. మారరు కూడ.. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో.. ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పనిచేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ..నేటికీ..ఎప్పటికీ అదో సైకో పార్టీ.. వాళ్ళకి సైకో నాయకుడు!ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ళ ఆలోచనలను,చిన్న పిల్లాడ చేతి నుండి సైకిలు లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను అని లోకేష్ పేర్కొన్నారు.

# శిథిలావస్థలో రైల్వే భవనాలు



## క్షణ క్షణం భయంతో రైల్వే కుటుంబాలు

**గుంతకల్లు రైల్వే,జూన్ 1,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని రైల్వే భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ఆయా కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది, రైల్వే క్వార్టర్స్ లలో నివసించే కుటుంబాలు క్షణ క్షణం భయం భయంతో బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. ఇటీవల కాలంలో గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి ఓ బాలుడు మృతిచెందిన సంఘటన మరువక ముందే గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్‌లో సీనియర్ డిఎంఇ అధికారి చాంబర్ బయట ఆఫీస్ అసిస్టెంట్ కూర్చొనే చోట పైకప్పు పెచ్చులు విరిగిపడిన సంఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు భోజన విరామం కావడంతో ప్రమాదం తప్పింది. కేవలం ఈ రెండు సంఘటనలే కాకుండ వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నోఎన్నెన్నో. ఈ పరిస్థితి అనేక రైల్వే కార్యాలయాల్లో, రైల్వే సిబ్బంది నివాసాల(రైల్వే క్వార్టర్స్)తో పాటు అనేక రైల్వే భవనాలులోను ఇదే నెలకొని ఉంది. ఆంగ్లేయుల కాలంలో భవనాలు పెంకులతో నిర్మించారు. వాటిలో లీకేజీలు, ఈ తరహా సమస్యలు వంటివి లేకపోయిన, కాలవ్యవధి దాటినందున రైల్వే యాజమాన్యం వాటిని కూల్చివేసి వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మిస్తుంది. అయితేఏ కొత్త భవనాలు నిర్మించిన కొన్నేళ్లకే మరమత్తులకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. డివిజనల్ కేంద్రంలో ప్రభాత్‌నగర్, వివినగర్,హనుమాన్ నగర్,ట్విన్ లైన్,అరవింద్ నగర్‌లలో రైల్వే భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

ఇక కాలనీలలో పరిశుభ్రత సరే సరి..వీటికి తోడు సిబ్బంది కొరత,కాలనీలలో రైల్వే భవనాల మరమత్తులను చేపట్టేందుకు ఇంజనీరింగ్, విద్యుత్,నీటి సరఫరా,కాలనీలలో పరిశుభ్రత పనులు చేపట్టేందుకు ఆయా విభా గాలలో రైల్వే సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. దీంతో సంబంధిత ఉన్నతాధికారులు తమ తమ విభాగాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన కార్మికులను ఎంపిక చేసుకొని, పనులు చేపట్టి ఎలాగోలా నెట్టుకొస్తున్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యానికే వాహనాల రద్దు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పంపిణీ వ్యవస్థని నిర్వీర్యం చేయాలనే కుట్రలో భాగమే వాహనాల రద్దు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. వ్యూహాత్మక ప్రతి ప్రజా ప్రయోజన వ్యవస్థలను ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.ఆదివారం హనుమాన్ జంక్షన్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నేటి నుండి మూడు రోజులు జరిగే రాజకీయ శిక్షణా తరగతుల్లో పాల్గన్న శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ అవినీతి జరుగుతుంది అనే పేరుతో రేషన్ సరఫరా చేసే వాహనాలను రద్దు చేసి నగదు బదిలీ పథకాన్ని అమలు చేస్తామని చెప్పడం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అని అన్నారు. బియ్యం ప్రజలు అమ్ముకుంటున్నారు కనుక పెద్ద అవినీతి జరుగుతుంది అని ప్రభుత్వం సాకులు చెబుతుంది అని అన్నారు. అవినీతి జరిగితే అవినీతిని అరికట్టడానికి అనేక మార్గాలు ఉన్నాయని దానికి ఉదాహరణ తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. ఆ ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ద్వారా ప్రజలకు సరఫరా చేయడం ద్వారా అందరూ ఆ బియ్యాన్నే వినియోగించుకుంటున్నారని అనేది గమనించాలి అని అదే పద్ధతుల్లో మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని శ్రీనివాసరావు సూచించారు. నగదు బదిలీ అంటే ధరలు స్థిరంగా ఉండబోవని స్థిరత్వం లేని ధరల కారణంగా ప్రజలకు మరింత నష్టం జరుగుతుందని చెప్పారు. అనేక రకాల కుంటి సాకులు చెప్పి పౌర సరఫరా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుంది అని విమర్శించారు. ప్రభుత్వం చెప్పే సాకులు ఎలా ఉన్నాయంటే ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగలబెట్టుకున్న సామెతగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిపక్షాలతో, ప్రజలతో చర్చించి దానికి అనుగుణంగా దీని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారని, వీటిని పీపీపీ పద్ధతిలో నిర్వహిం చడానికి కార్పొరేట్లకు 33 సంవత్సరాలు లీజుకి ఇవ్వడం అంటేనే పేదలకు ఉన్నత చదువులు దూరంచేయడమేనని అన్నారు. పాడేరులో ప్రారంభం కాబోతున్న మెడి కల్ కళాశాలలో ప్రభుత్వమే బాధ్యత తీసుకుని అర్హత కలిగిన పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇప్పించాలి అని ప్రభుత్వమే కళాశాలలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో తెలుగు మీడి యం అమలు జరిపి తెలుగులో పాఠాలు చెప్పా లని అంటే అది సాధ్యం కాదని చెప్పడం దుర్మా ర్గపు చర్య అని విమర్శించారు. ఈ విధానాల మీద మీరు పోరాటాలు చేస్తున్నారా? అని విలే కరులు శ్రీనివాసరావును అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ పోరాటం చేయాల్సింది తాము కాదని నష్టం జరిగే ప్రజలే పోరాటం చేస్తారని, దానికి తాము అండగా ఉంటామని దానిలో భాగంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఇప్పటికే పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి వై నరసింహారావు, బాపులపాడు మండలపార్టీ కార్యదర్శి బేత శ్రీనివాసరావు,రాజనాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పనిష్మెంట్లపై పరిశీలన: ఉన్నతాధికారుల హామీ

**విజయవాడ, జూన్ 2 ప్రభాతవార్త:** జిల్లాల్లో అధికారుల కక్ష సాధింపుతో ఏకపక్షంగా ఉద్యోగులకు ఇచ్చిన ఛార్జిషీట్లు,పనిష్మెంట్లను పరిశీలిస్తామని, ఇవి పునరావృతం కాకుండా చూస్తామని,ఆర్టీసి ఉన్నతాధికారులు హామీనిచ్చినట్లు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన (ఎన్‌ఎంయూఏ) తెలిపింది. విజయవాడలో ఏన్‌ఎంయూఏ నేతలతో ఆర్టీసి ఈడీ(ఇంజనీరింగ్) చంగల్‌రెడ్డి,పలువురు ఉన్నతాధికారులు శనివారం చర్చలు జరిపారు. అన్ని గ్యారేజీల్లో ఉన్న ఖాళీలను ట్రేడ్ పరీక్షలు నిర్వహించి పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తామని,మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, బస్సుల బాడీ మార్పులను జోనల్ వర్క్‌షాపుల్లోనే చేస్తామని, అన్ని డిపోల్లో ఒకే రకమైన నిర్దేశిత నిర్వహణ విధానం అమలు చేస్తామని హామీనిచ్చినట్లు సంఘ నేతలు తెలిపారు. గ్యారేజీ సిబ్బందికి కూడ ఏటా ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు వెల్లడించారు.ఈ చర్చల్లో ఎన్‌ఎంయూఏ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, వై.శ్రీని వాసరావు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయలో ఆరో తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్ష ద్వారా 653 నవోదయ విద్యాలయాల్లో సీట్లను భర్తీ చేయనున్నారు. దరఖాస్తు ఫీజు లేకుండా లేదా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. అర్హతలో భాగంగా విద్యార్థులు 2025-26 సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలని, వయస్సు మే 1, 2014 నుంచి ఏప్రిల్ 30, 2016 మధ్య ఉండాలని తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ 13 న ఉదయం 11.30 గంటలకు, జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో 2026 ఏప్రిల్ 11న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంమీదుగా మళ్లీ విమానం




**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంమీదుగా ఆదివారం ఉదయం ఓ విమానం ప్రయాణించింది. ఉదయం 9గంటల ప్రాంతంలో తక్కువ ఎత్తులో విమానం వెళ్ళడాన్ని భక్తులు ఆందోళన చెందారు. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా విమానాలు వెళ్ళడాన్ని తప్పుపడుతున్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా తిరుమలపై విమానాలు ప్రయాణించకుండా చూడాలని అటు భక్తులు ఇటు అర్చకులు కోరుతున్నారు. ఆదివారం ఉదయం తక్కువ ఎత్తులో విమానం వెళ్ళడాన్ని భక్తులు నిశితంగా గమనించారు. ఆలయం మీదూగా ప్రయాణించిన విమానం ఎక్కడ నుండి వచ్చింది, ఎక్కడకు వెళుతోంది అనే వివరాలు టిటిడి విజిలెన్స్ సేకరిస్తున్నారు.

## వెంకన్న దర్శనానికి 23గంటలు



**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుదశకు చేరుకోవడం, వారాంతం సెలవులు కావడంతో సెలవుల్లో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు దేశం నలుమూలల నుండి తరలిరావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు శిలాతోరణం వరకు చేరాయి.శ్రీవారి సాధారణ సర్వదర్శనానికి ఆదివారం ఉదయానికి (ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికి)23గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో టిటిడి అధి కారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 49వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇదిలా ఉండగా శనివారం ఒక్కరోజే రికార్డుస్థాయిలో 95,080మంది భక్తులకు శ్రీవారి దర్శనం చేయించారు. సామాన్యభక్తులకు సకాలంలో దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులను సమన్వయం చేసుకుని భక్తులకు అసౌకర్యం లేకుండా చూస్తున్నారు.

## ఉత్సవమూర్తుల పరిరక్షణకే 12 నుంచి జ్యేష్ఠాభిషేకాలు




**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడు రోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఈనెల 12వతేదీ గురువారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవ మూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు 14వతేదీ శనివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## శ్రీవారిమెట్టుమార్గంలో.. దారిమరల్చిన చిరుత



**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామంతో తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులను చిరుతపులి భయపెడుతోంది. గత వారం రోజుల్లో అలిపిరి కాలినడక మార్గంలో, మొదటిఘాట్‌లో వినాయకుడి గుడివద్ద భక్తుల కంటపడిన చిరుతను బంధించడానికి టిటిడి అధికారులు యాక్షన్ తీసుకుంటుండగా చిరుత దారిమరల్చి ఆదివారం ఉదయం ఏకంగా శ్రీవారిమెట్టుమార్గంలో నక్కిఉండటాన్ని భక్తులు కనుగొన్నారు. ఒంటరిచిరుతను బందించడానికి అలిపిరినడక మార్గంలో ట్రాఫ్‌కెమెరాలు, హైఫ్లాష్‌లైట్లు అధునాతన పరికరరాలు ఏర్పాటుచేసి నిఘా ఉంచారు. చిరుతలు అధిక వెలుతురుకు రాకపోగా ఏకంగా శ్రీవారిమెట్టు మార్గంవైపు సంచరిస్తోంది. మెట్టుమార్గంలో ఆదివారం ఉదయం కొందరు భక్తులు 350వ మెట్టుకు సమీపంలోని పొదల్లో ఉండటాన్ని గుర్తించి వెంటనే సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. భక్తులు తీసిన వీడియోలను టిటిడి వాట్సాప్‌కు పంపారు. భక్తులు భయంతో పరుగులుతీశారు. చిరుతను తరిమివేయడానికి అటవీశాఖ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. కాగా నాలుగురోజుల క్రిందట తిరుమల దిగువఘాట్‌లో (మొదటి)వినాయకుడి గుడి వద్ద రక్షణగోడపై కూర్చుని ఉండటం, వాహనాల రాకతో వెలుతురుఫోకస్‌కు గోడపై వెళ్ళడం జరిగింది. మొదటిఘాట్‌రోడ్డు దాటడాన్ని వాహనదారులు గమనించారు. తిరుమల కొండల్లో చిరుతల సంచారం మళ్ళీ భయం గొల్పిస్తోంది. వేసవిలో వర్షాభావ పరిస్థితులతో కుంటల్లో నీరులేక, ఆహారం దొరక్క జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. చిరుతపులి సంచారంతో భక్తులు భయపడుతున్నారు.



## సహస్ర శీర్షపురుషునికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని పంచబేరాలలో ఒకటైన భోగశ్రీనివాసమూర్తిని పల్లవరాణి సామవై ప్రతిష్టించిన రోజు గుర్తుగా ఆదివారం ఉదయం ఆలయంలో భోగశ్రీనివాసమూర్తికి ప్రత్యేక సహస్రకళశాభిషేకం నిర్వహించారు. ఆలయం లోపల గరుడాళ్వార్‌సన్నిధిలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాస మూర్తిని, విశ్వక్సేనులను కొలువుదీర్చారు. శ్రీనివాసమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో అబిముఖంగా కౌతుకమూర్తి భోగశ్రీనివాస మూర్తిని ,ఆయనకు అభిముఖంగా విశ్వక్సేనుల వారిని ఉంచారు. అనంతరం మూలమూర్తిని భోగశ్రీనివాసమూర్తికి కలుపుతూ దారంకట్టి అనుసంధానం చేశారు. భోగశ్రీనివాసమూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చకులు ప్రత్యేక సహస్రకళశాభిషేకం ఏకాంతంగా వైభవంగా జరిపించారు. ఆర్జితసేవలన్నీ యధావిధిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ లోకనాథం, విఎస్‌ఒలు ఎన్టీవి రామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ఏవిఎస్‌ఒ రాజశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

వార్త

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించొచ్చు. సోమరితనం కష్టాలను కొనితెస్తుంది.

-ఐ.జాన్సన్

# 'హార్వర్డ్'కి గ్రహణం!

ప్రపంచానికే మహోన్నత విద్యా వటవృక్షంగా పేరొందిన హార్వర్డ్ యూనివర్సిటీ మూలాలు ఒక్కసారిగా కూకటివేళ్లతో పీకేసేందుకు ప్రయత్నం జరుగుతోంది. 'అమెరికా ఫస్ట్' అన్నిటా అమెరికాయే, అమెరికన్లే ముందుండాలన్న సంకల్పంగొప్పదే. కానీ ఏదో కక్ష కట్టినట్లు, 'ట్రంప్' గురి చూసి కొట్టడాన్ని విద్యాలోకం హర్షించడం లేదు. ఒక సంస్థను నిలబెట్టడం ఎంతో కష్టం. కూల్చడం ఎంతో తేలిక అన్న అనుభవాలు ప్రపంచంలోనే ఎన్నిటినో చూస్తున్నాం. అందుకే ఇప్పుడు 'హార్వర్డ్' యూనివర్సిటీ విషయంలో జరుగుతున్న హానికర సందర్భాలు ఏవీ ప్రపంచ మేధావులకు రుచించడం లేదు. అసలిలా జరుగుతుందని ఎవరూ ఎప్పుడూ ఊహించరు. ఎవరికి ఎవరిపైనైనా, ఏసంస్థపైనైనా ఏ సందర్భంలోనైనా ఆగ్రహం కలుగవచ్చు. కాదనలేం. ఎంతో మంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేశాధినేతలు విద్యాప్రముఖులు విద్యనభ్యసించిన హార్వర్డ్ విశ్వవిద్యాలయాన్ని కూల్చడమంటే క్షమించలేం. ఆ విద్యావ్యవస్థను నిర్మూలించడమే లక్ష్యంగా అమెరికా దేశాధినేత చేస్తున్న ప్రయత్నాలపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రంప్ నిర్ణయంలో దుస్సాహసముంది. ప్రపంచదేశాల్లో ఏ దేశంపైనైనా ఈర్ష్యా ద్వేషాలను వెళ్లగక్కడం ఆయనకు తగునేమో! కానీ స్వదేశంలో అందనంత ఎత్తు ఎదిగిన విద్యా వృక్షాన్ని సైతం కూల్చాలనుకునే టెంపరి తనమేమిటో ఆయనకు కూడని పనిఅని సర్వే సర్వత్రా వినవస్తున్న మాట. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక 'జన్మభూమిపై చూపిన ప్రేమను ఎవరూ విమర్శించలేదు. కానీ నిర్ణయాలను జీర్ణించుకోలేకపోతున్నారు. తాజాగా ఆ 'వర్సిటీలో ప్రవేశాలపై ఆంక్షలు పెట్టారు. కానీ ఎందుకో మరో 30రోజులు గడువు ఇచ్చారు. తీరా ప్రవేశాలయ్యాక సదరు యూనివర్సిటీ డిగ్రీలు, పరిశోధనా పత్రాలు చెల్లవని ఆదేశం తరపున తీర్మానం చెబితే ఇంకేముంది. దేశ విదేశాల్లో అభాసుపాలయ్యేది అమెరికన్ హార్వర్డ్ యూనివర్సిటీయే. చదువుల్లో విద్యాసోపానాలుగా ఉండే విశ్వవిద్యాలయాల్లో రాజకీయ కలాపాలుండవని కానీ, ఔత్సాహిక విద్యార్థుల్లో సామాజిక స్పృహ ఉండదని కీర్తించలేము. అక్కడ కూడా ఓ చిన్న సైజు మానవాళి స్వరూప స్వభావాలు, వైరుధ్యాలు ఉండనే ఉంటాయని చరిత్ర చెప్పేసింది. ఎన్నో కీలక ఉద్యమాలకు విశ్వవిద్యాలయాలు వేదికైన సందర్భాలు, వాటిపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడమూ సర్వసామాన్యమే. గాజాలో జరుగుతున్న మారణహోమంపై అమెరికా ప్రభుత్వ పాత్రను నిలదీసే క్రమంలో ఆ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన సదస్సులు, నిరసనలు ట్రంప్‌కు నచ్చనందునే హార్వర్డ్‌పై కక్షగట్టి కారణాలు బయటకు తెలుస్తున్న అంశం. 'హార్వర్డ్'ను లొంగదీసుకునేందుకు ఈ మధ్యనే కొన్ని నిధులను కూడా అమెరికా ప్రభుత్వంనిలిపివేసింది.

అంటే ఇవేవో ప్రచ్ఛన్న విషయాలేమీ కావు. హార్వర్డ్ వర్సిటీపై ట్రంప్ నేరుగానే యుద్ధం ప్రకటించారు. ఆ విజయంలో తాము విజయం సాధిస్తామనే ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సామాజిక మధ్యమాల్లో అమెరికా అధ్యక్షుడి పోస్ట్ ఒకటివైరల్ అవుతోంది. 'యూదు వ్యతిరేక హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లలో మూడు బిలియన్ డాలర్ల నిధులకు కోత విధించాలని అనుకుంటున్నట్లు ఆ పోస్టులో ఉంది. ఆ నిధులను ట్రేడ్‌స్కూళ్లకు మళ్లించే ఏర్పాటున్నట్లుఆయన వెల్లడించారు. విదేశీ విద్యార్థుల నుంచి ఫీజుల మూలకంగా సేకరించే మొత్తాలు విరాళాలు 'హార్వర్డ్'కు పెద్ద ఆదాయవనరు. ఆ యూనివర్సిటీ కేంద్రంగా రాడికల్ ఉద్యమాలు జరుగుతున్నాయని, అవే అమెరికాను బలహీనపరుస్తాయని సాకు చెప్పడాన్ని బట్టి ఓ ప్రఖ్యాత ఆంగ్ల రచయిత వాక్కు గుర్తుస్తోంది. 'పిచ్చికుక్కను చంపాలన్నా దానికి పిచ్చిదని పేరుపెట్టి చంపితేనే జనం హర్షిస్తారన్నది దాని సారాంశం. తాజాగా విశ్వవిద్యాలయాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థల జోక్యాన్ని హార్వర్డ్ యూనివర్సిటీ పాలకులు తిరస్కరించారు. అకడమిక్ స్వేచ్ఛకు ఇలాంటి నిర్ణయాలు ఆటంకాలని అటువైపు నుంచి జవాబురావడంతో ట్రంప్ ప్రభుత్వానికి మరీ మంటెక్కిపోయింది. కాగా ఈ ఒక్క యూనివర్సిటీ తప్ప మిగిలిన యూనివర్సిటీలన్నీ 'దర్యాప్తు' షరతులకు లొంగాయి. అందుచేత ఒకవేళట్రంప్ నిర్ణయాలపై హార్వర్డ్ చేయగలిగేది ఒంటరి పోరాటమే. పురాతన యూనివర్సిటీగా పొందిన అన్ని మినహాయింపులనూ రద్దు చేసే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉంది. దాదాపు ఆర్థిక దిగ్బంధనం చేసి పద్మవ్యూహం పన్నుతున్నట్లు అర్థమవుతోంది. ఇప్పుడు సదరు విశ్వవిద్యాలయాలో ఎంతమంది విదేశీ విద్యార్థులు ఉన్నారో వివరాలు అడిగింది. చైనా అధ్యక్షుడు జి-జిన్‌పింగ్ కుమార్తె జి. మింగ్జి తనఉనికి తెలియకుండా హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమె ఇక్కడ చదువుకొనసాగిస్తున్నదీ లేనిదీ తేల్చేందుకే 'హార్వర్డ్'వారని విదేశీ విద్యార్థుల వివరాలు అడిగి ఉండొచ్చునని చర్చ జరుగుతోంది. చైనా వీసాలను రద్దు చేయడం వెనుక ట్రంప్ ఉద్దేశమేమిటో తెలియాల్సి ఉంది. దీని విషయమై హార్వర్డ్ పాలకుల వైఖరితెలిస్తే ట్రంప్ ఏమంటారో చూడాలి. ప్రస్తుతానికైతే హార్వర్డ్‌లో ప్రవేశాలు లేకుండా నిలువరించిన ఆదేశాలపై న్యాయస్థానం సస్పెండ్ చేసింది. ఈ వర్సిటీ ఏ దేశ విద్యార్థుల ప్రవేశానికి హార్వర్డ్ సానుకూలంగా లేదని హమాస్ అనుకూల సానుభూతిని ప్రోత్సహిస్తోందని, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం నివేదికను సిద్ధం చేసింది. హార్వర్డ్ క్యాంపస్‌లో చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ కార్యకలాపాలకు సమన్వయం చేసుకుంటోందని హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టినోమ్ వివరిస్తున్నారు. హార్వర్డ్‌లో ఏడువేల మంది స్వదేశీ విదేశీ విద్యార్థుల భవితవ్యం ఏమిటో కాలమే చెబుతుంది.

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనబడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.



కె.స్టానిస్లావిస్కి

## ప్రజావాక్కు



### బస్సులకు ఫిట్ నెస్ తప్పనిసరి

జూన్ రెండోవారం పాఠశాలలు తెరచుకోనున్నాయి. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఎంత ఖర్చుకైనా వెనకాడడం లేదు. మంచి విద్యాసంస్థ ఎంపికతో పాటు తమ పిల్లలసురక్షిత ప్రయాణం కోసం ప్రైవేట్ సంస్థల వ్యాన్లు, బస్సుల ఫిట్నెస్, అనుభవజ్ఞులైన డ్రైవర్లు, నిబంధనల మేరకు వాహనం ఉన్నదాలేదా కూడా తప్పక ఆరా తీయాలి. విద్యార్థులుకూర్చునేందుకు అనువైనసీట్లు, ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర ద్వారం,అద్దాలు, కిటికీలకు ఇనుప జాలీలు, పిల్లలు బస్సు ఎక్కడం, దిగే సందర్భాల్లో బస్సు క్లీనర్ అందుబాటులో ఉండాలి. అన్ని జాగ్రత్తలు ఉంటేనే తమ పిల్లలు క్షేమంగా ఇంటికి చేరుతారు.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

### విద్యావిధానాల్లో సమూల మార్పులు రావాలి

ప్రతి గ్రామంలోనూ ఈరోజుల్లో పదవ తరగతి పాసైన యువతులు ఉన్నారు. అంగన్వాడివ్యవస్థ ఒక కుళ్ళిపోయిన వ్యవస్థ. అవినీతి వ్యవస్థ. ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు ప్రతిపాఠశాలలో ఎలిమెంటరీస్కూల్‌ను ఆ గ్రామంలో పెళ్లి కాని యువతుల చేత రన్ చేయించాలి. ఆరవ తరగతినుండి ప్లస్టు వరకు (ఇంటర్మీడియట్ విద్య లేకుండా)హైస్కూల్ విద్యగానే మార్పులుచేసే ప్రతిసబ్జెక్టు వంద మార్కులుండేలాగా చూడాలి. అవసరంలేని ఆర్ట్స్ కామర్స్ సబ్జెక్టులు మూసివేయాలి. కాలంచెల్లిపోయిన డ్రిల్లు డ్రాయింగ్ క్రాఫ్ట్ పోస్టులను తీసివేయాలి. డ్రిల్ మాస్టర్లు లేదా ఫిజికల్ఎడ్యుకేషన్ టీచర్లుఎగరలేనివాళ్ల నడవలేని వాళ్లఈఆటచేతకాని వాళ్లని ఉద్యోగంనుంచి తీసివేయాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### టీచర్ల అభిప్రాయంతోనే నిర్ణయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక చర్చల్లో భాగంగా ఎస్జిటి ఉపాధ్యాయులకు టీచర్ల బదలీలను మాన్యువల్ కౌన్సిలింగ్లో మిగతా వారికి వెబ్ కౌన్సిలింగ్ద్వారా జరుపుతామని హామీ ఇచ్చారు. అయితే వివిధ ఉపాధ్యాయసంఘాలు,ఉపాధ్యాయులలో కొందరు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని, మరికొందరు వెబ్ కౌన్సిలింగ్ కావాలని భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని ఉపాధ్యాయుల అభిప్రాయంతోనే నిర్ణయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### సబ్ జైలు ఏర్పాటు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సబ్ లేకపోవడం వల్ల ఇక్కడ నేరం చేసిన ఖైదీలు సమీపంలోని పరకాల ఖమ్మం జైలుకు వెళ్లాల్సి వస్తుంది గతంలో వరంగల్ జిల్లా కేంద్రంగా కారాగారం ఉండేది. దాన్ని కూల్చివేసి ఆ ప్రదేశంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. నిత్యం భూపాలపల్లి జిల్లాలో నేరగాళ్లు వివిధ కేసుల్లో సంబంధం ఉన్నవాళ్లు జైలుకు వెళ్లాలంటే దూర ప్రదేశంలో ఉన్న జైలుకు వెళ్లాల్సి వస్తుంది. ప్రజల సౌకర్యార్థం ఇక్కడనే సబ్ జైల్ నిర్మించాలి. సింగరేణి పరిధిలో నిత్యం అనేక ప్రమాదాలు ఆస్తి భూతగాథాలు గొడవలు జరుగుతాయి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### జిల్లాల పేర్లు మార్పు

ఇటీవల కొన్ని జిల్లాల పేర్లు మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జిల్లా పేరు అంటే అది అక్కడి ప్రజల గుర్తింపు, చరిత్ర, సంస్కృతి ప్రతిబింబం. అలాంటి విషయాల్లో మార్పులు చేయడాన్ని ప్రజలు తేలికగా తీసుకోలేరు. ప్రభుత్వాలు పరిపాలనాసౌలభ్యం,ప్రజల అభిమతం,చారిత్రక నేపథ్యాలనుపరిగణనలోకి తీసుకునిపేరు మార్పులు చేస్తే, అవి సమర్థించదగినవే. కానీ ప్రజలతో సంపూర్ణ సంప్రదింపులు లేకుండా, రాజకీయ నిర్ణయాల నేపథ్యంలో మార్పులు చేయడమంటే ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. పేరు మార్పులపై నిర్ణయాలు తీసుకోవడం ముందు ప్రజాభిప్రాయం, చరిత్ర, స్థానిక సంస్కృతిని గౌరవించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సంప్రదాయాన్ని పాటించాలి

ఈ కాలంలో ఆడపిల్లలు బాగాచదువుకోవడం,ఉద్యోగాలు చేయడం మొదలైన తరువాత వారికి వంటచేయడం చేత కావట్లేదు. వివాహమయిన తరువాత చాలా శ్రమపడవలసి వస్తోంది. ఏ కూర ఎలా చేయాలనేది తెలియక చరవాణిలో వంటలు యాప్‌లను చూసిచేస్తున్నారు. లేదా బయట నుంచిఆర్డర్లు ఇచ్చి తెప్పించుకుంటున్నారు. కొంతకాలానికి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. తల్లులందరికి మనవి చేసే దేమంటే ఆడపిల్లలకు అన్ని రకాల వంటలను చిన్నప్పటి నుండే నేర్పడం మొదలు పెట్టాలి. అన్నీ కృత్రిమమయితే జీవితం కూడాఅంతే కృత్రిమమవుతుంది. జీవితం రుచిమయంతో ఆత్మీయంగా అందరితో పాలుపంచుకోవాలంటే ఉన్నతమైన మన సంప్రదాయాన్ని పాటించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సింధునది జలాలు సంధికి వారధి కాగలవా?

**పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుంది. అనివార్యంగా పాకిస్థాన్ భారత్ దేశాన్ని సంధికొరకు ప్రాధేయపడవలసిన అవసరం వస్తుంది. పాక్ ఆక్రమిత కాశ్మీరును భారత్‌లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్థాన్ భారత్‌లో విలీననానికి అంగీకరించడం. ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం, పాకిస్థాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణుసంస్థకు అప్పగించడం లేదా పాకిస్థాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయిలో అమలు చేయడం వలన కచ్చితంగా సింధునది జలాలు సంధికి లేదా పాకిస్థాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది.**



డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

జలం జీవనం, జలం సర్వ ప్రాణినాం ఉద్భవితే! జలమే సర్వస్యములం, జలమే సర్వమయంచ!! అని నీటి ప్రాముఖ్యత తెలియచేస్తుంది ఈ శ్లోకం. మానవాళి మొత్తం నదుల వెంటనే నాగరికత, నగరాలు వెలసి, ఒక నూతన ప్రపంచానికి పునాది వేసింది నదులు మాత్రమే. భారత దేశానికి పేరు ఇచ్చింది కూడా సింధు (ఇండస్) నది మాత్రమే. ఇండియాకు గుర్తింపుకూడా ఇండస్ నదుల ద్వారా మాత్రమే అని అర్థం అవుతుంది. మన జాతీయ గీతంలో కూడా స్పష్టంగా 'పంజాబ్, సింధు, గుజరాత మరాఠా, వింధ్య, హిమాచల, యమునా గంగా' అని స్పష్టంగా మనం పాడుతాం. ఒక విధంగా మన జాతీయ గీతం,మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది. పూర్వ కాలంలో సింధు నది పరాయి ఆక్రమణ దారులకు ఒక జల రక్షణ కవచంలాగా ఉండేది. సింధునది భారత్, పాక్ మధ్య సంధికి లేదా పాకిస్థాన్ భారత్లో విలీనానికి ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషిద్దాం. సింధు నదికి ప్రధానంగా ఆరు ఉపనదులు (ఇండస్, చీనాబ్, ఝులుమ్, రవి, బియాస్, సట్లెజ్) భారత్ హిమాలయాలలో మొదలై, భారత్‌లోని లడక్, జమ్మూ, కాశ్మీర్, హిమాచల్, పంజాబ్ మీదుగా, పాక్ అక్రమిత కాశ్మీర్, గిల్గిట్, పాకిస్థాన్‌లోని పంజాబ్, తర్వాత సింధ్ ప్రాంతంలో ప్రవహించి, అరేబియాన్ సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రాంతమే ఇండస్ వాలీ నాగరికతకు, భారత దేశ పునాదికి మూలం. ప్రతి ఏడాది హిమాలయాల నుండి సింధునది ద్వారా దాదాపు 6700-7700 (టీఎంసీ)జలాలు ప్రవహిస్తాయి. అందులో దాదాపు 75 శాతం -80శాతం భారత్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఉత్పత్తి అవుతుంటే, పాకిస్థాన్‌లో కేవలం 20-25శాతం, అది కూడా కేవలం రుతుపవనాల ఆధారిత వర్షాధారిత నీరుమాత్రమే. ఉదాహరణకు మొత్తం గోదావరి, కృష్ణ నదుల నీటి ప్రవాహం కేవలం 6000 టీఎంసీ నీళ్లు మాత్రమే. 1960 ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో భారత్ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఫెయిల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ కరాచీలో ఒప్పందం చేసుకోవటం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం భారత దేశానికి 15శాతం, పాకిస్థాన్‌కు 85శాతం నీళ్ల వాటా, తూర్పు నదులు అయిన రవి, బయాస్, సట్లెజ్ భారత్‌కు, పడమర ఉన్న ఇండస్, చీనా బ్, ఝిలుమ్ పాకిస్థాన్ దేశానికి. భారత పడమర నదుల మీద కేవలం ఎలెక్ట్రిసిటీకి మాత్రమే ఉపయోగించాలి. భారత్‌దేశం తూర్పు నదులను వాడుకోకుండా 10 సంవత్సరాలు పాకిస్థాన్‌కు ఆటంకం లేకుండా నీళ్లు ఇవ్వాలి. పాకిస్థాన్‌లో ఇండస్ నది మీద ప్రాజెక్టులు, బ్యారేజీలు, కాల్వలు కట్టుకోవడానికి భారతదేశం 62 మిలియన్ పౌండ్స్ విరాళంగా ఇవ్వాలి. ఈ ఒప్పందం రెండు దేశాల మీద ఎలాంటి సమస్యలు ఉన్నా కొనసాగాలి. అలాగే పాకిస్థాన్ అనుమతి లేకుండా ఇండియా ఇండస్ మీద ఎలాంటి ప్రాజెక్టు కట్టగూడదు.

ఇంకో విస్మయం కల్గించే విషయం ఏమిటంటే, అప్పటికీ 1948లో పాకిస్థాన్ ప్రేరేపిత ట్రైబల్ ఆర్మీ కొంత జమ్మూ కాశ్మీరు, గిల్గిట్ బాల్టిస్థాన్ ఆక్రమించుకున్నాయి. సమస్య యునైటెడ్ నేషన్స్‌లో జటిలం అయింది. ఇండియా ఇండస్ పరివాహక ప్రాంతంలోని పైభాగానే ఉన్నాంకనుక,పాకిస్థాన్ భారత్ మీద ఆధారపడి ఉంది. అవసరం పాకిస్థాన్‌ది. ఇండియాది కాదు. ముందుచూపు లేకుండా 75శాతం పరివాహక ప్రాంతం భారత్‌లో ఉన్నా, 85శాతం హక్కు పాకిస్థాన్‌కు కల్పించడం హాస్యాస్పదం. అప్పుడు భారత దేశమే చిప్పపట్టుకొని అనేక దేశాల దగ్గర 'భవతి భిక్షాన్ దేహి' అని అడుక్కునే రోజులలో 62 మిలియన్ పౌండులు పాకిస్థాన్‌కు ఇండస్ నది మీద (పాకిస్థాన్‌లో) ప్రాజెక్టులు కట్టుకోవడానికి విరాళంగా ఇచ్చిన ఘనత మన జనహర్‌లాల్ నెహ్రూగారిది.



ఉదారణకు 62 మిలియన్ పౌండులకు 1960లో 154.42 మెట్రిక్ టన్నుల బంగారం వచ్చేది. (అప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్న మొత్తం బంగారం నిల్వ కేవలం 200-300 మెట్రిక్ టన్నులు మాత్రమే). ఇప్పుడు ఉన్న రేట్ ప్రకారం గ్రాముకు రూ.9606, అంటే రూ.1,46,899.75 కోట్లు (1.46లక్షల కోట్లు).మన నెహ్రూ పాకిస్థాన్‌కు విరాళం ఇచ్చారు. ఇది మొత్తం 10 విడతలలో ఇవ్వడం జరిగింది. నెహ్రూ గారిది ఎంత మంచి దాతృత్వం అంటే 1965లో పాకిస్థాన్ ఆపరేషన్ గిబ్రల్టర్ ద్వారా జమ్మూకాశ్మీర్ ప్రాంతంలోభారత దేశంపై యుద్ధానికి దిగినా కూడా నెహ్రూ గారు పాకిస్థాన్‌కు ఇచ్చేవిరాళం అపలేదు. సింధునది ద్వారా 90శాతంవ్యవసాయం, 5.2 కోట్ల ఎకరాలకు సాగు నీరు, (గోధుమ, వరి, పత్తి,చెరుకు),టెక్స్టైల్ పరిశ్రమ (60శాతంఎగుమతులవాటా), సిమెంట్, ఎరువుల తయారీ, 7000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, జీడీపీలో 30శాతం వాటా, మత్స్య సంపద, 15 కోట్ల మందికి తాగు నీరు సరఫరా, భూగర్భ జలాలపెంపు జరిగింది. ఒకవిధంగా చెప్పాలంటే మాయల ఫకీరు ప్రాణం చిలకలో ఉన్నట్లు, పాకిస్థాన్‌ఆయు పట్టు సింధునదిలో ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఇండస్ నదిజలాల ద్వారా భారతదేశంలో 2.3 కోట్ల ఎకరాలకు,పంజాబ్, హిమాచల్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్‌కు నీటిసరఫరా,4300మెగావాట్ల హైడ్రోపవర్ ఉత్పత్తి.ఇది కేవలం ఇండస్ నదిపైన 15-20 శాతం మాత్రమే భారత్ తమ హక్కులను వాడుకుంటుంది. సింధు జలాలు చాలా శక్తివంతమైనవి. అందులో దాదాపు 50,000 మెగావాట్ల పవర్ దాగి ఉంది. అందుకే సింధు నది గురించి రుగ్వేదంలో నదీనాం శ్రేష్ఠా సింధురే గర్జతే ఇంద్రవత్ శుభా సరస్వతీ మపిత్యజ్య సింధుం వందే మహా జలమ్..అంటే సింధునది అత్యంత శ్రేష్ఠమైనది, ఇంద్రుడిలా యుద్ధంలో గర్జిస్తోం ది, సరస్వతి కంటే తేజోవంతమైనది, ఈ మహత్తరమైన నదిని నేను నమస్కరిస్తున్నాను. అందుకే సింధునది జలాలు సంధికి శ్రీకృష్ణ రాయబారానికి మించిన జలఖడ్గం కాగలదు. సింధునదిపై భారత్ 'భారత్ సింధు అభియాన్' మొదలు పెట్టాలి. భారత్ సింధుజలాలుపూర్తిగా వినియోగానికి యుద్ధప్రాతిపదికన సన్నాహాలు మొదలుపెట్టాలి. వియన్నా కన్వెన్షన్ ఆన్ ట్రీటీస్ (ఆర్టికల్ 60) ప్రకారం ఇండస్ రద్దు లేదా పునఃపరిశీలన చేసే అధికారం భారత్‌కు ఉంది. ఇరిగేషన్, జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం, వెంటనే చీనాబ్, ఇండస్, రేఖలుమ్ నదులపై భుర్సార్ డ్యామ్, ఉర్ట్ మల్టీ పర్పస్ డాం, వాల్కోట్,జిస్సా, పాకాల కేట్, రాఫీ, కిరు శ్యాములు నిర్మాణం, ఇండస్ మీద శయోక్, సుబ్బా గ్లాసి యల్ కాంట్రల్ డ్యామ్ నిర్మాణం చేసి, నూతనంగా జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో 2.5కోట్ల ఎకరాల సాగునీటికి శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా ఇంటర్ బేసిన్ లింక్ క్యానల్స్,టన్నెల్స్ అవసరం.అంతేకాకుండా అత్యల్ప ఖర్చుతో, సింధు జలాల నుండి దాదాపు 20,000అదనపు మెగావాట్ల ఉత్పత్తి చేయవచ్చు. దానికి రాట్ల, పాకుల్, కిరు, కీర్తయి, బూర్పుర్, క్వార్, నవాల్ కేట్, దుంకర్, తమాషా ప్రాజెక్టులను పూర్తిచేయాలి. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయటానికి దాదాపు 2.5-3.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. భారత్ పాకిస్థాన్‌తో ఒక నెల యుద్ధం చేస్తే ప్రత్యేక్ష పరోక్ష ఖర్చు దాదాపు 58 లక్షల కోట్లు అయ్యేది. 90 శాతం పాకిస్థాన్ వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, తాగు నీరు ఇండస్ నది మీద ఆధారపడి ఉన్నందున తీవ్రమైన సాగు, తాగు నీటి సమస్య ఉత్పన్నమైయ్యేవి. పాకిస్థాన్‌లోని పంజాబ్, సింధు ప్రాంతం నీటి ఎద్దడితో ప్రాంతాల మధ్య పోరాటాలు మొదలవుతాయి. 90శాతం పాకిస్థాన్ సైన్యం పంజాబ్ ప్రాంతం వారు కాబట్టి, సైన్యంమీద పూర్తి వ్యతిరేకత మొదలు అవుతుంది. పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుంది. అనివార్యంగా పాకిస్థాన్ భారత్ దేశాన్ని సంధికొరకు ప్రాధేయపడవలసిన అవసరం వస్తుంది. పాక్ ఆక్రమిత కాశ్మీరును భారత్‌లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్థాన్ భారత్‌లో విలీననానికి అంగీకరించడం. ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం, పాకిస్థాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణుసంస్థకు అప్పగించడం లేదా పాకిస్థాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయిలో అమలు చేయడం వలన కచ్చితంగా సింధునది జలాలు సంధికి లేదా పాకిస్థాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది. అది అమ్రిత్ కాల్, 2047. భారత దేశానికి స్వతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలకు లేదా అంతకు ముందు జరిగే అవకాశం ఉంది. దానికి ప్రధానంగా భారత్ ఆర్థికంగా ఇంకా బలపడాలి. అందుకు 140 కోట్ల భారత ప్రజలు 'అఖండ భారత్' స్థాపనకు సింధునది 'జలశక్తిని' సద్వినియోగం చేసుకోవాలి. ●

(రచయిత: మాజీ ఎంపి)

# మెడికల్ టూరిజం హబ్‌గా హైదరాబాద్!

పుల్లూరు వేణుగోపాల్

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మెడికల్ టూరిజానికి గమ్యస్థానంగా మారుతున్నది. ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు,అత్యాధునిక వైద్య పరికరాలు,నిపుణులైన వైద్యులు,నాణ్యమైన చికిత్స అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నది. ప్రతి సంవత్సరం వేలాది మంది విదేశీయులు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారు హైదరాబాద్ వచ్చి నాణ్యమైన చికిత్సలు పొందుతున్నారు. విదేశాల్లో సాధ్యం కానీ ఎన్నో కష్టమైన సర్జరీలు హైదరాబాదులోని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో విజయవంతంగా చేసి చూపిస్తున్నారు. అమెరికా,యూరప్ వంటి దేశాలతో పోలిస్తే హైదరాబాద్‌లో చికిత్స ఖర్చులు అరవైశాతం తక్కువ. కార్డియాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, క్యాన్సర్ చికిత్స,కాస్మోటిక్ ప్లాస్టిక్ సర్జరీ, ఫెర్టిలిటీ చికిత్సలు, అవయవ మార్పిడి లాంటి ఎన్నో సంక్లిష్టమైన సర్జరీలను నిపుణులైన వైద్యులు,హెల్త్‌కేర్ సిబ్బంది హైదరాబాదులోని ప్రభుత్వ,కార్పొరేట్ ఆసుపత్రుల్లో సమర్థవంతంగా చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో నైపుణ్యం గల డాక్టర్లతో పాటు విదేశీయులతో ఇబ్బంది లేకుండా ఇంగ్లీష్ మాట్లాడే డాక్టర్లు,హెల్త్ కేర్ సిబ్బంది, అనువాదకులు ఉండడం, కాస్మోపాలిటన్ సంస్కృతి, సురక్షితమైన భద్రత,అనువైన వసతి ప్రయాణసౌకర్యాలు వంటివి అనుకూలంగా ఉండటంతో అనేకదేశాల నుంచి రోగులు నాణ్యమైన, విలువలతో కూడిన వైద్యం అందుతుందనే నమ్మకంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు రావడానికి ఆసక్తి చూపుతున్నారు.వైద్య సదుపాయాల నాణ్యత, నైపుణ్యాలు మొదలగు అన్ని అంశాలు మెడికల్ టూరిజం అభివృద్ధికిదోహదపడుచున్నవి. కార్పొరేట్ ఆసుపత్రులు విదేశీయుల కొరకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటుచేసి సిబ్బందిని, అనువాదకులను అందుబాటులో ఉంచి విదేశీయులను ఆకర్షిస్తున్నాయి. హైదరాబాదులో నాణ్యమైన చికిత్సలు అతిచౌకగా లభించడంతో విదేశీయులు ఇతర రాష్ట్రాలవారు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షకుపైగా విదేశీయులు చికిత్స కొరకు హైదరాబాద్‌కు వస్తున్నారని అంచనా! 2024 లో వైద్యసేవల కోసం భారతదేశానికి వచ్చిన విదేశీయులు 4.64 లక్షలు అయితే అందులో 1.51 లక్షల మంది హైదరాబాదులోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. దేశంలోని మెడికల్ టూరిజంలో హైదరాబాద్ వాటా 30 శాతం పైనే అని చెప్పవచ్చు. 120దేశాల ప్రతినిధులు హాజరయ్యే 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యేమిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్ మెడికల్ టూరిజంనుప్రమోట్ చేయడం జరుగుతున్నది. హైదరాబాదులో తక్కువ ఖర్చుతో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలను మెడికల్ టూరిజంలో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా మిస్‌వరల్డ్ పోటీలకు వచ్చిన పోటీదారులందరితో గచ్చి బౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో వైద్య పర్యాటకంపై ప్రత్యేక సదస్సును నిర్వహించారు. మెడికల్ టూరిజం అభివృద్ధికి హైదరాబాదులో విస్తృతమైన అవకాశాలుండడంతో దీని ఆలంబనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. మెడికల్ టూరిజం అభివృద్ధికొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తూ విదేశీ పేషెంట్లకు అవసరమైన అనువాదకులను ప్రోత్సహించడం,వారు ఏవిధంగాను దోపిడికి గురికాకుండా చూడడం,వారి భద్రతకు అధికప్రాధాన్యత ఇవ్వడం,వారిసంస్కృతికి తగ్గట్టుగా ఆహారం అందేలా చూడడం,వారు ఖర్చు పెట్టే ప్రతి పైసకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తూ ఆచరణలో పెడుతున్నది. మెడికల్ టూరిజంలో అగ్రస్థానంలో ఉండడానికి కావలసిన అన్నిచర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నది. ప్రపంచంలోనే అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్న హైదరాబాద్ మెడికల్ టూరిజంరంగంలో సురక్షితమైన ఆదర్శవంతమైన వనరులతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. మెడికల్‌టూరిజం వలన మన ఆరోగ్య ఆర్థికరంగాలు బలోపేతమవుతున్నవి. హైదరాబాద్ మెడికల్ టూరిజం హబ్‌గా రూపుదిద్దుకోవడం ఆహ్వానించదగిన పరిణామం. ●

# సాగులో కృత్రిమ మేధస్సు రైతుకు సహాయపడేనా?

జి. అజయ్ కుమార్


మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం మూలస్తంభం. ఇది కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా మారింది. అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ ఆశలతో నిండిన జూదంలా మిగిలిపోయింది. అతివృష్టి, అనావృష్టి, మారిన వాతావరణ పరిస్థితులు, ధరల అస్థిరత, నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, మార్కెట్ సమాచారం కొరత వంటి అనేక సమస్యలు రైతు భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్- ఏ ఐ) రూపంలో కొత్త ఆశాకిరణం వ్యవసాయ రంగంలో కనిపిస్తోంది. ఇది రైతుకు, అనుభవజ్ఞానం, ఆధునిక విజ్ఞానం సమన్వయంతో ముందడుగు వేయడానికిదోహదపడుతోంది. వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాలు అధిక పెట్టుబడి, ఖర్చు, అనిశ్చితమైన మార్కెట్ పరిస్థితులు, పంటలపై ముందస్తు సమాచారం, సలహాల లేమి వంటి ప్రధాన సమస్యలు రైతులు సాగులో ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రయత్నంలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు రైతుకు ఎంతో దోహదపడుతాయి. భవిష్యత్తు వాతావరణ అంచనాలు, మట్టిలో పోషకాల విశ్లేషణ,తెగుళ్ల, వ్యాధుల గుర్తింపు, పంటల ఆరోగ్యం పర్యవేక్షణ, నీటి యాజమాన్యం, మార్కెట్ ధరల విశ్లేషణ ఇవన్నీ కచ్చితత్వంతో రైతుకు ముందస్తుగానే సులభంగా, చేరవేసే పరిస్థితిని ఏఐ కల్పిస్తుంది. ఏఐ వ్యవసాయానికి తోడ్పడుతున్న ముఖ్య రంగాలలో వాతావరణ విశ్లేషణ ఒకటి. ఏఐ ఆధారిత పరికరాలు వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ, లాంటి ఎన్నో అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తాయి. దీని ద్వారా సాగు కాలాన్ని నిర్ణయించటం, నీటి నిర్వహణలో ముందస్తు చర్యలు విపత్కర వాతావరణానికి ముందుగానే తగినఏర్పాట్లు వంటివి ఉన్నాయి. అంతే కాకుండా మట్టిలో పోషకాలను కూడా తెలుపుతుంది. స్మార్ట్ సెన్సార్లు, ఏఐ పద్ధతుల ద్వారా మట్టిలో పోషకాల స్థాయిని గుర్తించి, దానికి అనుగుణంగా పంట ఎంపిక చేయడం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చు, పెట్టుబడులు తగ్గించుకోవచ్చు. ఏ ఐ ఆధారిత మొబైల్ యాప్‌లు (ఉదా: ప్లాంటెక్స్) మొక్కల ఫోటోను విశ్లేషించి తెగుళ్ళ, వ్యాధులపై తక్షణ సమాచారాన్ని అందిస్తాయి, తద్వారా త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టవచ్చు. అలాగే డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలను ఏఐ విశ్లేషించి మొక్కల నీటి



అవసరం, పోషక లోపాలు గుర్తించి, సరైన పరిష్కారాలు అందిస్తుంది. అలాగే గత ధరల డేటా ఆధారంగా ఏ ఐ భవిష్యత్తులో వచ్చే ధరలపై అంచనాలను చూపిస్తుంది. ఇది రైతుకు ముందస్తుగా మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించడంలో తోడ్పడుతుంది. అలాగే ఏ పంట వేస్తే మంచి ధరలు పొందవచ్చో ముందుగానే తెలుసుకోవచ్చు. భారత దేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఏఐ సేవలు క్రాపిన్, ఫసల్, దేహత్, అగ్రి నెక్స్ట్ లాంటి కొన్ని దేశీయ సంస్థలు ఏఐ ఆధారిత వ్యవసాయ సేవలును ఇప్పటికే రైతులకు అందిస్తున్నాయి. ఇస్రో ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పంటల పర్యవేక్షణ, గూగుల్ ఎర్త్ ఇంజన్, ఐబియం వాట్సన్ లాంటి అంతర్జాతీయ టెక్నాలజీలు వ్యవసాయ రంగంలో వినియోగంలో ఉన్నాయి. బెంగళూరులోని సంస్థ అభివృద్ధి చేసిన 'కిసాన్ జిపిటీ' దేశీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై పూర్తి సమాచారం అందిస్తోంది. దిగుబడుల పెరుగుదల - సరైన సమాచారం ద్వారా ముందస్తు జాగ్రత్తలతో సాగులో అధిక దిగుబడులు పొందవచ్చు. రసాయన వినియోగం తగ్గింపు - అవసరమైన సమయంలో అవసరమైన చోట మాత్రమే ఆగ్రి ఇన్పుట్స్ ఉపయోగించడంవలన పెట్టుబడి తగ్గించుకోవచ్చు. పంట నష్ట నివారణ - వాతావరణ హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ముందుగానే పంట నష్టనివారణ చర్యలు చేపట్టవచ్చు. ఆర్థిక భద్రత - మార్కెట్ ధరల అవగాహన పరిసరాల రక్షణ - మట్టి, నీరు, జీవ వైవిధ్యం పరిరక్షణ చేపట్టవచ్చు. కొత్త వంగడాల సృష్టిలో కూడా ఏ ఐ తన పాత్ర పోషిస్తుంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పెరుగుతున్నాయి. వీటిని తట్టుకోగల బలమైన వంగడాల అవసరం పెరిగింది. జనరేటివ్ ఏఐ సాయంతో కొత్త వంగడాల డిజైన్ వేగంగా చేయడం అధిక దిగుబడులు, వ్యాధుల నిరోధకత కలిగిన రకాలను అభివృద్ధి చేయడం జన్యు సమాచారం ఆధారంగా తగిన మార్పులు సూచించడం జరుగుతుంది. ఏఐ ద్వారా కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం లోపం ఏఐ సేవల ఖర్చు ఎక్కువగా ఉండడం, గ్రామాల్లో ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ లాంటి మౌలిక వసతుల కొరత స్థానిక భాషల్లో ఏఐ సేవలు అందుబాటులో లేకపోవడం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)అనేది కేవలం సాంకేతిక సాధనం మాత్రమే కాదు, రైతు కష్టానికి విలువను చేకూర్చే మార్గం. ఇది మట్టిని చూడగలిగే మెదడు, పంటను అంచనా వేయగలిగే దృష్టిమార్గం. కృత్రిమ మేధస్సు అనేది రైతుకు ప్రత్యామ్నాయం కాదు అది కేవలం రైతు కష్టాన్ని సులభ తరం చేయడానికి తోడుగా నిలిచే ఒక సాధనం. ఏఐని భవిష్యత్తు ధాన్యాగారంగా భావించి రైతుకు చెరువులో ఉంచాలి. అప్పుడే రైతు ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి చేరుకోగలడు. ●


# 100 మంది మహిళల కిడ్నాప్, ఎగుమతి!

## కలకలం సృష్టించిన శివాలయం లేఖ




**హిస్సార్, జూన్ 1:** హరియాణాలోని శివాలయం లో దొరికిన ఓ రహస్య లేఖలో దేశవ్యాప్తంగా 100మందిని కిడ్నాప్ చేసి పాకిస్థాన్, దుబాయ్‌కి అక్రమ రవాణా చేసినట్లు ఉంది. హిస్సార్‌లోని రెడ్ స్క్వేర్ మార్కెట్‌లోని శివాలయం వద్ద ఆలయ పూజారి సురేశ్‌కు ఈ లెటర్ కనిపించింది. అతడు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. శివాలయం పూజారి సురేశ్ శనివారం ఉదయం 6గంటలకు ఆలయ ద్వారాలు తెరిచినప్పుడు గోధుమ రంగు కవరులో ఒక లేఖ కనిపించింది. దానిని తెరిచి చూశాడు. అందులో సంచనలన విషయాలు ఉన్నాయి. ఆ లెటర్‌పై తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన ఆలకుంట సంపత్ చిరునామా ఉంది. దీంతో పూజారి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు లేఖను స్వాధీనం చేసుకున్నారు. దానిలోని విషయాలను పరిశీలించారు. హిస్సార్, అంబాలా, గురుగ్రామ్, సిర్సా, రేవారి, గంగానగర్, అజ్మీర్, నర్వానా సహా దేశంలోని వివిధ నగరాల నుంచి 80 నుంచి 100 మందిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి దుబాయ్, పాకిస్థాన్ కు విక్రయించినట్లు లేఖలో ఉంది. ఘటన తీవ్రతను గమనించిన పోలీసులు లేఖను సీనియర్ అధికారులకు అందించారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. మేము 2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించాం. ఫతేహాబాద్‌కు చెందిన ఒక కుటుంబం మాకు సహాయం చేసేది. వారు లక్ష్యాలను ఎంచుకుని ప్రేమ లేదా డబ్బు లావాదేవీల ద్వారా ప్రజలను వలలో వేసుకునేవారు." అని గుర్తుతెలియని వ్యక్తి లేఖ రాశారు. హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్, అంబాలా వాసి దిగ్విజయ్, నర్వానాకు చెందిన నవీన్ రోహిలా, గురుగ్రామ్ వాసి అమర్‌నాథ్, ఎల్లనాబాద్ కు చెందిన వినోద్ కుమార్, అమిత్ బాగ్రి, రేవారీకి చెందిన అన్ను గులాటి, గంగానగర్‌కు చెందిన రోహిణి, సన్నీ, అజ్మీర్‌కు చెందిన అంకిత్ శర్మ, సిర్సాకు చెందిన అనూజ్, యాజ్‌పూర్‌కు చెందిన నరేశ్‌ను వేరే దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. ఇందులో ఒకరు పాకిస్థాన్ నుంచి పారిపోయారని కూడా లెటర్‌లో చెప్పారు. మహిళా ముఠా నాయకురాలు పారిపోయిన యువకుడిని పట్టుకుని చంపమని లేదా అతని కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయమని బెదిరిస్తోందన్నారు. ఈలేఖలో హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిస్సార్ లో సుమిత్ అనే పేరు ఉన్న నాలుగైదు మంది కనిపించకుండాపోయినట్లు తేలింది. వారిలో ఎవరు అక్రమ రవాణాకు గురయ్యారో తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కుటుంబాలను సంప్రదించారు. అలాగే అక్రమ రవాణాకు సాయం చేసిన ఫతేహాబాద్‌కు చెందిన కుటుంబం కోసం పోలీసులు వెతకడం ప్రారంభించారు. పాకిస్థాన్, దుబాయ్ వంటి ప్రదేశాలకు అక్రమ రవాణా జరుగుతుందని ప్రస్తావించడం వల్ల దర్యాప్తు సంస్థలు ఈ లేఖను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు చేపట్టడానికి హరియాణా పోలీసులు కేంద్ర సంస్థలను సంప్రదించారు.

అదే సమయంలో లేఖలో పేర్కొన్న వ్యక్తుల అదృశ్యాన్ని ధ్రువీకరించడానికి వారి కుటుంబాలను సంప్రదిస్తున్నారు. లేఖ కవరుపై పేరు ఉన్న వ్యక్తిని కనుగొనడానికి ఫోరెన్సిక్ విశ్లేషణ జరుగుతోందని హిస్సార్ పోలీసు సూపరింటెండెంట్ శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఈ లేఖపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. అతి త్వరలో నిజం అందరికీ తెలుస్తుందన్నారు.



## గాజాపై అర నిమిషంలో 50 బాంబులు!

### మహమ్మద్ సిన్వర్ అంతానికి ఇజ్రాయెల్ పక్కా ప్లాన్

**గాజాసిటీ, జూన్ 1:** హమాస్ టాప్ కమాండర్ మహమ్మద్ సిన్వర్‌ను మట్టుబెట్టడానికి ఇజ్రాయెల్ పక్కా ప్రణాళికతో గత నెల 13న దాడి చేసింది. క్షణాల్లో పదుల సంఖ్యలో బాంబులు ప్రయోగించి హమాస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ధ్వంసం చేసింది. దీనికి సంబంధించిన 3డి విడియోను తాజాగా ఇజ్రాయెల్ బలగాలు విడుదల చేశాయి. ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ ఆస్పత్రి కింద ఈ కమాండ్ సెంటర్ ఉన్నట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. హమాస్ ఉద్దేశపూర్వకంగానే అక్కడ తమ స్థావరాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఆపరేషన్‌ను ఐడిఎఫ్ బలగాలు, ఇజ్రాయెల్ సెక్యూరిటీ అథారిటీ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ దాడికి అత్యంత కచ్చితత్వంతో పనిచేసే ఆయుధాలను వాడినట్లు పేర్కొన్నాయి. ఈ దాడి సమయంలో కేవలం 30 సెకన్లలో 50 బాంబులు హమాస్ కమాండ్ సెంటర్‌పై జారవిడిచారు. ఈ క్రమంలో ఆస్పత్రి భవనం తీవ్రంగా దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకొన్నారు. ఇందుకోసం భారీగా ఇంటెలిజెన్స్ సేకరిం చారు. మరోవైపు ఈ దాడి కారణంగా 30 మంది చనిపోగా. 70 మంది గాయపడినట్లు హమాస్ నేతృత్వంలోని ఆరోగ్య శాఖ వెల్లడించింది.

హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ సోదరుడే మహ్మద్ సిన్వర్. ఆ సంస్థ మిలటరీ వింగ్ సారథి డెయిఫ్ మృతి తర్వాత ఆ బాధ్యతలను మహ్మద్ చేపట్టాడు. తర్వాత తన సోదరుడు యాహ్యా మరణానంతరం హమాస్ టాప్ కమాండర్‌గా ఎదిగాడు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి సూత్రధారిగా ఉన్న యాహ్యాసిన్వర్ గతేడాది మృతి చెందగా.. తాజాగా ఇతడు కూడా హతమయ్యాడు. అంతకుముందు.. హమాస్ అధినేతగా ఉన్న ఇస్మాయెల్ హనియే గతేడాది జూలైలో ఇరాన్‌లోని టెహ్రాన్‌లో జరిగిన బాంబు పేలుడు ఘటనలో హతమైన విషయం తెలిసిందే.

**మానవతా సహాయ కేంద్రం వద్ద ఇజ్రాయెల్ దాడులు:30మంది మృతి:** గాజాపై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేస్తోంది. తాజాగా ఆదివారం గాజాలోని రఫాపై టెల్అవీవ్ భీకర దాడులు చేసింది. ఈ ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రఫాలో గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్ఎఫ్) మానవతా సహాయ పంపిణీ కేంద్రం సమీపంలో ఈ దాడులు జరిగాయి. ఘటన సమయంలో వేలాది మంది పాలస్తీనియన్లు మానవతా సాయం తీసుకోవడం అక్కడ ఉన్నారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ దాడులు జరిపింది. ఇందులో 30 మంది మృతి చెందగా.. 115 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై హమాస్ స్పందిస్తూ.. మానవతా సాయం అందించే పేరుతో ఆకలితో అలమటిస్తున్న పౌరులపై ఇజ్రాయెల్ దళాలు సామూహిక హత్యలకు పాల్పడ్డాయని ఆరోపించింది. దీనిపై టెల్అవీవ్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణకు హమాస్ అంగీకరించిన కొద్ది గంటల్లోనే ఈ దాడులు చోటుచేసుకోవడం గమనార్హం.

2023 అక్టోబరు నుంచి ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగుతున్న పోరులో గాజాలో 54 వేల మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఇటీవల మానవతా సాయాన్ని పరిమితంగా అందించేందుకు ఇజ్రాయెల్ అనుమతిచ్చింది. అయితే, ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం సరిపోదనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అమెరికా 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించింది. దీనికి ఇజ్రాయెల్ ఇప్పటికే అంగీకరించగా హమాస్ కూడా ఒప్పుకుంది. అయితే, కాల్పుల విమరణకు సంబంధించి కొన్ని సవరణలను మాత్రం సూచించింది.



## మాజీ ప్రియుడి లాటరీ డబ్బుతీసుకొని కొత్త బాయ్‌ఫ్రెండ్‌తో పరార్

**రోమ్, జూన్ 1:** ఓ ప్రేమికుడికి దరిద్రం లాటరీ రూపంలో తగిలింది. ప్రైజ్‌మనీ రూ.కోట్లు అందాక ప్రియురాలితో కలిసి హాయిగా ఉండొచ్చని ఊహా ప్రపంచంలో తేలియాడాడు. కానీ, డబ్బు చేతికి వచ్చాక ప్రియురాలి అసలు రంగు బయట పడింది. ఆ లాటరీ సొమ్ముతో సహా పరారై కొత్త ప్రియుడితో సెటిల్ అయింది. ఇప్పుడా భగ్నప్రేమికుడు తన సొమ్ము ఇప్పించాలని కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. వివరాలిలా ఇన్నాయి.. కెనడాలోని విన్నిపెగ్‌కు చెందిన లారెన్స్ కాంపెల్ 2024లో ఒక లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. అయితే.. అందులో అతడు రూ. 30 కోట్లను గెలుచుకున్నాడు. కానీ, తన వద్ద సరైన ఐడి కార్డు, బ్యాంకు ఖాతా లేకపోవడంతో తన ప్రియురాలు క్రిస్టల్ ఆన్ మెక్‌కే వివరాలు సంబంధిత అధికారులకు అందించాడు. ప్రైజ్‌మనీని ఆమె ఖాతాలోకి బదలీ చేయించాడు. అప్పటివరకు అతడితో సన్నిహితంగా ఉన్న ఆమె డబ్బు చేతికి అందిన వెంటనే తన అసలు స్వరూపాన్ని బయటపెట్టింది. మొత్తం డబ్బుతో కొత్త ప్రియుడితో పరారైంది. దీంతో సొమ్ము ఒకడిది.. సోకు ఒకడిది అన్న చందంగా అతడి పరిస్థితి మారింది. ఏ మార్గంలోనూ మాజీ ప్రియుడు తనను సంప్రదించే వీలు లేకుండా జాగ్రత్త పడింది. ఆమె మోసాన్ని గ్రహించిన లారెన్స్ కాంపెల్ కోర్టును ఆశ్రయించాడు. తన డబ్బును తిరిగి ఇప్పించాలని కోరాడు. 'యేడాది నుంచి ఆమెతో రిలేషన్‌లో ఉన్నాను. జీవితమంతా క్రిస్టల్‌తోనే అని నిర్ణయించుకున్నా. కొంత కాలంగా లాటరీ కొనాలని ఆమె నన్ను ప్రోత్సహించింది. అందులో విజేతగా గెలవడంతో ఆమెపై పూర్తి విశ్వాసం ఉంచి తన వివరాలు అధికారులకు ఇచ్చా. ఆ తర్వాత కొంతకాలం నాతో సన్నిహితంగానే ఉంది. ఒకరోజు హోటల్‌కు వెళ్లగా బయటకు వెళ్లిన ఆమె మళ్లీ తిరిగి రాలేదు. డబ్బు చేతికి అందిన వెంటనే నన్ను వదిలి కొత్త ప్రియుడితో వెళ్లిపోయింది. ఎన్ని విధాలుగా ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. దీంతో వేరే దారి లేక న్యాయస్థానాన్ని ఆశ్రయించా' అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## వాష్‌ఆన్ వీల్స్‌తో లక్షాధికారైన మహిళ

### ప్రత్యేకించి అభినందించిన ప్రధాని మోడీ




**చింద్వారా (ఎంపి), జూన్ 1:** మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ టాయిలెట్లు శుభ్రం చేయడం ద్వారా 7 నెలల్లో లక్షాధికారి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా ఆమెను కలిశారు. ఈ క్రమంలో ఆమె సంతోషపడింది. తన వృత్తి గురించి ప్రధాని మోదీకి వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోని మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచేందుకు మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లా యంత్రాంగం ఏడాది క్రితం వినూత్న ఆలోచన చేపట్టింది. టాయిలెట్లను శుభ్రంగా ఉంచేందుకు 'స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్' అనే కార్యక్రమం చేపట్టింది. స్వచ్ఛత సాథీ నేరుగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి మరుగుదొడ్లను శుభ్రం చేస్తారు. వారికి నెలకు రూ.250రూ.300 వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఇస్తాయి. అయితే హరాయ్ గిరిజన బ్లాక్ లోని ధనోరాకు చెందిన అనామిక బెల్వంషి అనే మహిళ స్వచ్ఛతా సాథీ గా పనిచేస్తోంది. ఆమె గత 7 నెలలుగా ఇదే పనిచేస్తూ రూ.2,10,000 గౌరవ వేతనాన్ని పొందింది. భోపాల్‌లోని జంబోరీ మైదానంలో లోక్ మాతా దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా సాధికారత మహా సమ్మేళనంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా యంత్రాంగం వినూత్న ఆలోచన 'వాష్ ఆన్ వీల్స్'ను మోదీ ప్రశంసించారు. అలాగే స్వచ్ఛతా సాథీగా పనిచేస్తూ లక్షాధికారైన అనామికను అభినందించారు. ఆమె అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పని పట్ల ఆమెకున్న ఉత్సాహం, అంకితభావాన్ని ప్రశంసించారు. 7నెలల్లోనే లక్షాధికారి అయిన అనామిక వాష్ ఆన్ వీల్స్ ఆవిష్కరణను మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ పటేల్ 2024 సెప్టెంబర్ 26న చిండి గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ ఆవిష్కరణ కింద మొత్తం 27,228 మరుగుదొడ్లను శుభ్రం చేశారు. వాటిలో 19,331 వ్యక్తిగత మరుగుదొడ్లు. స్వచ్ఛతా సాథీలు నెలకు రూ.25 వేల వరకు సంపాదిస్తున్నారు. అయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వాష్ ఆన్ వీల్స్ ఆవిష్కరణను అమలు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా అధికారి అగ్రిమ్ కుమార్ నేతృత్వంలో ఒక రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వాష్ ఆన్ వీల్స్ పనితీరును పరిశీలిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల మరుగుదొడ్లు క్రమం తప్పకుండా శుభ్రం చేసి ఉండవు. ఈ సమస్యను పరిష్కరించడానికి, మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లా యంత్రాంగం ఒక ఆవిష్కరణ చేసింది. స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్స్ ప్రచారాన్ని ప్రారంభించింది.

## నా బహిష్కరణకు కొందరి కుట్రలే కారణం: తేజ్‌ప్రతాప్ యాదవ్



**పాట్నా,జూన్ 1:** రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ను పార్టీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరించిన వైనంపై తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. తన తల్లిదండ్రులు లాలూ ప్రసాద్, రబ్రీ దేవిని ఉద్దేశించి సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ చేశారు. నా ప్రాణమైన అమ్మానాన్నా మీరే నా ప్రపంచం. దేవుడి కంటే మీరే గొప్ప నాకు. మీ ఆదేశాలే నాకు శిరోధార్యం. మీరుంటే నాకు అన్నీ ఉన్నట్లే లెక్క. మీ ప్రేమ, నమ్మకం మాత్రమే నాకు కావాలి. నాన్న లేకపోతే ఈ పార్టీయే (ఆర్జేడీ) లేదు. అమ్మానాన్న మీరు ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలి. పార్టీ, కుటుంబం రెండింటి నుంచి తనను బహిష్కరించడానికి కుట్రలు కూడా కారణమని తేజ్ ప్రతాప్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తమ కుమారుడు వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించేలా చేస్తున్న చర్యలు, సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న సమష్టి పోరాటాన్ని బలహీనపరుస్తున్నాయని లాలూ స్పష్టం చేశారు. తేజ్ ప్రతాప్ ప్రవర్తన కుటుంబ విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా లేదని పేర్కొన్నారు. ఈ కారణాల వల్ల అతడిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. ఇకపై తేజ్ ప్రతాప్‌కు పార్టీలో, తమ కుటుంబంలో స్థానం లేదని వెల్లడించారు. ఇటీవలే తేజ్‌ప్రతాప్ ఫేస్‌బుక్‌లో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నానంటూ పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో లాలూ ఈ చర్యలకు ఉపక్రమించారు. భార్యతోనూ విభేదాలుకాగా, ఈ నిర్ణయంతో తేజ్ ప్రతాప్‌కు సంబంధించిన గత వివాదాలు కూడా మళ్లీ తెరపైకి వచ్చాయి. మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యతో అతడి పెళ్లి జరిగింది.

కానీ పెళ్లైన కొన్ని నెలల్లోనే ఆమె విడాకులు కోరారు. కొన్నాళ్ల క్రితం తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు కనిపించింది. ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ఉంది ఆ పోస్టులో. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపారు. ఇది కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దీనిపై ఆయన ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు తేజ్ ప్రతాప్ యాదవ్. తన సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయ్యిందన్నారు. తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఎవరో ఇలాంటి పోస్టు చేశారని ఆరోపణలు గుప్పించారు. ఆ ఫొటో సైతం ఎడిట్ చేసిందని స్పష్టం చేశారు.

## బంగ్లా మాజీ పిఎంపై మరో నేరాభియోగం



**ఢాకా, జూన్ 1:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అక్కడి ప్రాసిక్యూటర్లు మరో నేరాభియోగాన్ని నమోదు చేశారు. 2024లో విద్యార్థుల ఉద్యమాన్ని ఆమె క్రూరంగా అణచివేయాలని చూసినట్లు పేర్కొన్నారు. భద్రతా దళాలు, తన పార్టీ సభ్యులు ఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు చర్యలు తీసుకోవాలని హసీనా నేరుగా ఆదేశించినట్లు గుర్తించామన్నారు. ఇందుకు సంబంధించిన ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్లు, విడియో ఆధారాలున్నాయని చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం ఆదివారం పేర్కొన్నారు. దీనికి 81 మందిని సాక్షులుగా ఉన్నారని ఆయన చెప్పారు. దేశంలో సంక్షోభ సమస్యలో భద్రతా దళాలు తీసుకొన్న చర్య లకు నాటి దేశాధినేతగా హసీనాదే బాధ్యత అని తాజుల్ చెప్పారు. ఆమె చేపట్టిన అణచివేత కార్యక్రమంలో దాదాపు 1500 మంది మరణించగా 25,000 మంది గాయపడ్డారు. గతేడాది బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగడంతో ఆ దేశ ప్రధాని పదవికి హసీనా రాజీనామా చేశారు. దాదాపు 15 యేళ్లపాటు ఆమె దేశాన్ని పాలించారు. గత ఆగస్టులో ఆమె ఢాకాను వీడి న్యూఢిల్లీకి చేరుకొన్నారు. నాటి నుంచి ఆమె అక్కడే ఆశ్రయం పొందారు. బంగ్లాదేశ్‌లో ప్రధాన సలహాదారుగా యూనస్ నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వరుసగా హసీనాపై కేసులను బనాయిస్తోంది. ఆమె కుటుంబసభ్యులపై పలు ఆరోపణలు వచ్చాయి. మరోవైపు ఆమెపై ఇప్పటికే 100కుపైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ ఆమెపై అరెస్టు వారెంటు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది.

## జగన్నాథ రథానికి సుఖోయ్ జెట్ టైర్లు



**పూరి, జూన్ 1:** భారత ప్రధాన ఫైటర్ జెట్ అయిన సుఖోయ్30 కోసం తయారు చేసిన యుద్ధ విమానం టైర్లను జగన్నాథుడి రథ చక్రాలుగా వాడనున్నారు. ఈ విషయాన్ని కోల్‌కతా లోని జగన్నాథ మందిరం నిర్వాహక సంస్థ అయిన ఇస్కాన్ వెల్లడించింది. గతంలో ఈ ఆలయంలోని స్వామివారి రథానికి బోయింగ్ విమానం టైర్లు వినియోగించేవారు. అయితే గత 15 ఏళ్లుగా వాటిని కొనుగోలు చేయడం ఇస్కాన్‌కు సాధ్యం కాలేదు. గత ఏడాది ఈ రథం టైర్‌లలో సమస్యలు మొదలయ్యాయి. దాంతో ఇస్కాన్ నిర్వాహకులు సుఖోయ్30 ఫైటర్ జెట్‌కు వినియోగించే టైర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని కోల్‌కతా ఇస్కాన్ ప్రతినిధి రాధారమన్ దాస్ వెల్లడించారు. తాము ఆ టైర్లకు ఆర్డర్ పెట్టడంతో యుద్ధ విమానం టైర్లతో అవసరం ఏంటని సదరు కంపెనీ కూడా ఆశ్చర్యపోయిందని రాధారమన్ దాస్ చెప్పారు. వారికి రథం సమస్యను వివరించి, ఆలయానికి ఆహ్వానించి పరిశీలించాలని కోరామని తెలిపారు. దాంతో వారు తమకు నాలుగు టైర్లు విక్రయించేందుకు అంగీకరించారని చెప్పారు. తాజాగా వాటిని రథానికి అమరుస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వామివారు సుఖోయ్ కోసం తయారు చేసిన టైర్లు అమర్చిన వాహనంపై ఊరేగుతారని వెల్లడించారు. దాంతో స్వామివారికి దాదాపు 48 ఏళ్ల తర్వాత కొత్త చక్రాలు లభించినట్లైంది. జగన్నాథ రథం గంటకు 1.4 కిలోమీటర్ల వేగంతో నడుస్తుందని పేర్కొన్నారు. సుఖోయ్ టైర్లు గంటకు 280 కిలోమీటర్ల వేగాన్ని కూడా తట్టుకోగలవని ఆలయ నిర్వాహకులు చెప్పారు.

## ఆపరేషన్ సిందూర్ వ్యాఖ్యలపై లాస్టూడెంట్ శర్మిష్ఠపనోలి అరెస్టు



**కోల్‌కత్తా, జూన్ 1:** ఆపరేషన్ సింధూర్ సమయంలో సోషల్‌మీడియాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలున్న విడియోను పోస్టుచేసిందన్న అభియోగాలతో 22 ఏళ్ల న్యాయవిద్యార్థిని శర్మిష్ఠ పనోలిని గురుగ్రామ్‌లో అరెస్టు చేసిన కోల్‌కత్తా పోలీసులు కోర్టులో హాజరుపరచగా 14 రోజులు జ్యూడిషియల్‌కస్టడీ విధించడంతో జైలుకు తరలించారు. కోల్‌కత్తాలోని ఆనంద పూర్‌ప్రాంతానికి చెందిన శర్మిష్ఠ పనోలి పూణెలో న్యాయ యూనివర్సిటీలో నాలుగో ఏడాది చదువుతోంది. లింక్డిన్‌ప్రొఫైల్‌లో ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 94 వేలమంది ఫాలో వర్లున్నారు. రాజకీయాలపై తనదైనశైలిలో వ్యాఖ్యలుజోడించి తన వ్యూస్ బలంగా చెపుతుడంతో పాపులర్ అయిపోయింది. ఆపరేషన్ సింధూర్‌పై బాలివుడ్ ప్రముఖుల మౌనం ఆమె ప్రశ్నించింది. ఈ విడియోపై భారీ ఎత్తున విమర్శలు రావడంతో ఆమె తన పోస్టులు, రీల్స్ ను తొలగించి క్షమాపణలు చెప్పింది. అయితే శర్మిష్ఠను అరెస్టుచేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు ఆమెను అరెస్టుచేసి కోర్టులోప్రవేశపెట్టారు. ఆమెకు నోటీసులు జారీచేసినా కుటుంబ సభ్యులకు లీగల్ నోటీసులు ఇచ్చినా హాజరు కాలేదని, కటుంబంతో కలిసి ఎక్కడికో వెళ్లిపోయారని పోలీసులు కోర్టుకు నివేదించారు. దీనితో కోల్‌కత్తాకోర్టు శర్మిష్ఠ అరెస్టుకు వారంట్ జారీచేయడంతో ఆమె గురుగ్రామ్‌లో ఉన్నట్లు ట్రాక్‌చేసిన పోలీసులు అరెస్టుచేసారు. అన్ని డిజిటల్ ఆధారాలు రికవరీచేసారని, కస్టడీ అవసరంలేదని శర్మిష్ఠ న్యాయవాది చేసిన వాదనను కోర్టు తిరస్క రించింది. కాగా ఈమె అరెస్టుపై డచ్ ఎంపి గీర్ట్ వైల్డర్స్ స్పందించారు. సోషల్‌మీడియా పోస్టుతో ఆమెను అరెస్టు చేయడం సరికాదన్నారు. వాక్ స్వేచ్ఛకు ఇది భంగం కలిగించడమే అన్నారు. శర్మిష్ఠను శిక్షించవద్దన్నారు. ఆమె విడుదలకు ఆదేశించాలని ఆయన ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసారు.

## జ్యోతి పాక్ పర్యటనకు సిఎం అల్లుడు స్పాన్సర్!



**తిరువనంతపురం, జూన్ 1 :** భారత సైన్యానికి చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థలకు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్టు చేశారు. ఆమె కేరళ పర్యటనపై ఆ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె సురేంద్రన్ సంచలన ఆరోపణలు చేశారు. కేరళ పర్యాటక శాఖ మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ నేతృ త్వంలో జ్యోతి మల్హోత్రా పర్యటనకు టూరిజం డిపార్ట్‌మెంట్ స్పాన్సర్ చేసిందని సురేంద్రన్ ఆరోపించారు. మహ్మద్ రియాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అల్లుడని, ఆయన నేతృత్వంలోని కేరళ పర్యాటక శాఖ పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కన్నూర్ ట్రిప్‌కు స్పాన్సర్ చేసిందని చెప్పారు. 'టూర్‌లో ఆమె ఎవరిని కలిసింది, ఎక్కడికి వెళ్లింది, అసలు ఆమె అజెండా ఏంటి, పాక్‌తో సంబంధాలు ఉన్న వ్యక్తికి కేరళలో రెడ్ కార్పెట్ ఎందుకు వేశారు?' అని సురేంద్రన్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌లో ప్రశ్నించారు.

## రైల్వేట్రాక్‌పై కూలిన వంతెన: ఏడుగురు మృతి, 30మందికి గాయాలు




**మాస్కో, జూన్ 1:** రష్యాలోని ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఘోరప్రమాదం జరిగింది. పశ్చిమ బ్రయాన్స్క్ ప్రాంతంలో రైల్వేట్రాక్‌పై వంతెన కూలిపోయింది. అదే సమయంలో మాస్కో నుంచి క్లిమోవ్‌కు వెళుతున్న ప్యాసింజర్‌రైలు పట్టాలు తప్పి ఏడుగురు మరణించారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో రైలు లోకోపైలట్‌కూడా ఉన్నట్లు ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ జోగోమాజ్ తెలిపారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ హుటాహుటిన ప్రమాద స్థలానికిచేరుకుని సహాయక చర్యలుచేపట్టాయన్నారు. ఫెడరల్ హైవే సమీపంలో రైలు పట్టాలు తప్పిందని అన్నారు. ప్రభుత్వ వర్గాలు షేర్‌చేసిన ఫోటోల్లో రైలుపై వంతెన కాంక్రీట్ ముక్కలు పడిపోవడంతో బోగీలు చెల్లాచెదురయ్యాయి. అయితే బ్రిడ్జి ప్రమాదవశాత్తూ కూలిందా లేక ఎవరైనా పేల్చివేసారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వంతెనను ఉద్దేశ్యపూర్వకంగా పేల్చివేసి ఉండవచ్చని స్థానిక మీడియా సంస్థలు వెల్లడించాయి. అయితే ఇప్పటివరకూ ఉక్రెయిన్ ఈ బ్రిడ్జి కూలిపోవడంపై స్పందించలేదు.

## బాలికపై ఆరుగురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడి

**బెంగళూరు, జూన్ 1:** బాలికపై ఆరుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వీడియో రికార్డ్ చేసి ఆమెను బ్లాక్‌మెయిల్ చేశారు. మరోసారి ఆ బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. మళ్లీ బెదిరించడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కర్ణాటకలోని బెలగావిలో ఈ సంఘటన జరిగింది. 15 ఏళ్ల బాలికను ఆమె స్నేహితుడు ఆరు నెలల కిందట బెలగావి శివార్లలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లాడు. తన స్నేహితులతో కలిసి ఆ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశారు.కాగా, ఈ వీడియోతో బాలికను ఆ వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేశాడు. అక్కడకు రాకపోతే వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించాడు. మళ్లీ ఆ ప్రాంతానికి ఆమెను రప్పించాడు. తన స్నేహితులతో కలిసి గ్యాంగ్ రేప్‌నకు పాల్పడ్డాడు. మరోసారి దీనిని రికార్డ్ చేశాడు. పదేపదే ఆమెను బెదిరించసాగాడు. మరోవైపు విసిగిపోయిన ఆ బాలిక మే 31న పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆ వెంటనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా నలుగురు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పొందండి

## ఎమ్మెల్యే రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వం లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పొందటానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, ఆ బాధలన్నీ తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు ప్రజలు పొందటానికి పంపిణీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించారని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని 25వ వార్డులోని 37 వ రేషన్ షాపులో ఆదివారం రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు ఇబ్బంది లేకుండా సరుకులు పంపించేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచమన్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు,దివ్యాంగులకు డీలర్ ద్వారా ఇంటి వద్దకే రేషన్ తీసుకుని సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జంగారెడ్డిగూడెంలోని రేషన్ షాపుల లబ్ధిదారులైన దివ్యాంగులు, వృద్ధులు ఇళ్లకు స్వయంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ వెళ్లి రేషన్ సరుకులు అందజేశారు. మండలం లోని చెక్ర దేవరపల్లి గ్రామంలో కూడా రేషన్ షాపు ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి,తహసిల్దార్ స్లేవా జోజి ,మున్సిపల్ కమిషనర్ ర్ కె.వెంకటరమణ, పట్టణ, మండల టిడిపి అధ్యక్షులు రావూరి కృష్ణ ,సాయిల సత్యనారాయణ, నూతన పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,టిడిపి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణ రావు,పరిమి సత్తిపండు, షేక్ ముస్తఫా, నంబూరి రామచంద్రరాజు, షేక్ యాకూబ్ , చిట్టి బోయిన రామలింగేశ్వర రావు, తూటికుంట రాము, సివిల్ సప్లయిస్ డి టి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు ఉక్కుర్తి సీతారాం ,తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ వద్దు..ఆరోగ్యమే ముద్దు

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..



**ఏలూరు ప్రభాతవార్త :** ఆదివారం నషాముక్త్ భారత్ అభియాన్, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ, పోలీస్, ఎక్సైజ్, ఈగిల్ టీమ్, వైద్య ఆరోగ్యశాఖ, సంయుక్త ఆధ్వర్యంలో వట్లూరు సర్. సి.ఆర్.ఆర్. మహిళా కళాశాల నుండి ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన 5కె వాక్ థాన్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. వాక్ థాన్ లో సుమారు 600 మందికి పైగా వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్ సిసి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పొగాకు రహిత సమాజానికి కృషి చేద్దామని ఏర్పాటు చేసిన సిగ్నేచర్ బోర్డుపై జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంతకాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు 1972 స్టేట్ టోల్ ఫ్రీ నెంబరు, నేషనల్ టోల్ ఫ్రీనెంబరు 14446 లకు అందించాలని కోరారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడేసేందుకు డి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లాలో యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు. జూన్, 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందర్భంగా జూన్, 1వ తేదీ నుండి జూన్, 26వ తేదీ వరకు మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్,26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా చేసే వారిపై కఠినమైన శిక్షలు పడేలా కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని, ప్రజలను ప్రధాన భాగస్వాములను చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహన కల్పించుకుని దానిని ఇతరులకు తెలియజేయాలని సూచించారు. ఈ నెల 26 వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థి దశలో అవగాహన కల్పించాలన్నారు. తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యాసంస్థల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన వారికి, వినియోగించిన వారికి ప్రత్యేక సెక్షన్ ల ద్వారా శిక్షలు ఉంటాయనే విషయాన్ని పోలీస్, సంబంధిత శాఖలు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి సరఫరాను నియంత్రించేందుకు ఎక్సైజ్, పోలీస్ తదితర శాఖలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2019 నుండి 2024 వరకు గంజాయి, డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయకపోగా రాష్ట్రాన్ని డ్రగ్స్ కేంద్రంగా మార్చారన్నారు. రాబోయే రోజుల్లో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా



తీర్చిదిద్దేందుకు అధికారం చేపట్టిన 45 రోజుల్లో అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు.

**వాక్ థాన్ లో ప్రతిభ కనపరిచిన వారికి మెడల్స్ బహుకరణ..**

వాక్ థాన్ కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనపరిచిన 5 మంది పురుషులకు, 5 మంది మహిళలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మెడల్స్ బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ నక్కా సూర్యచంద్రరావుకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మెడల్ బహూకరించారు. దీనితోపాటు పురుషుల విభాగంలో ఎం.సిహెచ్ రాజు, ఎస్. భార్గవ్, డి. నరేంద్ర బాబు, ఎక్సైజ్ శాఖకు చెందిన డి. శ్రీనివాసు, జి.ఎస్.కె. ధనరాజు లకు, మహిళల విభాగంలో కె.పి.డి.టి. స్కూల్ కు చెందిన విద్యార్థినీలు జి. భవ్య వర్షిణి, సిహెచ్. లావణ్య, సెయింట్ థెరిస్సాకు చెందిన యం. జాహ్నవి ప్రియ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సిహెచ్. సూర్యచక్రవేణి, వి. మల్లికలకు కలెక్టర్ మెడల్స్ ను అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివ రామ్మూర్తి, డిఎస్డిఓ శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్, మున్సిపల్ కమీషనరు ఎ. భానుప్రతాప్, ఎ.ఆర్ డిఎస్పీ శేఖర్, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనరు పాండురంగారావు, డిసిపివో సూర్యచక్రవేణి, ఎన్.సిసి కమాండెంట్ ప్రదీప్ యాదవ్, రెడ్ క్రాస్ ప్రతినిధులు మేతర అజయ్ బాబు, ఎన్ సిసి విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేవా భావంతో డీలర్లు రేషన్ పంపిణీ చేయాలి....




**పాలకొల్లు ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇకనుంచి రేషన్ దుకాణాల వద్ద పంపిణీ జరిగే రేషన్ సరుకులను సేవాభావంతో డీలర్లు అందజేయాలని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు లు తెలిపారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరిగిన,తూకం లో తేడాలు ఉన్న, ఎటువంటి ఫిర్యాదు వచ్చిన సంబంధిత డీలర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామంలో రేషన్ దుకాణమును ఇరువురు మంత్రులు ప్రారంభించారు. నియోజకవర్గంలో బియ్యంతో పాటు మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, అవినీతికి తావు లేకుండా కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా అమలవుతుందన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు ఇకనుంచి రేషన్ దుకాణాల్లోనే నిత్యవసర సరుకులు అందేలా వెసులుబాటు తీసుకొచ్చామన్నారు. గత జగన్ ప్రభుత్వంలో వ్యాను ద్వారా ఇంటి వద్దకే సరుకులు పంపిణీ విధానం అమలకు నోచుకోలేదన్నారు. వ్యాను ను ఒక సెంటర్లో నిలిపి అక్కడే అందరికీ పంపిణీ జరిగేది. రాకపోతే ఎగ్గొట్టేవారన్నారు.సరుకులు తీసుకోవాలంటే పనులు మానుకొని వ్యాను కోసం ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వచ్చేదని ఇక అటువంటి బాధలు ఉండవన్నారు.గత ప్రభుత్వంలో రేషన్ వ్యానుల పేరుతో బియ్యం అక్రమాలతోపాటు కోట్లాది రూపాయలు పక్కదోవకు మళ్లించారన్నారు. చంద్రబాబు పేదలు మధ్యతరగతి వర్గాలకు ఎటువంటి బాధలు ఉండకూడదని రేషన్ దుకాణాల్లోనే సరుకులు పంపిణీకి నిర్ణయం తీసుకున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ విధానంతో రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని చెప్పారు. నేటి నుంచి రేషన్ దుకాణాల్లోసరుకులు ఎప్పుడు కావాలంటే అప్పుడే తెచ్చుకోవచ్చన్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేస్తామన్నారు.రాష్ట్రంలో 29 వేల 796 చౌక ధరల దుకాణాల ద్వారా కోటి 46 లక్షల మందికి సరుకుల లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులను గత టిడిపి ప్రభుత్వం లోనే జరిగాయని గత ప్రభుత్వ ఐదేళ్లలో రూపాయి పని నోచుకోలేదు అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో జరుగుతాయి అంటూ హామీ ఇచ్చారు. మా ఊరు భగ్గేశ్వరం- మంత్రి శ్రీనివాస వర్మ. మా ఊరు భగ్గేశ్వరం. నా తండ్రి ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగారు. ఉద్యోగంలో ఇచ్చిన భీమవరంలో స్థిరపడ్డాం. మా తాత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఏడేళ్లు జైలు శిక్షను అనుభవించారు. భగ్గేశ్వరం బాపిరాజుగా పేరు పొందారంటూ గ్రామం తో ఉన్న అనుబంధాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు. మా తాత, నాన్నల స్ఫూర్తితో ఈ ఊరి అభివృద్ధికి మంత్రి రామానాయుడు తో కలిసి పూర్తి సహకారం అందిస్తానంటూ హామీ ఇచ్చారు. ప్రధానంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు తాగునీరు, రోడ్లు, డ్రైన్లు వంటి వాటికి ప్రాధాన్యతను ఇస్తానన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గ ఎమ్మెల్యేలలో మంత్రి రామానాయుడు ముందుంటారని నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజలతో మమేకమై నిరంతరం పనిచేస్తారని కితాబిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో వైసిపి ప్రభుత్వం లో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా శ్రీ పద్మ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని, బోనం చినబాబు , ఎర్రం శెట్టి పద్మారావు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాస్ కాసకోటి వీరభద్రరావు, నిల్ల వీరభద్రం దొంగ బాబాయి, కుక్కలు దుర్గాప్రసాద్, కుక్కలు సత్యనారాయణ, పెచ్చెట్టి నాని, అంద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభిద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## మహిళా పక్షపాతి చంద్రబాబు నాయుడు

## కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, జూన్ 1(ప్రభాత వార్త): మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే విధంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో తణుకు మండలం వేల్పూరు గ్రామంలో ఆదివారం ప్రారంభించిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 46 వేల యూనిట్లు ప్రారంభించి మొదటి దశలో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. తణుకు నియోజకవర్గంలో మొదటి దశలో 650 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తణుకు నియోజకవర్గంలో తణుకు మున్సిపాలిటీతో పాటు ఇరగవరం, అత్తిలి, వేల్పూరు గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పాదర్శికంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో మహిళలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రణాళికలు చేసినట్లు వెల్లడించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వం కుట్టు మిషన్లు అందజేసి ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా వారికి ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. కేవలం మొక్కుబడిగా కాకుండా శిక్షణలో అన్ని మెలకువలు తెలుసుకొని దేశ విదేశాల్లో



రాణించే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. 90 రోజులపాటు అందించే శిక్షణను సద్వినియోగం చేసుకొని మహిళలు రాబోయే రోజుల్లో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరింత మందికి ప్రభుత్వం శిక్షణ అందజేసి వారికి అన్ని విధాలుగా సహకరిస్తుందని ఎమ్మెల్యే రాధాకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**ఏలూరు ప్రభాత వార్త** :గృహ నిర్మాణశాఖ అధికారులతో టీసీ నిర్వహించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థ ధి ఏలూరు జిల్లాలో జూన్ నెల 15 వ తేదీ వరకు ఆప్షన్ 3 ఏజెన్సీ వారిగా ఇండ్ల నిర్మాణ లక్ష్యాలను సంబంధిత అధికారులకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి నిర్దేశించారు.ఆదివారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా హౌసింగ్ సిబ్బంది హౌసింగ్ లేఅవుట్ నందు ఉన్న ఆప్షన్ 3 ఏజెన్సీల గృహ నిర్మాణ ప్రగతిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా చేశారు. ఏలూరు నుంచి జిల్లా గృహ నిర్మాణ అధికారి, పలువురు హౌసింగ్ ఇంజనీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్ త్రీ కింద 18,849 ఇళ్లు నిర్మించవలసి ఉండగా,ఇప్పటి వరకు 3,225 ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారన్నారు.రూఫ్ లెవెల్,రూఫ్ కాస్ట్ కు చేరుకున్న ఇళ్లను ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.జూన్ నెల 15 వ తేదీ వరకు ఆప్షన్ 3 ఏజెన్సీ వారిగా ఇండ్ల నిర్మాణ లక్ష్యాలను నిర్దేశించారు. సదరు లక్ష్యాలను పూర్తి చేయుటకు గృహ నిర్మాణ సిబ్బంది సకాలంలో మెటీరియల్స్,బిల్లులు అందచేయవల సిందిగా మంత్రి ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణ, ఈ స్థాయిలో హౌసింగ్ ఇంజనీర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక 1100 మీకోసం వివరాలు తెలుసుకోండి



భీమవరం జూన్ 1(ప్రభాతవార్త : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జూన్ 2 సోమవారం జిల్లా స్థాయితో పాటు డివిజనల్, మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి తెలిపారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చ న్నారు. అదే విధంగా అర్జీదారులు అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం. ఏపీ.గవర్నమెంట్.ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి స్థితికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా తెలిపారు.

# నేడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఆఫీస్ దగ్గర ధర్నా



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల రెండో తేదీన సోమవారం ప్రజాసమస్యల పరిష్కారం కోసం కమిషనర్ నిర్లక్ష్యంనకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఆఫీసులను కాపాడడంలో విఫలమైనందున ధర్నా నిర్వహిస్తున్నామని చింతలపూడి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య ఆదివారం మీడియాకు తెలిపారు. స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో విఫలం, ఆస్తులు కాజేసిన వ్యక్తులపైన క్రిమినల్ కేసులు పెట్టకపోవడం,మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రోడ్లు మరమ్మత్తులు చేయించకపోవడం, వీధిలైట్లు సామగ్రి ఉన్నప్పటికీ వాటిని వెలిగించకపోవడం, వర్షాకాలంలో వస్తున్నప్పటికీ డ్రైనేజీలు పూడికలు తీయించకపోవడం రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్న చర్యలు తీసుకొనక పోవడం తదితర సమస్యలతో కలిసి వాటి పరిష్కారం నిమిత్తం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ధర్నా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ధర్నాను జయప్రదం చేయటానికి జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు,శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్య పరిష్కారమును కూటమి ప్రభుత్వంలోని జనసేన పార్టీ ప్రప్రథమంగా ధర్నా చేపట్టడం విశేషం.

# శ్రీ కరాటం జలాశయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం కొంగువారి గూడెం లోని శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ జలాశయం అభివృద్ధికి సాగునీరు అందించటానికి నిరంతరం కృషి చేస్తానని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. జలశాయం గేట్లకు మరమ్మత్తుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ సునీత, తహసిల్దార్ స్లేవా జోజి, జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి నాయకులు రావూరి కృష్ణ,పరిమి సత్తిపండు,కొండ్రెడ్డి కిషోర్ చక్రదేవరపల్లి సర్పంచ్ సాయిల సత్యనారాయణ పలువురు కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# చౌక డిపో వ్యవస్థకు ఆద్యుడు ఎన్టీఆర్...

## పాత విధానమే పేదలకు సరైనది - టిడిపి ఇన్చార్జ్ రామరాజు



**నరసాపురం ప్రభాతవార్త :** ప్రజలకు చౌక డిపోల ద్వారా సరుకులు ఇస్తూ కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని నర్సాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పి రామ రాజు అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం పేదలకు కూలీలకు ఎంతో ఇబ్బందిగా ఉండేదని కూటమి ప్రభుత్వం గుర్తించి తిరిగి పాత వ్యవస్థను పునః రిద్ధరించడానికి జరిగిందన్నారు. రేషన్ తీసుకోవాలంటే వాహనం వచ్చే సమయంలో కూలీ నాలి వదులుకొని రావాల్సి వచ్చేదన్నారు. ఈ విధానాన్ని పూర్తిగా అధ్యయనం చేసి కూటమి ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఉండే విధంగా తిరిగి షాపులను పునరుద్ధరించడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తో కలిసి ఆయన డీలర్ షాపులను ప్రారంభించారు. వెను తిరిగిన చైర్ పర్సన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణ రామరాజు మీడియాతో మాట్లాడుతూ జగన్ అమలు చేసిన విధానాలను దు య్యబట్టడంతో మీడియా ముందు నుండి వెనదిరిగారు. ఆమె ప్లేస్ లోకి టిడిపి నాయకురాలు రాజ్యలక్ష్మి వచ్చి చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు. జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు టిడిపి పట్టణ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ కౌన్సిలర్లు సర్పంచ్లు పాల్గొన్నారు.



# డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

## ప్రభుత్వ విప్ నాయకర్





**నరసాపురం ప్రభాతవార్త :** నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మరియు తెలుగుదేశం పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు నిత్యవసర సరుకుల పంపిణీ పునః ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు మళ్లీ నాణ్యమైన మరియు సకాలంలో సరుకులు అందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా, బొమ్మిడి నాయకర్ పునః ప్రారంభమైన రేషన్ షాపులు షాప్ నెం: 62 అంతర్వేది దుర్గావరలక్ష్మివాటర్ వర్క్స్ రోడ్, నరసాపురం టౌన్ షాప్ నెం35 వలవల వేంకటేశ్వర్లు కరింశెట్టిపాలెం, తూర్పు తాళ్ళు, షాప్ నెం కారుమూరి నరసింహ రావు, హైవే రోడ్, మొగల్తూరు. డీలర్ షాపులను నాయకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ బర్రె వెంకట్రమణ ఎమ్మార్వో ఐ వి సత్యనారాయణ కూటమి నాయకులు,వీరమహిళలు,కౌన్సిలర్లు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు. రేషన్ సరుకుల పంపిణీ తిరిగి ప్రారంభం కావడం పట్ల ప్రజలు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

# సుపరిపాలన అంటూ ఏడాదిగా ప్రగల్భాలు

## మండిపడ్డ మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు

తణుకు, జూన్ 1(ప్రభాత వార్త): సంపద సృష్టిస్తామని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు ప్రజలనెత్తిన విద్యుత్ బిల్లుల మోత మోగిస్తున్నారని, కూటమిని గెలిపిస్తే ఉద్యోగాలిస్తామని ఇప్పుడు ఉన్న ఉద్యోగాలు తొలగించారని మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఇదేనా ఏడాది కాలం సుపరిపాలన అని మండిపడ్డారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిన చంద్రబాబు తన మార్కు రాజకీయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చూపిస్తూ వెన్నుపోటు పొడిచారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కూటమి పేరుతో చేసిన పాలన ఏడాదిపాటు విధ్వంసం, నరమేధం, దాడులు, కేసులు తప్ప మరొక్కటి లేదంటూ విమర్శించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో విరాజిల్లిన అమ్మ ఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, వసతి దీవెన, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాలను కూటమి ప్రభుత్వం రాగానే తొలగింపచేసి ప్రజల నడ్డివిడిచారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 750 మెడికల్ సీట్లను అవసరం లేదని వెనక్కి పంపించేశారని, గత ప్రభుత్వ హయాంలో సాధించుకున్న మెడికల్ కళాశాలలను సైతం ప్రైవేటు పరంగా మార్చేస్తున్నారని విమర్శించారు. నయవంచన పాలనకు చంద్రబాబు అంబాసిడర్‌గా ఉంటారని ఎద్దేవా చేశారు. రేషన్ బళ్లను నిలిపివేసి ఎండీయూ ఆపరేటర్లందరినీ రోడ్డుకు ఈడ్చారని, రేషన్ దుకాణాల వద్ద మరల క్యూలో నిల్చునే పరిస్థితితోపాటు బియ్యం మూటలను ఇంటికి మోసుకుని వెళ్లే రోజులను తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రమంతా ఒక ఎమ్మెల్యేని మించి మరొక ఎమ్మెల్యే మద్యం, పేకాట, క్రికెట్ బుకీలే ఆదాయ వనరుగా మార్చుకుని మహిళల మంగళసూత్రాలను కూడా అమ్మించే పరిస్థితికి తీసుకువచ్చారని ఘాటు విమర్శలు చేశారు. ఏడాది పాలనలో వ్యవస్థలన్నిటినీ నిర్వీర్యం చేశారని, ముఖ్యంగా విద్యావ్యవస్థలో గత జగన్ హయాంలో మొదటి స్థానాన్ని ఆక్రమించిన ఏపీ నేడు 18వ స్థానానికి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 4న వెన్నుపోటు దినం.. కూటమి ఏడాది పాలనలో పింఛను రూ. వెయ్యి పెంపు తప్ప మరే హామీ



నెరవేర్చకపోవడంతో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా గుర్తించి ఆయా నియోజకవర్గాల పరిధిలో తహసిల్దార్లకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈనెల 4వ తేదీకి ఏడాది పాలన పూర్తవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మారిశెట్టి శేషగిరి, ఎంపీపీ రుద్రా ధనరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఉండవల్లి జానకి, యిండుగపల్లి బలరామకృష్ణ, జల్లూరి జగదీష్, పెన్మెత్స సుబ్బరాజు పాల్గొన్నారు.

# ఇది చారిత్రాత్మకం

### తాగునీటి ట్యాంకుల భూమి పూజలో.., ఎమ్మెల్యే చిర్రి, గడ్డమణుగు

జీలుగుమిల్లి, జూన్-01, ప్రభాతవార్త: ఒకేసారి పది తాగునీటి ట్యాంకులకు భూమి పూజ చేయడం చారిత్రాత్మకం అని, రానున్న రోజుల్లో జీలుగుమిల్లి మండలంలో ఎలాంటి తాగునీటి కొరత ఉండదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని బర్రింకలపాడు రూ. 29.05 లక్షలు, జీలుగుమిల్లి రూ. 50.05 లక్షలు, పి.రాజవరం రూ. 34 02 లక్షలు, చిర్రివారి గూడెం రూ. 34.02 లక్షలు, మడకంవారి గూడెం రూ. 31.7 లక్షలు, పి అంకంపాలెం రూ. 49.06 లక్షలు, రౌతుగూడెం రూ. 36.05 లక్షలు, ములగలంపల్లి రూ. 44.04 లక్షలు, అంకన్నగూడెం రూ. 47.01 లక్షలు, గోపాలపురం రూ. 28.09 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు, రవికుమార్ మాట్లాడుతూ కూటమి



ప్రభుత్వం మునిపెన్నడూ లేనివిధంగా ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రవికుమార్ మండల కేంద్రం జీలుగుమిల్లిలో చౌక దుకాణం పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోచమ్మ, జడ్పిటిసి వసంతరావు, కూటమి నాయకులు సుంకపల్లి సాయి, బాసిన రాజబాబు, సూరిశెట్టి మహేష్, పసుపులేటి రాము, జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ, నాలి శ్రీను, ఇన్చార్జి ఎంపీడీవో నిఖిల్, తాహసిల్దార్ ఉదయ్ కుమార్ నాయక్, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం కొన్నే లక్ష్మయ్య,

కుక్కునూరు, జూన్-01, ప్రభాతవార్త: పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య అన్నారు సోమవారం కుక్కునూరులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని మండలం లో అనేక సమస్యలు పోరాటాల ద్వారానే పరిష్కారం అయ్యాయని తెలిపారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయింది ప్రజలకు జ్వరాలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందుగానే అధికారుల తగిన చర్యలు తీసుకోని రోగాల బారి నుంచి కాపాడలన్నారు. గత ఏడాది లో విష జర్వాల వల్ల మండలం లో అనేక మంది చనిపోయారని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కాకుండా అధికారులు ఇప్పటి నుంచే పారిశుధ్య చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## రేషన్ దుకాణాల పట్ల ప్రజలు ఆనందం

అత్తిలి – జూన్ 1 ( ప్రభాత వార్త ):జగన్ ప్రవేశపెట్టిన వేన్లు ద్వారా రేషన్ పంపిణీ విధానాన్ని రద్దుచేసి కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సరుకులు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం పట్ల ప్రజలు హర్షతీరేఖాలు వ్యక్తం చేస్తున్నారని మండల తెలుగు దేశం అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు అన్నారు. . ఒకటవ తారీఖు నుండి 15వ తారీకు వరకు ఉదయం, సాయంత్రం రేషన్ షాపుల్లో రేషన్ ఇచ్చే సదుపాయం కల్పించడం తమకెంతో ఆనందంగా ఉందని సమయానికికూలంగా వెళ్లి తెచ్చుకోవడానికి ఈ పద్ధతి వెసులుబాటుగా ఉంటుందని ప్రజల అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి, మోడీ కి కూటమి ప్రభుత్వానికి ప్రజలు ధన్యవాదాలు చెబుతూ ఇది మంచి ప్రభుత్వం, ప్రజలకు మంచి చేసే



ప్రభుత్వఒ అని కొనియాడుతున్నార ని అన్నారు.

## రాష్ట్రంలో 29,796 చౌక డిపోల ద్వారా సరుకులు బట్వాడా

### ఆచంట ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, జూన్-01, ప్రభాతవార్త: రాష్ట్రంలో 29,796 చౌక డిపోల ద్వారా రేషన్ సరుకులు బట్వాడా చేస్తున్నట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చెప్పారు. ఆదివారం పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువులో చౌక డిపోను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధులకు నేరుగా ఇంటికే రేషన్ సరుకులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం రెండు పూటలా సరుకులు విక్రయించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో వీధుల్లోకి రేషన్ వాహనం వచ్చినప్పుడే సరుకులు తీసుకోవాల్సి వచ్చేదని దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా రూ. 200 కోట్లు రూపాయలు దుబారా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రభుత్వం నిర్ణయంతో చౌక డిపోలను పునః ప్రారంభించామని పితాని సత్యనారాయణ అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తూకం తక్కువ వస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లను



హెచ్చరించారు. ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టరు, స్టాక్ బోర్డులను వెల్లడించాలని రేట్లను డిస్ ప్లే బోర్డులో పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వై రవికుమార్, డిప్యూటీ తాసిల్దార్ ఏలియమ్మ, కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, కడలి ఏడుకొండలు, గంట వీర వెంకట శ్రీనివాస్( వాసు) గూడూరి మురళి, జనసేన మండల అధ్యక్షులు కోయా వెంకట కార్తీక్, వరికుటి సాయి కిషోర్, జోగి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైనప్పుడు భారత్ బలమైన దాడులు చేస్తుంది

భీమవరం జూన్ 1 ప్రభాతవార్త : మనం శాంతిని ఇష్టపడేవారమే అయినప్పటికీ, అవసరమైనప్పుడు ఖచ్చితమైన బలమైన దాడులను కూడా అందించగలమని భారతదేశం స్పష్టం చేసిందని ఆదికవి నన్నయ యూనివర్శిటీ ప్రొఫెసర్ డా నిట్టల కిరణ్ చంద్ర అన్నారు. భీమవరం హెూలీ లూథరన్ చర్చ్ ప్రాంగణంలో ఆదివారం శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో భారత్ సైన్యానికి మద్దతుగా శాంతి ప్రార్థనలు ర్యాలీ నిర్వహించారు. కిరణ్ చంద్ర మాట్లాడుతూ ఉగ్రవాదులు ఏ మూల దాక్కున్నా వారిని తుదముట్టించాలన్నదే కేంద్రం సంకల్పమన్నారు. మాజీ కౌన్సిలర్లు మైలబత్తుల ఐజాక్ బాబు, విజ్జురోతి రాఘవులు, చర్చ్ పాస్టర్ రేవ శామ్యూల్ రవికుమార్, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు మనల్ని ఏం చేయలేవని, ఉగ్రవాదంపై



కేంద్రం పోరాడుతుందన్నారు. ఆపరేషన్ సిందూర్ లో ప్రాణాలు కోల్పోయిన మురళీనాయక్ కు జోహార్లు తెలుపుతూ నివాళు లర్పించారు. కార్యక్రమంలో డికెవి ప్రకాష్, కొంద్రు శ్రీనివాస్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కళాకారుల సంఘం సత్కార కార్యక్రమం.

అత్తిలి – జూన్ 1 ( ప్రభాత వార్త ):(తాడేపల్లిగూడెం): రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 156వ సభా కార్యక్రమం తాడేపల్లిగూడెం నంది బొమ్మ కూడలి రామాలయం ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. సభకు సంఘం అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆరుగొలను సొసైటీ మాజీ అధ్యక్షుడు నూకల వెంకటరత్నం ( బుల్లియ్య), మాజీ కౌన్సిలర్ నార్ని సత్యనారాయణ ( ఎన్ వి), అంతర్జాతీయ కవితా వేదిక కార్యదర్శి కొల్లిరమావతి మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా కళాకారుల సంఘం చేస్తున్న సేవ పేద కళాకారులకు ఎంతో ఉపయోగపడుతోందని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎన్ వి ఆర్ ఎమర్జెన్సీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పడాల దుర్గ, మధుమందేశ్వర్ దంపతులకు గౌరవ సత్కారం, భజన గురువు ఆవుల కొండలరావు (కొమ్మర) కు కళా సత్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కడలి సత్యనారాయణ ( ఇరగవరం) కు ఉత్తమ ఉద్యోగ సేవ పురస్కారం చేశారు. హరికథ కళా కారిణి ఎన్ విజయలక్ష్మి కి ఆర్థిక సత్కారం నిర్వహించారు. సింహపురి జ్యువెలర్స్ అధినేత పి మహేష్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు చామన సూర్యచంద్రరావు, ఎం శివకుమార్, విశ్రాంత గ్రామ కార్యదర్శి శీలబోయిన రామకృష్ణ, సంఘ గౌరవాధ్యక్షుడు కలిసి పూడి మృత్యుంజయరావు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. జిఎంఆర్ విద్యాసంస్థల అధినేత వివిఎల్ లక్ష్మీనారాయణ, నాగరాణి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి చింతకాయలు వంశీకృష్ణ కోశాధికారి మాస బాబురావు సభను నిర్వహించారు. ఉపాధ్యక్షుడు ఏలూరు జగదీష్ కార్యదర్శి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. సంఘ కళాకారులు నిర్వహించిన సినీ సంగీత విభావరి, నందూరి లక్ష్మీ యశోద చైత్రిక నిర్వహించిన కూచిపూడి నృత్యాలు ఆహుతులను అలరించాయి.

## మంచిలి లో రేషన్ దుకాణాలు ప్రారంభం.

.అత్తిలి– జూన్ 1 ( ప్రభాత వార్త ):ప్రజలకు అనుకూలంగా ఎప్పుడైనా తెచ్చుకునే విధంగా రేషన్ షాపులను తెరవడం జరిగిందని మంచిలి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకుడు శిరగాని నాగేశ్వరరావు (నాగు) అన్నారు. మంచిలి గ్రామంలోని షాపు నెంబర్: 19, 20 ,34, రేషన్ షాపులను కూటమి నాయకులతో కలిసి ప్రారంభిం చారు. . ఈ కార్యక్రమంలో మంచిలి గ్రామ కూటమి మూడు పార్టీల నాయకులందరూ పాల్గొన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లో ని చౌక ధరల దుకాణం లో రేషన్ పంపిణీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

### తాహసిల్దార్ చే చీరలు పంపిణీ చేసిన ఎస్ ఆర్ కే చారిటీ ఫౌండేషన్




వేలేరుపాడు జూన్1, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలోని ఎస్ ఆర్ కే చారిటీ ఫౌండేషన్ ద్వారా మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూ ఉంది అందులో భాగంగా ఆదివారం వేలేరుపాడు మండలంలోని పూచిరాల కాలనీ, నాగులగూడెం, శివకాశీపురం గ్రామాలలోని కొంతమంది వృద్ధులకు వేలేరుపాడు మండల తాహసిల్దార్ డివి సత్యనారాయణ చేతుల మీదగా చీరలను పంచి పెట్టారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో ఎస్ ఆర్ కే చారిటీ ముందుకు నడవాలని కోరుకుంటున్నట్లు తాహసిల్దార్ డి వి సత్యనారాయణ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే చారిటీ ఫౌండర్ దాసరి శివరామకృష్ణ, దాసరి సీతమ్మ, దాసరి. లిఖిత, దాసరి. శ్రీలత పాల్గొన్నారు.

### కాదంబ తో బాల త్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ

భీమవరం జూన్ 1 ప్రభాతవార్త : భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారికి కదంబ చెట్లతో పూజ చేసి అలంకరణ చేశారు. అదివారం పట్టణానికి చెందిన గుండుబోయిన



రామకృష్ణ, బేబీ రాణి దంపతులు, కవురు సత్యనారాయణ, సత్యరమ దంపతులచే అమ్మవారికి గౌరీ దేవి పూజ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం కదంబ చెట్లు, గౌరీ పూజ విగ్రహాలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహమ్మారి పెరుగుతోంది తస్మాత్ జాగ్రత్త...

### మంత్రి పార్థసారథి



**నూజివీడు టౌన్... ప్రభాతవార్త** : ఏపీ లో కోవిడ్ కేసులు పెరుగుతున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్ననందున కొవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు, సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దని,రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్ పోర్టులో సోషల్ డిస్టెన్స్ పాటించాలని, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వృద్ధులు, గర్భవతులు ఇళ్ల నుంచి అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని తెలిపారు. విదేశాల నుంచి వచ్చిన వారికి కొవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు, మాస్కులు, పీపీఈ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులకు మంత్రి, ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు, ముఖ్యంగా ప్రభుత్వ హాస్పటల్లో కోవిడ్ ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని మెరుగైన వైద్యానికి వైద్యపరికారాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు అదేశించారు. ప్రత్యేక పర్యవేక్షణతో సమన్వయంతో అధికారులు పనిచేయాలన్నారు. కోవిడ్ ను ఎదుర్కోవడానికి గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రజలంతా మాస్క్, శానిటేషన్, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చున్నారు,

## వేలేరుపాడులో రేషన్ దుకాణాలు పున:ప్రారంభం

వేలేరుపాడు, జూన్1, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలోని తొమ్మిది పంచాయతీల్లోని పద్నాలుగు రేషన్ దుకాణాలను పున:ప్రారంభించారు. రేపాకగొమ్ము తాట్కూరుగొమ్ము పంచాయతీల లోని రేషన్ దుకాణాలను తాహసిల్దార్ డి వి సత్యనారాయణ తెదాప మండల అధ్యక్షులు అమరవరపు అశోక్,జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ,సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము,రేపాకగొమ్ము సర్పంచ్ సోడే వెంకమ్మ,మాజీ జడ్పిటిసి శాఖమూరి సంజీవులు ఆధ్వర్యంలో పున:ప్రారంభించారు. తాహసిల్దార్ డి వి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీకు నుండి పదిహేనవ తారీకు వరకు రెండు పూటలా రేషన్ సరుకులు అందించటం జరుగుతుందని 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే డీలర్ల ద్వారా రేషన్ అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సంగీతరావు పెంటారావు వెంకటేశ్వర్లు షకీలా, డీలర్లు నారాయణ బాబు



గోపి నాయక్ వెంకటేశ్వర్లు, పార్టీల నాయకులు సత్తిపండు రాంబాబు ముత్యాలరావు లక్ష్మయ్య వెంకటేశ్వర్లు రాంబాబు రాధాకృష్ణ సత్యనారాయణ వీర్రాజు కృష్ణ సీతారాములు పాల్గొన్నారు. రామవరం రేషన్ దుకాణాన్ని రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ ప్రారంభించడం జరిగింది. రేషన్ దుకాణాలను తిరిగి ప్రారంభించి ప్రత్యేక యాప్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తూ కూటమి ప్రభుత్వం అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

## రేషన్ డీలర్లు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

### ఎమ్మెల్యే పితాని

ఆచంట, జూన్-01, ప్రభాతవార్త : రేషన్ డీలర్లు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆచంట షాప్ నెంబర్ 42 లో ఆయన రేషన్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో నిర్వహించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఎండియు వాహనాలను బియ్యం స్మగ్లింగ్ కు వాడుకున్నారని అన్నారు. రేషన్ డీలర్లు ఖచ్చితమైన తూకంతో లబ్ధిదారులకు నిత్యవసరాలు పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే పితాని పిలుపునిచ్చారు. డీలర్స్ వద్ద నుంచి ప్రతి నెలా 15 వ తేదీ లోపు మీరు రేషన్ తీసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షుడు కేతా మీరయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాసు, పట్టణ టిడిపి అధ్యక్షుడు తమ్మినీడి పృధ్వి, పట్టణ జనసేన అధ్యక్షుడు



నంబూరి విజయ్, ఎంపీటీసీ సభ్యురాలు దాసిరెడ్డి పుణ్యవతి, కేత మురళి, నెక్కంటి ప్రభాకర్ రావు, బలుసు శ్రీరామమూర్తి, మానేపల్లి సత్యనారాయణ, మానేపల్లి రాంబాబు, నంబూరి విజయ్ కుమార్, నిమ్మన వీరశేఖర్, తహసిల్దార్ జి కనకరాజు, ఎంపీడీవో వి పూర్ణ బాబ్జి, వీఆర్వోలు సీతారాం, రాజబాబు వీర మహిళలు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉమర్ ఆలీషా ట్రస్ట్ ద్వారా సేవాకార్యక్రమాలు.

అత్తిలి – జూన్ 1 ( ప్రభాత వార్త ):బల్లిపాడువిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం గ్రామ సభ్యురాలు దారపరెడ్డి మహేశ్వరికి కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం 70 వేల 750 రూపాయలు చెక్కు ను విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అనుబంధ సంస్థ ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా ఆకివీడుకు చెందిన డాక్టర్ దండు పద్మావతిద్వారా అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పీఠాధిపతులు డా. ఉమర్ అలీషా స్వామి ప్రబోధాలకు ప్రేరణ పొంది, అందరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గో న లా ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఠం కార్యకర్తలు పాల్గొన్నారు. ఉమరాలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బల్లిపాడు గ్రామాన్ని దత్తత తీసుకున్న డాక్టర్ దండు పద్మావతి సౌజన్యంతో ఇందిరమ్మ కాలనీలోని అంగన్వాడికి, హరిజన పేటలోని అంగన్వాడికి, పాటిమీద



అంగన్వాడికి ఐరన్ రాక్ లను (షెల్ఫ్ లను) అందజేశారు. . ఈ కార్యక్రమంలో పద్మావతి తో పాటు పీఠం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సక్రమంగా రేషన్ పంపిణీ

### - తెదేపా నాయకుడు మందపాటి

చాట్రాయి, జూన్ 1, ప్రభాతవార్త : ప్రజలందరికీ సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని ఆలోచనతో ప్రభుత్వం షాపుల వద్ద రేషన్ సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయిలో డీలర్ షాపులు వద్ద రేషన్ పంపిణీ విధానాన్ని ఆదివారం ఆయన పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ వల్ల అనేక అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వం గుర్తించిందని నందు వల్లే ఈ విధానాన్ని తిరిగి ప్రారంభించింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఈశ్వర్, మండల తెలుగుదేశం నాయకుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, కొమ్ముల కొండలరావు, అంబటి చంటి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డం ప్రభాకర్ రెడ్డి, జనసేన మండల ఉపాధ్యక్షులు తుమ్మల జగన్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చనుబండ గ్రామంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, నక్క రాముల ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జనార్ధనవరం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు



మాదాసు పుల్లయ్య, వంగల సుబ్బారావు, చంద్రకళ తదితరుల ఆధ్వర్యంలో రేషన్ షాపులు వద్ద బియ్యం పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలో అన్ని గ్రామాలలో రేషన్ షాపులు వద్ద బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోరంపూడి మాట్లాడుతూ 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటి వద్దకే వచ్చి ఇస్తారని ఈ విషయంపై ఎటువంటి ఆందోళన చెందవద్దని అయన చెప్పారు. కోటపాడు లో సికెపాడు నీటి సంఘ అధ్యక్షులు మంచెన పూర్ణచంద్రరావు లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు.

## ప్రతిభ కలిగిన విద్యార్థికి సైకిల్, నగదు



భీమవరం జూన్ 1 ప్రభాతవార్త :విద్యను ప్రోత్సహించడం ఆర్థిక సహకారం అందివ్వడం మనందరి కర్తవ్యమని, భీమవరంలో దాతలకు కొదవలేదని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన విద్యార్థికి సైకిల్, యూనిఫామ్ కు నగదు ను దాతల సహకారంతో అందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న తాడిశెట్టి హేమశ్రీకు దాతలు పలావ్ సీతయ్య సహకారంతో సైకిల్, యూనిఫామ్స్ కు నగదు ను అందించారని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి పరిస్థితుల్లోనైనా విద్యార్థులను చదువు మాన్పించవద్దని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎంవి రమణ, సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, కే నరసింహరావు, ఆర్ ఎస్ పాల్గొన్నారు.

తెర

# 'భైరవం' నా కెరీర్‌లో మోస్ట్ మెమొరబుల్ మూవీ

## సక్సెస్ మీట్‌లో హీరో బెల్లంకొండ




**భైరవంకు** అద్భుతమైన ఫీడ్ బ్యాక్ వస్తోంది. హీరో నారా రోహిత్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ బీభత్సం 'భైరవ్మ్'. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ బీభత్సం 'భైరవ్మ్ క్యూ ఏ ప్రెస్ మీట్ నిర్వహించారు. **మనోజ్ సినిమాలో మీ వాయిస్, డిక్షన్ మోహన్ బాబు సిమిలారిటీస్ కనిపించింది? ఇది కావాలని ట్రై చేశారా?** అది డిఎన్ఏ. ఆయన దగ్గర నుంచి నాకు వచ్చిన ఆస్తి. మా సినిమా స్టార్టింగ్ నుంచి మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన మీడియాకి, సోషల్ మీడియాకి, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్‌కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీ అందరి సపోర్టు ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. నేను చేసిన గజపతి క్యారెక్టర్‌కి చాలా డెప్త్ ఉంది. ఈ సినిమా కోసం డబ్బింగ్‌కి కష్టపడినంత ఏ సినిమాకి కష్టపడలేదు. డైరెక్టర్ చాలా పవర్ ఫుల్‌గా క్యారెక్టర్ డిజైన్ చేశారు. ఈ సినిమాకి పేరు వచ్చిందంటే దానికి కారణం మా డైరెక్టర్, మా కోస్టార్స్. ఈ క్రెడిట్ డైరెక్టర్‌కి దక్కుతుంది. **విజయ్ ముగ్గురు హీరోల్ని డీల్ చేయడం కష్టమనిపించిందా?** ముగ్గురు ముగ్గురిని హ్యాండిల్ చేయడం చాలా ఈజీ. కథలో మూడు క్యారెక్టర్స్‌ని బ్యాలెన్స్ చేయడం కష్టం. అందరు ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. దానికి చాలా వర్క్ చేశాం. సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ముగ్గురు హీరోలకి ఇది అద్భుతమైన కం బ్యాక్ అని ఆడియన్స్ చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. **సాయి భైరవం సినిమా మీకు ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది?** ఈ సినిమాలో నా పర్ఫార్మెన్స్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇది నాకు ఇది నా కెరీర్ లో మోఎస్ట్ మెమరబుల్ మూవీ. చూసిన ప్రతి ఆడియన్‌కి ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఉన్న సినిమా ఇది. మంచి హై తో ఆడియన్స్ బయటకు వస్తారు.

**రోహిత్.. ఈ సినిమాలో మీరు చాలా సెటిల్‌గా యాక్ట్ చేశారు. ముందుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**
ఈ సినిమాకి చాలా మంచి టీం కుదిరింది. విజయ్‌కి చాలా క్లారిటీ ఉంది. తనతో మాట్లాడి క్యారెక్టర్‌కి తగ్గట్టుగా చేయడం జరిగింది. నిజానికి నేను ఇంత మాస్ క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. డైరెక్టర్ విజయ కారణం గానే అంతా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్‌ని ఇవ్వగలిగాను. **మనోజ్ ఈ సినిమా కోసం మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏమిటి?** ఒక్కటని చెప్పలేను. చాలా కాంప్లిమెంట్స్ వచ్చాయి. చాలామంది ఇంతకాలం మిమ్మల్ని మిస్ అయ్యాను అని చెప్పడం చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఇదంతా గాడ్ బ్లెస్సింగ్‌గా భావిస్తున్నాను. **రాధా మోహన్ రీరిలీజ్‌లు కొత్త సినిమాలపై ఎఫెక్ట్ చూపిస్తాయని భావిస్తున్నారా?** ఎఫెక్ట్ అన్నమాట కొంతవరకు కరెక్టే. కానీ ఏది మనం ఆపలేం. ఈ ట్రెండ్ ఏడాదిగా మొదలైంది. ఒకరు చేస్తున్నారని మరొకరు చేస్తున్నారు. నేను కూడా బెంగాల్ టైగర్ మళ్ళీ రిలీజ్ చేస్తానేమో. ఎఫెక్ట్ అయితే ఉంటుంది కానీ అల్టిమేట్‌గా ఆడియన్స్ ఛాయిస్. దీనిపై చాంబర్లో ఇంకా ఎలాంటి డిస్కషన్ జరగలేదు. అయితే శుక్రవారం కాకుండా సోమవారం చేసుకుంటే బాగుంటుందని ఆలోచన నాకు తట్టింది. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. **సాయి క్లైమాక్స్‌లో పూనకం యాక్షన్ సీక్వెన్స్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. దానికోసం ఎలాంటి ప్రిపరేషన్ తీసుకున్నారు?** నాకు ఈ కథలో ఎక్సయిట్ చేసిన పాయింట్ అదే. నేను కూడా ఆ సీక్వెన్స్‌కి ద బెస్ట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాను. పూనకం చేయడం అనేది వెరీ చాలెంజింగ్. కరెక్ట్ మీటర్‌ని పట్టుకోవడం టఫ్. లక్కీగా నేను డైరెక్టర్ కరెక్ట్ మీటర్ పట్టుకుని చేయడం జరిగింది. దానికి ఆడియన్స్ నుంచి ఎంత మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

## ఘనంగా ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు..

**సకుటుంబంగా** చూసే ఎన్నో చిత్రాలను రూపొందించి తెలుగు చిత్ర పరిశ్రమకు మర్చిపోలేని ఘన విజయాలు అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. 32 ఏళ్ల కెరీర్ లో 42 ఎవర్ గ్రీన్ మూవీస్ రూపొందించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఈ రోజు ఆయన పుట్టినరోజు వేడుకల్ని హైదరాబాద్ ఎఫ్ఎన్‌సీసీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఆమని, ఇంద్రజ, లయ, అలీ, శివాజీ రాజా, తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, చంద్రబోస్, రవళి, రాజేంద్ర ప్రసాద్, రోజా, మురళీమోహన్, బండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, నన్ను హీరోగా నిలబెట్టిన పిల్లర్స్ లాంటి దర్శకులు ఇద్దరు ఒకరు ఈవీవీ సత్యనారాయణ, మరొకరు ఎస్వీ కృష్ణారెడ్డి. ఘటోత్కచుడు చిత్రంలో అర్జునుడిగా నటించాను. అది మా కాంబినేషన్‌లో మొదటి సినిమా. ఆ తర్వాత వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం..ఇలా పది చిత్రాలు చేశాను. నేను హీరోగా ఎదిగేందుకు ఆయన సినిమాలన్నీ ఎంతో ఉపయోగపడ్డాయి. అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ, నా జీవితంలో యమలీల సినిమా ఎప్పటికీ మర్చిపోలేను. నాలాగే ఎంతోమంది నటీనటుల కెరీర్‌లను నిలబెట్టిన దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతునానని అన్నారు. నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ, నా నట జీవితం యమలీలకు ముందు యమలీల తర్వాత అని చెప్పుకోవాలి. ఆ సినిమాలో తోట రాముడిగా నాకు మంచి పేరు వచ్చింది. ఎస్వీ కృష్ణారెడ్డి చిత్రాల్లో నటించడం మర్చిపోలేని అనుభవం. అన్నారు. నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ, నాకు యాక్టింగ్ రాకున్నా వినోదం సినిమాలో అవకాశం ఇచ్చి ప్రోత్సహించారు. అలా నటుడిగా కొనసాగి పవన్ కల్యాణ్ వల్ల నిర్మాతను అయ్యాను అన్నారు. నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు. కృష్ణారెడ్డి పుట్టినరోజు ఈవెంట్‌లో పాల్గొనకపోతే తప్పుచేసిన భావం కలుగుతుంది. ఆయనతో మాకున్న అనుబంధం అలాంటిది అన్నారు. నటి లయ మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో పనిచేసే అవకాశం నాకు దక్కడం ఎంతో సంతోషంగా ఉంది. ఇప్పుడు




మళ్లీ అవకాశం ఉంటే ఆయన దర్శకత్వంలో నటించాలని ఉంది. అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ నేను ఏ వేదిక మీద మాట్లాడినా ముందు ఎస్వీ కృష్ణారెడ్డికి థ్యాంక్స్ చెప్పే మాట్లాడుతా. దేవుడు నా కోసం పంపిన ఏంజెల్ కృష్ణా రెడ్డి అనుకుంటాను. అన్నారు. నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు కేవీ రెడ్డిని ఎస్వీ కృష్ణారెడ్డి స్ఫూర్తిగా తీసుకున్నాడు. ఎస్వీ కృష్ణారెడ్డిని నువ్వు డైరెక్టర్ అవుతావు అని ఎంకరేజ్ చేశా. మా కాంబినేషన్‌లో గొప్ప చిత్రాలు రూపొందించాడు. అన్నారు. నటుడు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ, కుటుంబ కథా చిత్రాలను రూపొందించి ఇండస్ట్రీకి స్ఫూర్తిగా నిలిచారు ఎస్వీ కృష్ణారెడ్డి గారు. ఈ రోజు ఆయన పుట్టిన రోజు వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఎంతో ఎమోషనల్‌గా మాట్లాడుతుడటం ఎస్వీ కృష్ణారెడ్డి మంచితనానికి, గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణా రెడ్డి ఎదుగుదలను చూసి ఎంతో గర్వపడిన వ్యక్తిని నేను. ఈ రోజు ఎస్వీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. అన్నారు. నటి ఆమని మాట్లాడుతూ , ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నాకు జన్మనిచ్చింది. ఆయన దర్శకత్వంలో నటించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నటి రోజా మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో చేసిన శుభలగ్నం మూవీ నా కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది అన్నారు.

## రాజ్‌తరుణ్ చిత్రంలో 'ప్రేమిస్తే' ఫేం భరత్

**రఫ్ నోట్ ప్రొడక్షన్** పతాకంపై రాజ్ తరుణ్ హీరోగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రంలో 'ప్రేమిస్తే' భరత్ కీలక పాత్రను పోషించనున్నాడు. దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది. కాదల్, పట్టియల్, కాలిదాస్ వంటి చిత్రాలలో తన విభిన్న నటనతో పేరు తెచ్చుకున్న భరత్, ఈ సినిమాలో ఎమోషనల్ అండ్ ఎనర్జీ నండిన పాత్రను పోషిస్తున్నాడు. కథను ముందుకు నడిపించే కీలక పాత్రగా భరత్ కనిపించనున్న ఈ పాత్ర అందర్నీ అలరించే విధంగా ఉంటుంది. తమిళ ప్రేక్షకులతో పాటు, తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న భరత్ చేరికతో ఈ ద్విభాషా చిత్రానికి పాన్ సౌత్ ఇండియన్ రేంజ్ వచ్చినట్లు అయింది. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ, భరత్ ఎంతో నిబద్ధత గల నటుడు. ఈ సినిమాలో ఆయన పోషిస్తున్న పాత్ర కథలో ఎంతో ఇంపార్టెంట్ పాత్ర. కథను మలుపు త్రిప్పే ఈ పాత్ర ఆయన కెరీర్‌కుకూడా ఎంతో ప్లస్ అయ్యే విధంగా ఉంటుంది. ఈ సినిమాలో ఇప్పటికే ఆసక్తికరమైన తారాగణం భాగమవుతోంది. నటుడు ఆరి తన కెరీర్‌లో తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతుండగా, రాజ్ తరుణ్ తమిళంలోకి అడుగుపెడుతున్నారు. అలాగే, సంగీత దర్శకుడు పాల్ డబ్బా నటుడిగా పరిచయమవుతున్నారు. ఇప్పుడు భరత్ చేరికతో ఈ కాంబినేషన్ మరింత బలపడింది. సామాజిక నేపథ్యం కలిగిన, గాఢమైన భావోద్వేగ కథనాన్ని అందించడంలో ఎప్పుడూ ప్రత్యేకంగా నిలిచే విజయ్ మిల్టన్ ఈ చిత్రంలో కూడా అదే స్థాయిని చూపించ బోతున్నారని తెలుస్తోంది.



## శేఖర్ కమ్ములను అభినందించిన చిరంజీవి

**సక్సెస్ ఫుల్ డైరెక్టర్** శేఖర్ కమ్ముల సినీ ఇండస్ట్రీలో 25 ఏళ్ళ విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో మెగాస్టార్ చిరంజీవిని కలిశారు శేఖర్ కమ్ముల. ఈ సందర్భంగా 25 ఇయర్స్ ఆఫ్ శేఖర్ కమ్ముల సెలబ్రేటింగ్ ది సోల్ ఆఫ్ స్టోరీ టెల్లింగ్ పోస్టర్‌ని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేసి ఆయన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ శేఖర్ కమ్ముల సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ చేశారు. టీనేజీలో ఒక్కసారి చిరంజీవిని దగ్గరగా చూశాను. ఈయనతో సినిమా తీయాలి అనే ఫీలింగ్. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఇయర్స్. అని మా టీం అంటే నాకు గుర్తొచ్చింది చిరంజీవి. కొన్ని జనరేషన్స్‌ని ఇన్‌స్పైర్ చేసిన పర్సనాలిటీ ఆయన. నా 25 ఇయర్స్ జర్నీ సెలబ్రేషన్స్ అంటే ఆయన ప్రెజెన్స్‌లోనే చేసుకోవాలి అనిపించింది. ఈ మూమెంట్స్‌లోనే కాదు, నా టీనేజ్ నుండి మీరు నా ముందు ఇలాగే ఉన్నారు అని శేఖర్ కమ్ముల రాసుకొచ్చారు. చిరంజీవితో కలిసి దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆనంద్, గోదావరి, హ్యాపీ డేస్, లీడర్, ఫిదా లవ్ స్టోరీ లాంటి కల్ట్ క్లాసిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం ధనుష్, నాగార్జున హీరోలుగా పాన్ ఇండియా మూవీ 'కుబేర్ల' తో అలరించడానికి రెడీ అయ్యారు. జూన్ 20న తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.




## 6న 'పాడేరు 12వ మైలు' రిలీజ్

**సాయి లక్ష్మీ గణపతి** మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్, కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్. కె దర్శకత్వంలో గ్రంధి త్రినాధ్ ప్రొడ్యూసర్‌గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్‌గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం 'పాడేరు 12వ మైల్లు' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 6న థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్. కె మాట్లాడుతూ, నా స్నేహితుడు త్రినాధ్ నిర్మాతగా నేను డైరెక్టర్‌గా 'పాడేరు 12వ మైల్లు' సినిమాతో మీ ముందుకు వస్తున్నాను. జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో విడుదల కానుంది, సత్యం రాజేష్, ప్రభాకర్, శ్రవణ్ అందరూ నాకు బాగా సపోర్ట్ చేశారు. పొలిమేర, పొలిమేర 2 తరువాత సత్యం రాజేష్ నటించిన పాడేరు 12వ మైలు సినిమా సస్పెంస్ అండ్ లవ్ ఎలిమెంట్స్‌తో రాబోతోంది, మాకు సపోర్ట్ చేస్తున్న అందరికి కృతజ్ఞతలు. ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు. నిర్మాత గ్రంధి త్రినాధ్ మాట్లాడుతూ, 'పాడేరు 12వ మైల్లు సినిమా బాగ వచ్చింది, డైరెక్టర్, యాక్టర్స్ అందరూ బాగా సపోర్ట్ చెయ్యడంతోనే మా సినిమా ఇంత కలర్ ఫుల్‌గా ఉంది. ఇదివరకు మేము విడుదల చేసిన టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది, సినిమా కూడా నచ్చుతుందని నమ్మకంగా ఉందన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్ శివ శర్వాని అలాగే సినిమాటోగ్రఫీ జి. అమర్ అందిస్తున్నారు. ఈ మూవీ చిత్ర



టైటిల్, ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానున్నాయి. గడ్డం నవీన్, షేకింగ్ శేషు, ముకేష్ గుప్త, కె.ఏ.పాల్ రాము, సూర్య, సమీర్, చిట్టిబాబు, మురళి తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు. హైదరాబాద్, వైజాగ్, పాడేరులో అధిక భాగం షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాకు పీఆర్ నేపథ్య సంగీతం అందించారు. నభ మాస్టర్ ఫైట్స్, కళాదర్ నృత్యాలు ఈ సినిమాకు అదనపు ఆకర్షణ కానున్నాయి.

## 'స్వయంభు' నుంచి పోస్టర్ రిలీజ్


**యూనిక్ స్టార్ నిఖిల్** 'కార్తికేయ 2' పాన్ ఇండియా స్థాయి విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఇప్పుడు మరో పాన్ ఇండియా వెంచర్ 'స్వయంభు'తో వస్తున్నాడు, ఇది అతని 20వ మైల్ స్టోన్ మూవీ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న



ఈ గ్రాండ్‌స్కేల్ హిస్టారిక్ యాక్షన్ ఎపిక్ మూవీ ప్రస్తుతం నిర్మాణంలో వుంది. ఈ చిత్రంలో నిఖిల్ మునుపెన్నడూ చూడని అవతార్‌లో ఒక లెజెండరీ యోధునిగా కనిపిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ని టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో పాన్ ఇండియా విజన్‌తో రూపొంది స్తున్నారు. స్వయంభు టీం నిఖిల్ పుట్టినరోజున పవర్ ఫుల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. నిఖిల్, సంయుక్త యుద్ధ నేపథ్యంలో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. నిఖిల్ యుద్ధం మధ్యలో కత్తి పట్టుకుని యోధుడిలా పవర్ ఫుల్‌గా కనిపించారు. అతని పక్కన, సంయుక్త విల్లు బాణంతో నిలబడి టార్గెట్‌ని చేరుకున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ పోస్టర్ సినిమా గ్రాండ్ స్కేల్‌ని ప్రజెంట్ చేస్తోంది. బ్యాక్ డ్రాప్‌లో సెంగోల్ చాలా ఆసక్తికరంగా వుంది. సెంగోల్ శక్తి, ధర్మానికి చిహ్నం. మన ప్రాచీన చరిత్ర ప్రకారం, శ్రీరాముడు సెంగోల్‌ను నీతిమంతమైన పాలనకు చిహ్నంగా అందుకున్నారు, ఇది న్యాయమైన నాయకత్వానికి ఉదాహరణగా నిలిచింది. ఇప్పుడు, స్వయంభు ఈ శక్తివంతమైన నేపథ్యాల చుట్టూ అద్భుతమైన కథతో వస్తోంది. రాబోయే టీజర్ ఈ ఎక్సయిటింగ్ వరల్డ్‌ని మరింత రివిల్ చేయనుంది. నభా నటేష్ ఈ చిత్రంలో మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా నివాళులర్పించిన 'జటాధర' టీమ్

**సూపర్‌స్టార్ కృష్ణ** జయంతి సందర్భంగా 'జటాధర్ల' చిత్ర యూనిట్ ఈ ఐకానిక్ యాక్టర్‌కు హృదయపూర్వకంగా నివాళులు అర్పించింది. కృష్ణ తిరుగులేని చరిష్మా, లార్జర్ దేన్ లైఫ్ స్క్రీన్ ప్రెజెన్స్ టీమ్‌కి స్ఫూర్తినందిస్తూ వారికి సృజనాత్మకతంగా ముందుకు వెళ్లటానికి తోడ్పాటునందిస్తోంది. తెలుగు వెండితెరపై దేవుడికి, తుపానుగా, సినిమా ప్రపంచంలో శాశ్వతమైన ప్రభావితాన్ని చూపించిన శక్తిగా లెజెండ్ యాక్టర్ సూపర్‌స్టార్ కృష్ణను 'జటాధర్ల' చిత్రయూనిట్ స్మరించుకుంది. తమ కథలను ఈ ప్రపంచానికి అందించటానికి కృషి చేస్తోన్న ఈ జట్టుకు ఆయన చూపిన దారి మార్గదర్శకత్వంగా నిలుస్తోంది. హ్యాపీ బర్త్‌డే టు ది కింగ్ ఆఫ్ చర్మిష్మా అంటూ సినీ పరిశ్రమపై ఆ లెజెండ్రీ నటుడి చిరస్మరణీయ ప్రభావాన్ని శ్లాఘించింది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న జటాధర సినిమా షెడ్యూల్ చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఈ చిత్రం నటీనటులు, టెక్నీషియన్స్ సినీ ప్రయాణంలో మైల్‌స్టోన్ మూవీగా నిలిచిపోనుంది. పాన్ ఇండియా మూవీగా సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర్ల'ను తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తు న్నారు. సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సి నటిస్తోన్న ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తు న్నారు. అక్షయ్ క్రేజీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా, దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భవానీ గోస్వామి సూపర్‌వైజింగ్ ప్రొడ్యూసర్‌గా జటాధర సినిమా తెరకెక్కుతోంది.




## 'గ్యాంబ్లర్స్' ట్రైలర్ విడుదల

కథానాయకుడిగా అందరి హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యూత్‌ఫుల్ క్రేజీ హీరో సంగీత్ శోభన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కెసిఆర్ ఫేమ్ రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు ఈ సినిమాను రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రాజ్ కుమార్ బృందావనం మాట్లాడుతూ గతంలో మాసంస్థలో ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో 'శ్రీవల్లి' అనే సినిమాను నిర్మించాం. తాజాగా మరో వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో 'గ్యాంబ్లర్స్' చిత్రాన్ని నిర్మించాం. సినిమాలో అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయి. మాస్ అండ్ క్లాస్ ఎంటర్‌టైనర్‌గా అందరి మనసులను ఈ చిత్రం దోచుకుంటుంది అన్నారు. మరో నిర్మాత సునీత మాట్లాడుతూ, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉంటాయి. మా సంస్థ నుంచి రాబోతున్న మరో వైవిధ్యమైన చిత్ర. మా బ్యానర్ నుంచి కొత్త కాన్సెప్ట్‌లు చిత్రాలు అందించాలన్నదే మా లక్ష్యం. ఈ ని నివాలో **వన్యాడ్ , మ్యాడ్ స్క్వేర్** చిత్రాలతో డిఫరెంట్ సంగీత్ శోభన్‌ను చూడబోతున్నారు. ఆయన పర్ఫార్మెన్స్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. సినిమాలోని ప్రతి పాత్ర, ప్రతి అంశం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంటుంది. నూతన ప్రతిభను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో మా బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నాం. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నైజాంలో విడుదల చేస్తున్నాం. ఆదిత్య మ్యూజిక్ ద్వారా మా పాటలను విడుదల చేశాం అన్నారు. దర్శకుడు కేఎస్‌కే చైతన్య మాట్లాడుతూ, ఈ చిత్ర కథ చెప్పగానే నిర్మాతలు ఎంతో ఎక్సైట్ అయ్యారు. ఫుల్ ఫ్యాకేజీలా ఈ సినిమా ఉంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉంటాయి. కామెడీ, గ్లామర్, మిస్టరీ కలబోతగా ఈ సినిమా ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు ఓ కొత్త లోకంలో ఉంటారు. సరికొత్తగా ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాం అన్నారు.



మేఘా శుక్లా



## ఉచిత సేవలు అందిస్తూ..



అవకాశాలు లేక తమ వంట నైపుణ్యాలను ఇంటికే పరిమితం చేసే మహిళలు అనేకమంది. ఇలాంటి వారికి ఉచిత సేవలు అందిస్తూ... ఆర్థిక స్వేచ్ఛ సాధించుకునేలా చేస్తోంది. 'క్రేవింగ్జ్' ప్లాట్‌ఫామ్. ఆ వివరాలు మనతో పంచుకున్నారు నిర్వాహకురాలు పీవీఎస్ఎల్ అనూ మాది హైదరాబాద్ వాక్స్ సేన్ యూనివర్సిటీలో ఎంబీఏ చేశాను. చేసే పని... మనకు మాత్రమే కాదు, నలుగురికి ఉపయోగపడినప్పుడే దానికి సార్థకత. అందుకే, మహిళా సాధికారతకోసం పనిచేసే ప్రాజెక్టులో భాగం అయ్యా. వివిధ అవసరాలతో ఇతర ప్రాంతాలతో ఇంటి భోజనాన్ని



ఆస్వాదించలేని వారు కొందరు. అలానే, పాకశాస్త్రంలో పట్టు ఉన్నా... అవకాశాలు లేక తమ వంట నైపుణ్యాలను ఇంటికే పరిమితం చేసే మహిళలూ ఇంకొందరు. వీళ్లిద్దరి మధ్య వారధిలా పనిచేయాలనే లక్ష్యంతో 'క్రేవింగ్జ్'ను ప్రారంభించాం. మహిళలు ఆర్థిక స్వేచ్ఛ పొందాలంటే మా సంకల్పం. ఇంట్లో ఉండే అమ్మలు, అమ్మాయిలు... ఇలా వంట తెలిసిన వారు ఎవరైనా కుక్‌గా మారొచ్చు. మీలోని నైపుణ్యాలను వ్యాపారంగా మలచుకోవచ్చు. ఆదాయాన్ని పొందొచ్చు. ఫుడ్ డెలివరీ, మార్కెటింగ్ లాంటి సేవలను ఉచితంగా అందిస్తాం.

హైదరాబాద్ కేంద్రంగా సాగుతోన్నా... దేశంలోనూ సేవలందిస్తున్నాం. తాజాగా ఇండియా బిజినెస్ అవార్డ్స్ 2025లో 'కమ్యూనిటీ ఇంపాక్ట్' అవార్డునూ అందుకుంది. పరిశుభ్రమైన ఇంటి భోజనం అందించడంతోపాటు, మహిళా సాధికారతకు కృషి చేయడమే ప్రస్తుత మా ధ్యేయం...

## సంప్రదాయ నృత్యం పేరిణితో..



మిస్ వరల్డ్ 2023 పోటీలు ప్రారంభ వేడుకల్లో... తెలంగాణ సంప్రదాయ నృత్యం పేరిణి వీక్షకుల్ని ఆకట్టుకుంది. ఆ తరవాత కూడా ఎక్కడ చూసినా దీనికోసమే చర్చ. 250 మంది యువ కళాకారులు దీనిలో పాల్గొన్నారు. అయితే వీరి ఎంపిక, సమన్వయం, మేకప్ తదితర అంశాల వెనక ఓ యువతి ఉంది. ఆమె ముల్తుంకార్ శర్వాణి శ్రియా.

మాది మహబూబ్‌నగర్ జిల్లాలోని పెద్ద ఆదిరాల. అమ్మ శారద, ఉపాధ్యాయురాలు, నాన్న అశోక్ రాజ్ ప్రైవేట్ ఉద్యోగి. ఇద్దరికీ కళలంటే మక్కువే అందుకే నాకూ, చెల్లి గుణ స్ఫూర్తికీ ఆరేళ్ల వయసు నుంచీ పేరిణి నృత్యం నేర్పించారు. చాలా నృత్య రీతులు ఉండగా ఇదే ఎందుకంటే.. నాన్నకు ప్రాంతీయ అభిమానం ఎక్కువ. తెలంగాణ ఖ్యాతిని దేశవిదేశాల్లో మేం ప్రతిబింబించాలని కోరుకునేవారు. అలా పేరిణి నేర్చుకున్నాం. అన్నింటిలోనూ ప్రదర్శన ఇచ్చాం. చెల్లీ నేనూ నాట్యగురువులుగా మలక్‌పేటలో ఇన్‌స్టిట్యూట్‌నూ నడుపుతున్నాం. అయితే ఇది ప్రవృత్తి మాత్రమే. యూపీఎస్సీ నా కల. దాన్ని సాధించి, కళలు చదువుకు అడ్డుకాదు అని నిరూపించడమే. నా లక్ష్యం

**నెలరోజుల కష్టం...** గచ్చిబౌలిలో ప్రదర్శన అవకాశం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ద్వారా వచ్చింది. 250 మంది డ్యాన్సర్లు ఒకే వేదికపై ఉండాలన్నప్పుడు చాలా కంగారుగా అనిపించింది. ఇంతమందిని ఎంపిక చేసుకోవడం, వారందరిని ఒక తాటిపైకి తేవడం సాధ్యమేనా అన్న ఆలోచనలో పడ్డాం మా బృందమంతా. ఈ కళమీద మాకున్న ఇష్టం.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పేరిణి నృత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలన్న ఆశే మమ్మల్ని నడిపించింది. రాష్ట్రవ్యాప్తంగా కళాకారులను ఎంపిక చేసుకున్నాం. ముందు 13 నుంచి 18 ఏళ్ల వయసున్న వాళ్లే అనుకున్నాం. కానీ చిన్నపిల్లలు కూడా ఆసక్తి చూపించడం, ఇందుకు కావాల్సిన సామర్థ్యాలు వాళ్లలో ఉండటం చూసి వారినీ తీసుకున్నాం. ప్రదర్శన కోసం జుగల్‌బందీ థీమ్‌ను ఎంపిక చేసుకున్నాం. ఒకరు చేసే స్టెప్స్ ఇంకొకరితో కలవకపోవడం ఈ నృత్యం ప్రత్యేకత. అలా అని ఆగిపోం. ఎవరికి ఇచ్చిన స్టెప్ వాళ్లు ఏకకాలంలో చేస్తారు. నెలరోజులపాటు ఉదయం 9.30 నుంచీ సాయంత్రం 5.30 వరకూ ప్రాక్టీసు చేశాం. వీళ్లందరి మధ్య సమన్వయానికి 18 మంది టీమ్‌గా ఏర్పడి బాధ్యతలు పంచుకున్నాం. అంతా సజావుగా సాగుతున్నప్పటికీ.. ప్రదర్శన ముందు రోజు కార్యక్రమంలో కళాకారులు నిల్చొనే ఉండాలని చెప్పారు. టీమ్‌లో చిన్నపిల్లలు ఉన్నారు. దాదాపు రెండున్నొర గంటలు నిల్చొని ఉండటం సాధ్యమా అనిపించింది. కానీ కళ పట్ల వాళ్లకు ఉన్న మక్కువ ఈ కష్టాన్ని దాటేలా చేసింది. ఇంత మందికి మేకప్ చేయడమూ కష్టమైంది. బయటి నుంచీ 10 మంది మేకప్ ఆర్టిస్టులు వచ్చారు. ఉదయం 10.30కి మేకప్ వేయడం మొదలుపెడితే.. సాయంత్రం ఐదైనా ఇంకా కళాకారులు మిగిలిపోయారు. అందుకే మేమూ మేకప్‌లో సాయం చేశాం. ప్రతిక్కరూ సోలో ప్రదర్శన ఇస్తే ఎంత చక్కగా ముస్తాబవుతారో.. అంత అందంగా తీరినచదిద్దాం. ఇంతమంది కలిసి కట్టుగా పనిచేశాం కాబట్టే.. కార్యక్రమం అంత విజయవంతంగా పూర్తిచేయగలిగాం. ఇది మా సమష్టి కృషి.



## టీ కంటే బ్లాక్ కాఫీ మేలు




మనలో ఎక్కువమందిమి కాఫీ కంటే టీ తాగటానికే ఇష్టపడతాం. చాయ్ మన జీవితంలో ఓ భాగమైపోయింది. పొద్దున్నే రెండు గుటకలు పడితేనే హాయిగా ఉంటుంది. ఇక అక్కణ్ణించీ చిన్న చిన్న విరామాలతో రోజులో ఎన్ని కప్పులు సేవిస్తామో లెక్కే ఉండదు. నిజానికి టీ కంటే బ్లాక్ కాఫీ మంచిదని సర్వేలు తెలియజేసునతన్నాయి. తరచుగా బ్లాక్ కాఫీ తాగటం వల్ల ఎన్ని ప్రయోజనాలంటే...

★. కాఫీలో వేసే పాలు, పంచదారలు హానిచేస్తాయి. పౌడర్ కూడా ఎక్కువ పడుతుంది. బ్లాక్ కాఫీ అలా కాదు. చిటికెడు పొడి వేస్తే సరిపోతుంది. ఆ రుచి వాసనా హుషారునూ తేటదనాన్నీ ఇస్తాయి. ★ కాఫీ తాగటం వల్ల మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. ★ నరాల వ్యవస్థ సవ్యంగా ఉంటుంది. ★ ఏకాగ్రత నిలుస్తుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. సమస్యలను పరిష్కరించే చురుకుదనం, నైపుణ్యం అలవడతాయి. ★ కొలెస్ట్రాల్ స్థాయి పెరగదు. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. ★. కాఫీ జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ★ వ్యాయామం చేసేముందు ఓ కప్పు కప్పు కాఫీ తాగితే.. నీరసం అనేది లేకుండా శక్తి, ఉత్సాహం కలుగుతాయి.

## చెమటతో చిరాకు

వేడి ఉన్నప్పుడు కాసేపు ఫ్యాన్ గాలి నుంచి పక్కకి వచ్చామంటే చెమట. దారలు కట్టాల్సిందే. చిరాకు తోడు దుర్వాసన. అదుపు చేసుకోవాలంటే... కానీ మం కాటన్, లినెన్ వస్త్రాలను ధరించండి. ఇవి చెమటను త్వరగా పీల్చుకోవడమే కాదు, శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. చర్మాన్ని ఊపిరి పీల్చుకునేలా చేస్తుంది. కాస్త వదులైన దుస్తులు వేసుకుంటే ఇంకా మేలు. దుర్వాసన అరికట్టడానికి డియోడరెంట్లు ఎక్కువగా వాడటం కదా! బదులుగా ప్రతి స్ప్రెంట్లు కోసం. రాత్రులు రాసుకుంటే ఇంకా మంచిది. నీళ్లు సరిగా తాగుతున్నారా? బాడీ హైడ్రేటెడ్‌గా ఉంటేనే శరీర ఉష్ణోగ్రతలు నియంత్రణ లోకి వస్తాయి, చెమట తగ్గుతుంది. ఆధారపడతాం. అలాగని తిండిని నిరక్ష్యం చేయొద్దు. పోషకాహారం తీసుకోవాల్సిందే. ఎక్కువ కారం, మసాలాలకు దూరంగా ఉండాలి. ఇవి చెమటను పెంచేవే కాఫీ, కూల్‌డ్రింక్స్ పక్కన పెట్టి నీటిశాతం ఎక్కువ ఉంటే పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. కీర, పెరుగు ఎక్కువ తీసుకుంటే ఇంకా మంచిది. కాస్త చల్లగా ఉన్ననీటితో స్నానం చేయొచ్చు. లేదంటే సమానపాళ్లలో నీరు, యాపిల్ సిడార్ వెనెగర్ తీసుకుని ఆ మిశ్రమంతో చెమటపట్టే ప్రాంతాలను శుభ్రం చేసుకోవచ్చు. బేకింగ్ సోడాలో తగినన్ని నీళ్లు కలిపి బాహుమూలల్లో రాసి, కొద్దిసేపయ్యాక కడిగేయొచ్చు. ఇవి చెమటను తగ్గించడమే కాదు, దుర్వాసననీ రానీయవు. కలబంద గుజ్జును రాసినా మంచిదే. అన్నింటికంటే ముఖ్యంగా ఒత్తిడిని తగ్గించుకోండి. ఇదీ చెమటకు కారణమే!




## మనసుకు నచ్చేస్తాయి..


లవ్ సింబల్ మనందరికీ నచ్చేస్తుంది. ప్రేమను తెలియజెప్పడానికి వంద మాటల కంటే ఒక హృదయం గుర్తు బెస్ట్. అందుకే పండ్లూ, మిఠాయిలకు సరదాగా హార్ట్ షేప్ ఇస్తుంటాం. ఆ సంగతలా ఉంచితే.. కొన్ని కాయగూరలు సహజంగానే ఆ ఆకృతిలో ఉంటున్నాయి. ఇష్టమైనవాళ్లకి ప్రేమగా ఇచ్చేద్దామా!





























## చెలి చిట్కా

◆ ఖాళీ చేసిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి. ◆ ఎండు కొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి.

## హెయిర్ స్పా ఇంట్లో సులువే !




కారణాలేవైనా కానీ... కొన్నిసార్లు జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. జిడ్డుకారడం, చిట్లడం, పొడారడం, చుండ్రు... ఇతరత్రా బోలెడు సమస్యలు కనిపిస్తున్నాయి. ఇలాంటప్పుడు హెయిర్ స్పా చక్కని పరిష్కారం. కానీ, అది ఖరీదైన వ్యవహారం కదా! ఏం పరవాలేదు ఇంట్లోనూ సులువుగా ఈ రొటీన్ పాటించొచ్చు. అదెలాగంటే...

- ముందుగా జుట్టుని గాఢత తక్కువగా, సల్ఫేట్ లేని షాంపూతో శుభ్రం చేయండి. ఆపై ఆరనిచ్చి గోరువెచ్చని నువ్వుల నూనె పట్టించి బాగా మర్దన చేయండి. కనీసం 15 నిమిషాలైనా ఇలా చేయండి.
- ఆ తర్వాత కనీసం అరగంటైనా అలానే వదిలేయాలి. తర్వాత ఇంట్లో హెయిర్ స్టీమర్ ఉంటే సరేసరి. లేదంటే వేడినీళ్లలో ముంచి తీసిన టవల్ చుట్టండి. ఆవిరి పడుతుంది. కుదుళ్లు శుభ్రపడతాయి.
- అవకాడో తీసుకుని మెత్తగా చేయండి. దీనికి కాస్త పెరుగు, కోడిగుడ్డులోని తెల్ల సొన చేర్చి బాగా గిలకొట్టాలి. దాన్ని తలకు పూతలా వేయాలి. గంట తర్వాత మరోసారి తలస్నానం చేయండి చివరగా .
- . కండిషనర్ రాసుకోవడం మర్చిపోవద్దు. ఈ క్రమం జుట్టుని రాలకుండా చేయడమే కాదు... బలంగానూ మారుస్తుంది. కాంతిమంతంగా మెరిసేలా చేస్తుంది.

## అసలైన భక్తి

ధర్మనిష్ఠ, దానధర్మాలు, అతిథి సత్కారాలకు పెట్టింది పేరుగా జీవించేవాడో భక్తుడు. ఓ రోజు రాత్రి కుటుంబసభ్యులు, పనివారు కూడా నిద్రపోయాక తలుపు చప్పుడైంది. అతడెళ్లి తలుపు తీస్తే ఓ వృద్ధుడు- అన్నం తిని వారమైంది అన్నాడు దీనంగా. హృదయం ద్రవించి, అయ్యా! భగవంతుడి తరఫున నా ఆతిథ్యం స్వీకరించి, అనుగ్రహించు అన్నాడు. వృద్ధుడు భిక్ష ఆరగించి 'అన్నం పెట్టిన మీకు కృతజ్ఞతలు. కానీ భగవంతుడి ప్రస్తావన ఎందుకు మధ్యలో? ఆయనపై నాకు నమ్మకం లేదు అన్నాడు. అది విని భక్తుడు నిశ్చేష్టుడయ్యాడు. పరమాత్మ ఉనికిని ప్రశ్నిస్తే బాధపడ్డాడు. వృద్ధుడు అంతటితో ఆగకుండా కనిపించని ఆ దేవుణ్ణి నమ్మడం వృథా! అంటూ ఎద్దేవా చేశాడు. దాంతో భక్తుడు ఆగ్రహించి.. అతడి ముందున్న పళ్లెం లాక్కుని బయటకు గెంటేశాడు. ఆ రాత్రి కలలో దైవం కనిపించి ఆకలి తీరకుండానే ఆ వృద్ధుణ్ణి గెంటేశావేం నాయనా?అన్నాడు. అది విన్న పరమాత్మ 'నాయనా! ఏళ్ల తరబడి అతను నా ఉనికిని సందేహిస్తూ, నిందిస్తున్నా.. భరిస్తూనే ఉన్నాను. అతడి అవసరాలు తీరుస్తూనే ఉన్నాను. నాస్తికుల్నీ ఆదరించే స్వామి అవ్యాజ ప్రేమ ఆ భక్తుణ్ణి ముక్కుణ్ణి చేసింది.



ఆధ్యాత్మికం

## బట్టలతోపాటు మరిన్ని వస్తువులు..

**వాషింగ్ మెషీన్‌ని ఎందుకు ఉపయోగిస్తారు? అదేం ప్రశ్న..బట్టలుఉతకడానికి అంటారా? అది నిజమే కానీ వాటితో పాటు మరికొన్ని వస్తువుల్ని సైతం ఇందులో శుభ్రం చేయచ్చంటున్నారు నిపుణులు.** ఇంతకీ అవేంటి? వాటిని మెషీన్‌లో వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకుందాం..



◆ పిల్లలు ఆడుకునే సాఫ్ట్ టాయ్స్, క్లాత్ లేదా ఫర్ మెటీరియల్‌తో తయారుచేసిన బొమ్మలు త్వరగా మురికి పడతాయి వాటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి 'క్విక్ వాష్' ఆప్షన్ ఎంచుకుంటే చిటికెలో కొత్త వాటిలా మారపోతాయి.

◆. కిచెన్‌లో తరచూ ఉపయోగించే స్పాంజ్‌లు, సిలికాన్ ట్రివెట్స్ (వేడి గిన్నెల అడుగున వేసే మ్యాట్), వేడి గిన్నెలు దింపడానికి ఉపయోగించే సిలికాన్ మిట్స్/అవెన్ మిట్స్ సిలికాన్ గ్లౌజులు.. వంటివీ వాషింగ్ మెషీన్‌లో వేసి శుభ్రం చేసుకోవచ్చు. అయితే వీటి కోసం మరీ వేడి నీళ్లకాకుండా గోరువెచ్చటి నీళ్ల వచ్చేలా ముందు మెషీన్‌లో ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.

◆. ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.

◆ ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా లూఫా స్పాంజ్‌లను ఉపయోగించడం కామనైపోయింది. ఈ క్రమంలో చర్మంపై ఉన్న మురికి, మృతకణాలు ఇందులోకి చేరతాయి. కాబట్టి వీటినీ తరచూ శుభ్రం చేయాల్సిందే. ఈ క్రమంలో వీటిని మెష్ బ్యాగ్‌లో ఉంచి మెషీన్‌లో వేయచ్చు.

◆. హెయిర్ టైస్, హెడ్ బ్యాండ్స్, రబ్బర్ బ్యాండ్స్.. వంటి హెయిర్ యాక్సెసరీస్ త్వరగా జిడ్డుగా మారి పోతాయి. అయితే వీటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి వాషర్‌లో వేసేయెచ్చు.

◆. ప్రస్తుతం ఏ దుస్తులు వేసుకున్నా బెల్టు పెట్టుకోవడం ఫ్యాషనైపోయింది. కాబట్టి వీటిని ఉతకానుకున్నప్పుడు మెష్ బ్యాగ్‌లో వేసి వాషింగ్ మెషీన్‌లో వేసేయచ్చు. తద్వారా వాటికి ఉండే మెటల్ మార్డ్‌వేర్ పాడవకుండా జాగ్రత్తపడచ్చు.

# యుఇఎఫ్ఎ ఛాంపియన్స్‌గా జర్మన్ క్లబ్

## 5-0తో ఇంటర్ మిలాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** యూనియన్ ఆఫ్ యూరోపియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (యుఇఎఫ్ఎ) ఛాంపియన్స్‌గా ప్యారిస్ సెయింట్ జెర్మన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఫ్రెంచ్ క్లబ్) అవతరించింది. ఛాంపియన్స్ లీగ్ చరిత్రలో ఫైనల్‌లో ఏ జట్టూ సాధించని అతి పెద్ద విజయాన్ని ఫ్రెంచ్ క్లబ్ నమోదు చేసింది. ఇంటర్ మిలాన్‌ను 5-0 తేడాతో ఓడించి లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఆదివారం జరిగిన అత్యంత ఏకపక్ష ఫైనల్స్‌లో లూయిస్ ఎన్రిక్ నేతృత్వంలోని యువ జట్టు ఇంటర్ మిలన్‌ను ఓడించి పారిస్ సెయింట్-జర్మైన్ చరిత్రలో తొలిసారి ఛాంపియన్స్ లీగ్‌ను కైవసం చేసుకుంది. టీనేజర్ డిజౌర్ డౌ 5-0 తేడాతో రెండు సార్లు గోల్ చేసి అద్భుతమైన విజయాన్ని చేకూర్చాడు. తన మాజీ క్లబ్‌తో ఆడుతున్న అష్రాఫ్ హాకీమి జర్మన్ ఫుట్‌బాల్ క్లబ్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. 20వ నిమిషంలో అతని డిఫ్లెక్ట్ షాట్ వారి ఆధిక్యాన్ని రెట్టింపు చేయడంతో డౌ ప్రొవైడర్ నుండి ఫినిషర్‌గా మారాడు. గంట సమయం తర్వాత డౌ మళ్ళీ గోల్ చేశాడు. ఖ్విచా క్వారత్స్‌లియా నాల్గవ గోల్ సాధించడానికి పరిగెత్తగా, ప్రత్యామ్నాయంగా వచ్చిన సెన్నీ మయులు దాన్ని అడ్డుకున్న ఐదు గోల్స్ చేశాడు. ఫ్రెంచ్ క్లబ్ ఆటగాడు అలియాంజ్ అరీనా తన ప్రత్యర్థికి ఆట ప్రారంభం నుండి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. ఫలితంగా 12వ నిమిషంలో ఆధిక్యంలో ఉంది. 63వ నిమిషంలో ఫ్రెంచ్ క్లబ్ స్కోరును 3-0తో సాధించడంతో వారి బ్యాక్ లైన్ సిక్సర్లు మరియు సెవెన్లుగా ఉంది. ఆ తర్వాత 73వ నిమిషంలో డెంబెలే క్వారత్స్‌లియాను 4-0తో పంపి ఆటను ముందుకు తీసుకెళ్లాడు. మరియు 19 ఏళ్ల మయులు బార్కోలాతో వన్‌టూ ఆడి 86 నిమిషాల్లో ఐదవ గోల్ చేశాడు. దీంతో 5-0తో ఫ్రెంచ్ క్లబ్ విజయం సాధించింది.


# ప్రొ కబడ్డీ లీగ్ వేలంలో.. రూ.కోట్లు పలికిన ఆటగాళ్లు

## అత్యధిక రేటుకు అమ్ముడైన చియానెహ్

## రూ.2.23 కోట్లతో గుజరాత్ జెయింట్స్



**న్యూఢిల్లీ:** ఆ ప్రొ కబడ్డీ లీగ్‌కు (పీకేఎల్) సీజన్ 12కు సంబంధించి వేలంలో ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు కురిపించాయి. ముంబైలో శని, ఆదివారాల్లో జరిగిన వేలంలో అత్యధికంగా మొహమ్మద్ జాషాద్లోయ్ చియానెహ్ అనే ఆటగాడిని 2.23 కోట్ల రూపాయలతో గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ప్రొ కబడ్డీ లీగ్ వేలంలో 500 మందికి పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ పూల్‌లో సీజన్ 11 తర్వాత ఫ్రాంచైజీలు విడుదల చేసిన ఆటగాళ్లతో పాటు, ఇతర దేశీయ ఆటగాళ్లు కూడా ఉన్నారు. అదనంగా, ప్లేయర్ పూల్‌లో ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్-2024 యొక్క ఇద్దరు ఫైనలిస్టుల నుండి 24 మంది ఆటగాళ్లు కూడా వేలంలో పాల్గొన్నారు. వేలంపాటను వారి మూల ధరలు మరియు పాత్రల ఆధారంగా నాలుగు గ్రూపులుగా వర్గీకరించారు. ఎ, బి, సి, డి కేటగిరీగా విభజించి రేటును నిర్ణయించారు. కేటగిరి ఎ లోని ఆటగాళ్ల బేస్ ధర రూ.30 లక్షలు, కేటగిరి బి లోని ప్లేయర్లన బేస్ ధర రూ.20 లక్షలు, సి కేటగిరిలోని ప్లేయర్లకు రూ.13 లక్షలు, కేటగిరి డి జాబితాలో ఉన్న ఆటగాళ్ల బేస్ ధర రూ.9 లక్షలుగా నిర్ణయించారు. ఆటగాళ్లను వారి నైపుణ్యాల ప్రకారం ఆల్ రౌండర్లు, రైడర్లు మరియు డిఫెండర్లుగా విభజించారు. కాగా ఈ వేలంలో దేవంక్‌ను బెంగాల్ వారియర్జ్ రూ.2.20 కోట్లకు, అంకిత్ జగ్లాన్‌ను పాట్నా పైరేట్స్ రూ.1.573 కోట్లకు, అర్జున్ దేశ్వాల్‌ను తమిళ్ తలైవాస్ రూ.1.405 కోట్లకు, అషు మాలిక్‌ను దబాంగ్ ఢిల్లీ రూ.1.90 కోట్లకు. యోగేష్‌ను బెంగుళూరు బుల్స్ రూ.1.125 కోట్లకు, గుమాన్ సింగ్‌ను యూపీ యోధస్ రూ.1.725 కోట్లకు, నితిన్ కుమార్ దంఖల్‌ను జైపూర్ పింక్ పాంథర్స్ రూ.1.0025 కోట్లకు, సచిన్ తన్వర్‌ను పుణెరి పల్టాన్ రూ.1.0575 కోట్లకు ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి.



# ఆరెంజ్ క్యాప్‌కు టఫ్ ఫైట్

## పర్పుల్ క్యాప్‌కూ మంచి డిమాండ్

## ప్లేయర్ల పోటా పోటీ

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్, 18వ సీజన్ ముగింపు దశకు చేరుకుంది. రెండో క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లు ముగిశాయి. ఇక ఫైనల్ మాత్రమే జరగాల్సి ఉంది. అయితే అత్యధిక పరుగులు చేసే బ్యాటర్లకు ఇచ్చే ఆరెంజ్ క్యాప్, ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్‌కు ఇచ్చే పర్పుల్ క్యాప్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. దక్కించుకునేందుకు పలువురు ప్లేయర్లు పోటీ పడుతుండటంతో ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్‌లకు టఫ్ ఫైట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గుజరాత్ టైటాన్స్ ఆటగాడు సాయి సుదర్శన్ (80) కీలక ఇన్నింగ్స్‌తో ఆరెంజ్ క్యాప్ రేస్‌లో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం 759 పరుగులు చేసిన సాయి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఇక పర్పువల్ క్యాప్‌ను దక్కించుకునేందుకు గుజరాత్ టైటాన్స్ బౌలరే రేసులో ఉండటం విశేషం. ప్రసిద్ధ్ కృష్ణ 25 వికెట్లతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అత్యధిక పరుగుల జాబితాలో సాయి సుదర్శన్ టాప్‌లో ఉండగా, ఆ తర్వాత ముంబై ఇండియన్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ (673), శుభ్‌మన్ గిల్ (650), మిచెల్ మార్ష్ 627), విరాట్ కోహ్లీ (614), యశస్వీ జైస్వాల్ (559), కెఎల్ రాహుల్ (539), జోష్ బట్లర్ (538), నికోలస్ పూరన్ (524), సిమ్రాన్ సింగ్ (517) టాప్-10లో ఉన్నారు. ఇందులో గుజరాత్ కెప్టెన్ గిల్, లక్నో సూపర్ జైయింట్ ప్లేయర్ మిచెల్ మార్ష్ రేసు నుండి వైదొలగారు. సాయికి సూర్యకు మధ్య 86 పరుగుల వ్యత్యాసం మాత్రమే ఉంది. అయితే సాయి సుదర్శన్ చేసిన 759 పరుగులను అధిగమించేందుకు సూర్యకు ఇంకా అవకాశం ఉంది. అలాగే ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఆ జట్టు ప్లేయర్ విరాట్ కోహ్లీ టాప్ స్కోరర్‌గా మారాలంటే మాత్రం భారీ శతకం చేయాల్సి ఉంది. ఎందుకంటే సాయి కంటే విరాట్ 145 పరుగులు వెనుకబడి ఉన్నాడు. సూర్య, కోహ్లీ సాధించలేకపోత మాత్రం సాయి సుదర్శనదే ఆరెంజ్ క్యాప్ అవుతుంది. ఇక పర్పుల్ క్యాప్ రేస్‌లో నలుగురు పోటీ పడుతున్నారు. గుజరాత్ ఆటగాడు ప్రసిద్ధ్ కృషన 15 మ్యాచ్‌ల్లో 25 వికెట్లు తీశాడు. గుజరాత్ ఎలిమినేట్ అయిపోయింది. ప్రసిద్ధ్ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ నూర్ అహ్మద్ (24) ఉన్నాడు. ఈ జట్టు లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. వీరి తర్వాత జోష్ హేజిల్ వుడ్ (21), ట్రెంట్ బౌల్ట్ (21), సాయి కిషోర్ (19), జస్‌ప్రీత్ బుమ్రా (18), అర్షదీప్ (18) ఉన్నారు. కిషోర్ గుజరాత్ బౌలర్ కావడంతో అతడికి అవకాశాలు లేవు. రాయల్ ఛాలెంజర్స్‌కు ఫైనల్స్ ఉంది. జోష్ మరో నాలుగు వికెట్లు తీస్తే ముందుకు దూసుకెళతాడు.

# నార్వే చెస్‌లో గుకేష్ ఓటమి

## ముందంజలో అర్జున్, హంపీ, వైశాలి

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్-2025లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ టై బేక్‌లో ఓడిపోయాడు. ఎరిగైసి అర్జున్ నకమురాను చిత్తు చేయగా, మహిళల విభాగంలో కోనేరు హంపి ముందంజలో ఉంది. టోర్నమెంట్‌లోని అన్ని బోర్డుల్లో ఆదివారం జరిగిన అన్ని బోర్డుల్లో ఉత్కంఠ భరితమైన ఆటను ప్రదర్శించిన నేపథ్యంలో ఓపెన్ విభాగంలోని మూడు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. అయితే ఒక ధశలో ప్రతిష్టంభన ఏర్పడిన పరిస్థితుల్లో దాన్ని ఛేదించడానికి ఆర్మగెడాన్ టై బ్రేక్‌ను వర్తింప చేశారు. భారత్ మాస్టర్ గుకేష్ రోలర్-కోస్టల్ రైడ్ కొనసాగగా, ఆర్మగెడాన్ టై బ్రేక్‌లో ఓటమి పాలయ్యాడు.



దీంతో అతడు టై 5వ స్థానానికి పడిపోయాడు. ఆ మ్యాచ్‌లో, చైనా గ్రాండ్ మాస్టర్ వీ యి మిడిల్ గేమ్‌లో గెలుస్తుండగా, నల్ల పావులతో ఆడుతున్న గుకేష్ ఎండ్ గేమ్‌లో ఆధిక్యంలో ఉన్నాడు. కానీ చాలా అనిశ్చితి తర్వాత క్లాసికల్ గేమ్ చివరికి ప్రతిష్టంభనలో ముగిసింది. చైనాకు చెందిన వెయ్ యి 5.5 పాయింట్లు సాధించగా, గుకేష్ 5.5 పాయింట్లతో సమం చేసినా, టై బ్రేక్‌లో ఓటమి చెందాడు. ఇక మరో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ అమెరికన్ ప్రపంచ నంబర్ 2 హికారు నకమురాను ఓడించి నార్వే చెస్ టోర్నమెంట్‌లో తన నాల్గవ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ కూడా తన ప్రతిభను కొనసాగించాడు, మరో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాపై టైబ్రేక్ విజయం సాధించిన తర్వాత అతని పాయింట్ల సంఖ్య 9.5కి చేరుకుంది. ఇక మహిళల విభాగంలో, రెండుసార్లు ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చైనాకు చెందిన లీ టింగ్జీపై టైబ్రేక్ విజయం తర్వాత 8.5 పాయింట్లతో ఆధిక్యంలోకి వెళ్లగా, ఆర్. వైశాలి ఇరానియన్‌స్పానిష్ క్రీడాకారిణి సారా ఖాడెమ్‌పై నిర్ణయాత్మక విజయం సాధించి మూడు పాయింట్లు సాధించి 6.5 పాయింట్లతో నాల్గవ స్థానానికి చేరుకుంది.

# భారత్ భారీ స్కోరు

## ఇంగ్లండ్‌పై 557 పరుగులు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్ట్‌లో రెండో రోజు భారత్ ఎ తొలి ఇన్నింగ్స్‌లో 125.1 ఓవర్లలో 557 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. సెయింట్ లారెన్స్ మైదానంలో తొలి రోజు ప్రారంభంలో, భారత ఎ జట్టు కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ (8) ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జోష్ హల్ చేతిలో చిక్కుకున్నాడు. యశస్వి జైస్వాల్ (24) కూడా పెవిలియన్ వైపు వెళుతుండగా లైన్ దాటడానికి ప్రయత్నిస్తూ ఎడ్డీ జాక్ బౌలింగ్‌లో క్యాచ్ పట్టాడు. సర్ఫరాజ్ 119 బంతుల్లో 92 పరుగులు చేసి రాణించాడు. ఇక రెండవ రోజు వికెట్ కీపర్ బ్యాటర్ అజీత్ సింగ్ డేల్ చేతిలో పరాజయం పాలయ్యే ముందు, 120 బంతుల్లో 94 పరుగులు చేసిన వైస్ కెప్టెన్ ధ్రువ్ జురెల్ తో కలిసి నాయర్ 195 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా పంచుకున్నాడు. నితీష్ కుమార్ (5) షార్ట్ డెలివరీని డ్రైవ్ చేయడానికి



ప్రయత్నిస్తూ విఫలమై జాక్ ఇన్నింగ్స్‌లో రెండవ వికెట్ అయ్యాడు. ఇక 186 పరుగులతో నాటౌట్ గా తిరిగి బ్యాటింగ్ ప్రారంభించిన నాయర్, ఎడ్డీ జాక్ ను లెగ్‌సైడ్ ద్వారా స్వివెల్ పుల్ చేసి తన నాల్గవ ఫస్ట్ క్లాస్ డబుల్ సెంచరీని సాధించాడు, జమాన్ అఖ్తర్ బంతిని తన ఇన్సైడ్ ఎడ్జ్ ద్వారా క్లిప్ చేయడంతో అతను వెంటనే నిష్క్రమించాడు. శార్దూల్ ఠాకూర్ నాలుగు బౌండరీలతో 27 పరుగులు చేసి అఖ్తర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. హర్ష్ దుబే (32), అన్షుల్ కాంబోజ్ (23) లంచ్ సమయానికి భారత స్కోరును 7 వికెట్లకు 533 పరుగులకు చేర్చారు. జోష్ హల్‌ను జేమ్స్ రెవ్ బౌలింగ్‌లో బౌలింగ్‌లో బౌలింగ్‌లో పడగొట్టే ముందు హర్ష్ దుబే (32) భారత్ స్కోరును 533 పరుగులకు పెంచాడు. హర్షిత్ రాణా (16) కొన్ని ట్రిక్కులు చేసి రెహాన్ అహ్మద్‌ను రెండు సిక్సర్లు కొట్టాడు, కాంబోజ్ కూడా ఒక సిక్సర్ కొట్టి రెహాన్ బౌలింగ్‌లో చిక్కుకున్నాడు. అఖ్తర్ తన మూడో వికెట్‌తో భారత ఇన్నింగ్స్‌ను ముగించాడు.



# వచ్చే ఐదేళ్లలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## అదానీ ఛైర్మన్ గౌతమ్ అదానీ వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఆదానిగ్రూప్ రానున్న ఐదేళ్లలో విభిన్న రంగాల్లో 15 నుంచి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులుపెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే పటిష్టమైన బ్యాలెన్స్‌షీట్ కొనసాగిస్తుండటంతో మరిన్ని రంగాల్లో పెట్టుబడులు పెంచాలని ఛైర్మన్ గౌతమ్ ఆదాని వెల్లడించారు. సమగ్రపరిశీలన తర్వాత కొనుగోళ్లు చేస్తున్నప్పటికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా మరింత ముందుకువెళతామన్నారు. గ్రూప్‌ఫ్లాగ్‌షిప్ కంపెనీ ఆదాని ఎంటర్‌ప్రైజెస్ వార్షిక నివేదిక విడుదలసందర్భంగా గౌతమ్ ఆదాని ప్రసంగించారు. వాటాదారులే మాకు బలమని వారి అభ్యున్నతి శ్రేయస్సుతోనే గ్రూప్‌ముందుకు పోతుందన్నారు. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్, యుఎస్ఎస్ఇసిసంస్థల ఆదాని గ్రీన్ ఎనర్జీపై చేసిన ఆరోపణలపై స్పందించిన గౌతమ్ ఆదాని ఇదేమీ కొత్తకాదని, ఇదే చివరి సమస్యకూడా కాదని, తరచూగా ఇలాంటి ఆరోపణలు వస్తూనే ఉన్నాయన్నారు. సవాల్లు ఎదురవుతున్నకొద్దీ మరింత బలవంతులవుతామని, ఆదానిగ్రూప్‌లో ఏ ఒక్కటికూడా విదేశీ అవినీతి కార్యాకలాపాల చట్టాన్ని ఉల్లంఘించలేదని, న్యాయవ్యవస్థను ఉల్లంఘించలేదని ఆదాని స్పష్టంచేసారు. మా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉంటాయని, ఎలాంటి ఉల్లంఘనలకు తావులేదన్నారు. నౌకాశ్రయాలనుంచి ఎయిర్‌పోర్టులు, పునరుత్పత్తి విద్యుత్, డేటా సెంటర్లు, రక్షణరంగ ఉత్పత్తి, సిటీగ్యాస్‌లవరకూ విస్తరించిన కంపెనీ రానున్న రెండేళ్లలో మరింత విస్తరణ జరుగుతుందన్నారు.

# టాప్‌గేర్‌లో మహీంద్ర ఎస్‌యువి సేల్స్

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఆటోమొబైల్ విక్రయాలు కొన్ని కంపెనీలు తగ్గితే మరికొన్ని కంపెనీలుమేనెలలో సేల్స్ పెంచుకోగలిగాయి. మహీంద్ర ఎస్‌యువి సేల్స్ 21శాతంపెరిగితే టాటా మోటార్స్ 10శాతం క్షీణించింది. అలాగే కియా సేల్స్ మేనెలలో పెరిగాయి. కారెన్స్ క్లావిస్ లాంచింగ్‌తో 22,315 యూనిట్లు విక్రయించింది. ఇక టివిఎస్ మోటార్‌కంపెనీ సేల్స్ 50శాతంపెరిగాయి. ఈవి సేల్స్ గణనీయంగా పెరిగినట్లుచెన్నై కంపెనీ ప్రకటించింది. టూవీలర్లు, త్రీవీలర్లు పెట్రోడీజిల్‌తో పాటు ఈవీలు కూడా పెరిగాయి. మొత్తం 4,31,275 యూనిట్లు అమ్మకాలు జరిగాయి. భారత్‌లో 3.13 లక్షలు విక్రయిస్తే ఎగుమతులు 1,18,437 యూనిట్లవరకూ పెరిగాయి. టూవీలర్లపరంగా మొత్తం 16శాతంపెరిగింది. 4,16,166 యూనిట్లు విక్రయించింది. 1,06,879 యూనిట్లు ఎగుమ తులు జరిగాయి. టయోటా కిర్లోస్కర్ యూనిట్లు22%పెరిగాయి. 30,864యూనిట్లు విక్రయిం చింది. ఇన్నోవ తయారీ కంపెనీ డీలర్‌షిప్‌లకు 29,280 యూనిట్లు పంపిణీచేసింది. ఇక టాటా సేల్స్ చూస్తే పడిపోయాయి. 8.6శాతం క్షీణించి 70,187 యూనిట్లకు చేరాయి. మొత్తంభారత్‌లో పదిశాతం తగ్గి 67,429 యూనిట్లు అమ్ముడుపోయాయి. సివి సేల్స్ ఐదుశాతం తగ్గి 28,147 యూనిట్లుకాగా మొత్తం ప్యాసింజర్‌వాహనాలు11శాతం క్షీణించి 42,040 యూనిట్లకుపడిపోయిం ది. మొత్తం ఈవీ అమ్మకాలు రెండుశాం క్షీణించి 5685 యూనిట్లకు క్షీణించింది. ఇక వమీంద్ర ఆటోమొబైల్స్ ఎస్‌యువిలు 21శాతంపెరిగి 52,431 యూనిట్లు విక్రయిస్తే ఎల్‌సీవీ వాహనాలు 8శాతంపెరిగి 21,391 యూనిట్లకు చేరింది.



# రూ.2.01 లక్షలకోట్లకు చేరిన జిఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ, జూన్ 1:** జీఎస్టీ స్థూల వసూళ్ల 16.4 శాతం పెరిగి మే నెలలో రూ.2.01 ట్రిలియన్లకు చేరుకున్నాయి. ఆదివారం విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల తర్వాత ఇది జరిగింది, ఆ ఆదాయం రూ.2.37 ట్రిలియన్లకు చేరుకుంది. మే నెలలో, దేశీయ లావాదేవీల నుండి స్థూల ఆదాయం 13.7 శాతం పెరిగి దాదాపు రూ.1.50 ట్రిలియన్లకు చేరుకుంది, దిగుమతుల నుండి జీఎస్టీ ఆదాయం 25.2 శాతం పెరిగి రూ.51,266 కోట్లకు చేరుకుంది. మే నెలలో, స్థూల కేంద్ర జీఎస్టీ ఆదాయాలు రూ.35,434 కోట్లు, రాష్ట్ర జీఎస్టీఆదాయాలు రూ.43,902 కోట్లు మరియు ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ దాదాపు రూ.1.09 ట్రిలియన్లు. సెస్ నుండి ఆదాయం రూ.12,879 కోట్లు. మే, 2024లో, వసూళ్ల రూ.1,72,739 కోట్లు. వస్తువులు మరియు సేవల పన్ను, జీఎస్టీ కౌన్సిల్ తదుపరి సమావేశంలో రేటు హేతు బద్ధీకరణ అంశాన్ని చేపట్టనుంది ప్రభుత్వానికి జీవితేతర బీమా సంస్థలుఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు లెవీని కాకుండా, రెట్రోస్పెక్టివ్ 28!! బిళీగిని వ్యతిరేకిస్తున్నాయి. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు లెవీని కాకుండా, రెట్రోస్పెక్టివ్ 28% జీఎస్టీని వ్యతిరేకిస్తున్నాయి జిఎస్టీ రిజిస్ట్రేషన్‌ను సరళీకృతం చేయడానికి, అధికారిక ఓవర్‌రీచ్‌ను అరికట్టడానికి కొత్త నియమాలను జారీ చేసింది. అదే సమయంలో, ఈ నెలలో మొత్తం వాపసులు 4 శాతం తగ్గి రూ. 27,210 కోట్లకు చేరుకున్నాయి. నికర జీఎస్టీ మాప్‌అప్ దాదాపు రూ. 1.74 ట్రిలియన్లు, ఇది సంవత్సరానికి 20.4 శాతం వృద్ధి. రాష్ట్రాల వారీగా జీఎస్టీ వసూళ్ల పెరుగుదలలో విస్తృత వైవిధ్యాలకు ప్రతి రాష్ట్రంలో ముఖ్యమైన రంగాలలో సమగ్ర విశ్లేషణ అవసరమని డెలాయిట్ ఇండియా భాగస్వామి మణి అన్నారు. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు వంటి పెద్ద రాష్ట్రాలు 17 శాతం నుండి 25 శాతం వరకు వసూళ్ల పెరుగుదలను నివేదించగా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి పెద్ద రాష్ట్రాలు 6 శాతం వరకు వసూళ్ల పెరుగుదలను నివేదించాయి.






# పది భారీ కంపెనీల్లో ఎల్ఐసి ఎంక్యాప్ టాప్!

**ముంబయి,జూన్ 1:** దేశంలోని టాప్ పది కంపెనీల టర్నోవర్ గత వారంలో భారీగా పెరిగింది. మొత్తం పది కంపెనీల టర్నోవర్ 1,01,369.5 కోట్లకు పెరిగినట్లు మార్కెట్‌నిపుణుల అంచనా. వీటిలోజీవితభీమా కార్పొరేషన్ అత్యంత భారీ ఎత్తున లాభపడింది. ఈక్విటీమార్కెట్లలో మందగమనం ఉన్నప్పటికీ కంపెనీలు మాత్రం టర్నోవర్ పెంచుకోగలిగాయి. గత వారం బిఎస్ఇ బెంచ్‌మార్క్ సూచీ 270.7 పాయింట్లు క్షీణించిన సంగతి తెలిసిందే. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్; భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎల్ఐసిలు తమ మార్కెట్ విలువలపరంగా భారీగాపెరిగాయి. ఇక పోతే రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఐసిఐసిఐబ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్, హిందూస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సంస్థలు సమిష్టిగా 34,852.35 కోట్ల రూపాయలు నష్టపోయాయి. టాప్ పదికంపెనీల్లో ఎల్ఐసి టర్నోవర్ 59,233.61 కోట్లుపెరిగి 6,03,120.16 కోట్లకు చేరింది. భారతీయ స్టేట్‌బ్యాంకు 19,589 కోట్లుపెరిగి 7,25,036.13కోట్లకు చేరింది. ఇక భారతి ఎయిర్‌టెల్ ఎంకాప్ 14,084.2 కోట్లుపెరిగి 10,58,766.92 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు 8462.15కోట్లుపెరిగి 14,89,185.62 కోట్లకు చేరింది. ఇక క్షీణించిన మార్కెట్ విలువల్లో కంపెనీలు టిసిఎస్ ఎంకాప్ 17,909.53కోట్లు క్షీణించి 12,53,486.42కోట్లకు తగ్గింది. రిలయన్స్ 7645.85 కోట్లు క్షీణించి 19,22,693.71 కోట్లుగా నిలిచింది. బజాజ్‌ఫైనాన్స్ 4061.05 కోట్లు క్షీణించి 5,70,146.49 కోట్లకు చేరుకుంది. అలాగే ఐసిఐసిఐబ్యాంకు 2605.81 కోట్లు క్షీణించి 10,31,262.20 కోట్లకు ఎంకాప్‌చేరినట్లు తేలింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్‌సంస్థ 1973.66కోట్లు క్షీణించి 5,52,001.22కోట్లకు ఎంకాప్ నమోదయింది. ఇక ఇన్ఫోసిస్ కూడా 656.45కోట్లు తగ్గి 6,49,220.46 కోట్లకు చేరింది. ఇక అత్యంత విలువైన కంపెనీలుగా రిలయన్స్ ఇప్పటికీ టాప్‌లోనే ఉంది.

# మూడు విదేశీ ఏజెన్సీలతో 'ఇండిగో' ఒప్పందం




**ముంబయి, జూన్ 1:** భారత్ అతిపెద్ద ఎయిర్‌లైన్స్ సంస్థ ఇండిగో ఆదివారం ఎయిర్‌ఫ్రాన్స్ అలయన్స్‌తో ఒప్పందంచేసుకున్నట్లు ప్రకటించింది. వీటితోపాటే వర్జిన్ అట్లాంటిక్, డెల్టా ఎయిర్‌లైన్స్‌తో కూడా ఒప్పందాలుచేసుకున్నట్లు తెలిపింది. ఉత్తర అమెరికా, యూరోప్, బ్రిటన్ ప్రాంతాల్లో లాంగ్ హాల్ సేవలకోసం ఈ ఒప్పందాలుచేసుకున్నామని వివరించింది. దేశంలో ఇప్పటికే విస్తృత నెట్‌వర్క్ ఉన్న ఇండిగో ఇపుడు విదేశీ ఒప్పందాలతో మరింత విస్తరణదిశగా వెళుతోంది. భాగస్వామ్యం పూర్తయితే ఇండిగో తన సొంతపేరుపైనే విమానాలు అమ్మేస్థితికి వస్తుంది. విదేశాల్లో తమ భాగస్వాములు నిర్వహించే వాటిని తన సొంతబ్రాండ్‌పేరుపైనే లావాదేవీలు నిర్వహించేందుకు వీలు కలుగుతుంది. ఆమ్‌స్టర్‌డామ్, మాంచెస్టర్‌లతోపాటు యూరోప్, ఉత్తర అమెరికాలకు ఎంపికచేసిన విమానసర్వీసులు కూడా కొనసాగుతాయి. ప్రస్తుతం ఎయిర్‌ఫ్రాన్స్ కెఎల్ఎం, వర్జిన్ అట్లాంటిక్, డెల్టా భాగస్వామ్యంతో కొనసాగుతోంది. అమెరికా విమానసంస్థ డెల్టా కరోనా మహమ్మారి కాలంనుంచి కూడా భారత్‌కు సర్వీసులు నడపడంలేదు. కంపెనీ సిఇఒ ఇటీవల ఢిల్లీలోజరిగిన సదస్సులో మాట్లాడుతూ డెల్టా డైరెక్ట్ సర్వీసులును భారత్‌కు ప్రారంభిస్తుందని, వచ్చే రెండేళ్లలోనే అమెరికానుంచి నేరుగాభారత్‌కు విమానసర్వీసులు నడుపుతామని ప్రకటించారు. అంతేకాకుండా డెల్టా నాన్‌స్టాప్ విమానసర్వీసులను అట్లాంటానుంచి ఢిల్లీకి నడిపేందుకు యోచనచేస్తోంది. అయితే ఇందుకు భారత్ ప్రభుత్వం ఆమోదం రావాల్సి ఉంది. ఎయిర్‌ప్యాసింజర్ల మార్కెట్‌లో భారత్‌మూడో అతిపెద్ద దేశంగా ఉంది. దేశంలోకూడా తన ఏవియేషన్‌రంగాన్ని శరవేగంగా విస్తరిస్తోంది.

# భారత్ మార్కెట్‌పైనే బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఫోకస్




**న్యూఢిల్లీ, జూన్ 1:** వందేళ్లనుంచి భారత్‌కు సర్వీసులు నడుపుతున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ మరింత విస్తరణదిశగా వెళుతోంది. అలాగే భారత్‌నుంచి కార్గో రంగంలో కూడా మరింత విస్తరించేందుకు నిర్ణయించింది. భారత్ బ్రిటన్ స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందంద్వారా బ్రిటిష్ ఎయిర్‌లైన్స్ భారత్‌లోని అవకాశాలను అందిపుచ్చుకోవాలనిచూస్తోంది. కంపెనీ సిఇఒ సీన్ డోయెల్ మాట్లాడుతూ ప్రస్తుతం వారంలో 56 సర్వీసులు నేరుగా బ్రిటన్‌కు నడుపుతోంది. ఐదు భారత్‌నగరాలనుంచి నడుస్తున్నాయి. వారానికి మూడు సర్వీసులు ముంబయినుంచి, ఢిల్లీనుంచి రెండు రోజువారి సర్వీసులు నడుపుతుండగా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లనుంచి ప్రతిరోజూ విమానసర్వీసులు వెళుతున్నాయి. బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు భారత్ అతిముఖ్యమైన మార్కెట్ అన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని రూట్లు పెంచుకుంటామని, విమానసర్వీసులు కూడా పెంచుకుంటామని ధీమా వ్యక్తంచేసారు. ముంబయి లండన్ హీత్రో రూట్‌లో ఫస్ట్‌క్లాస్ సీట్లను ఈ ఏడాది అక్టోబరునుంచి ప్రారంభిస్తోంది. ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీప్రారంభించనున్నది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ తరపున భారత్‌లో 2500 మందిపనిచేస్తున్నారని, అమెరికా బయట మాకు భారత్ అతిపెద్ద మార్కెట్ అని డోయెల్ అన్నారు. వచ్చే దశాబ్దకాలంలో ట్రావెల్ డిమాండ్ రెట్టింపు అవుతుందని, భారత్‌లో మరింత వేగంగా పెరుగుతోందని ఆయన అంచనావేసారు. మధ్యతరగతి ప్రజలు కూడా విమానప్రయాణాలవైపే ఎక్కువ మొగ్గచూపుతున్నందున విమానయాన మార్కెట్ టర్నోవర్ మరింత విస్తరిస్తుందని అన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.